


నేటి దినపత్రిక **సూర్య**

www.suryaa.com

**అనంతపురం శ్రీ సత్యసాయి**

గురువారం, 20 నవంబర్ 2025

పేజీలు 15




# పుట్టపర్తిలో అతిరథ మహారథులు...



- భక్తులతో కిటకిటలాడుతున్న పురవీధులు
- మార్మోగుతున్న సాయి నామస్మరణ
- సేవో పరమో ధర్మః
- వసుదైవ కుటుంబం జీవించిన ప్రత్యక్ష రూపం.. సత్య సాయి బాబా
- సాయి సేవలో నరేంద్ర మోడీ, చంద్రబాబు, సచిన్, పవన్, ఐశ్వర్యారాయ్, లోకేష్

**శ్రీ సత్య సాయి జిల్లా ప్రతినిధి మేజర్ న్యూస్:** భగవాన్ సత్యసాయి బాబా శత జయంతోత్సవాలను పురస్కరించుకొని రెండు రోజులుగా అతిరథ మహారథులు పుట్టపర్తికి చేరుకోవడంతో సాయి భక్తులు పులకించి పోయారు. రాజకీయ ఉద్దండులు, క్రికెట్ దిగ్గజం, సినీ నటులు తరలివచ్చి సత్యసాయి సేవలో పునీతులు అయ్యారు. భారతదేశ ప్రధాని నరేంద్ర మోడీ, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, క్రికెట్ దిగ్గజం సచిన్ టెండుల్కర్, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, ప్రముఖ సినీనటి



ఐశ్వర్యరాయ్, రాష్ట్ర ఐటి విద్యాశాఖ మాత్యులు నారా లోకేష్, తోపాటు కేంద్ర రాష్ట్రాల మంత్రులు ఆధ్యాత్మిక కేంద్రానికి తరలి రావడంతో పుట్టపర్తికి నూతన శోభ అలుముకుంది. గతంలో ఎన్నడు లేనివిధంగా శత జయంతోత్సవాలకు భారీ ఎత్తున ప్రముఖులు, దేశాలకు చెందిన భక్తులు విశేషంగా తరలివచ్చారు. దీంతో ఎక్కడ చూసినా సాయి భక్తులతో పుట్టపర్తి పురవీధులు నిండిపోయాయి. సత్య సాయి ట్రస్ట్ సభ్యులు , పోలీస్ రెవెన్యూ యంత్రాంగం పటిష్టమైన

మిగతా 3లో



# అనంతలో వరల్డ్ హెరిటేజ్ వాక్..

03

డిస్కవర్ అనంతపురం.. ఏఎంసి.. జిల్లా టూరిజం.. ఆర్కియాలజీ శాఖల సంయుక్త ఆధ్వర్యంలో వారోత్సవాలు..




జండా ఊపి హెరిటేజ్ వాక్ ప్రారంభిస్తున్న జిల్లా కలెక్టర్ ఆనంద్, డిస్కవర్ అనిల్

## పుట్టపర్తి సత్యసాయి బాబా జన్మభూమి మాత్రమే కాదు

### కర్మభూమి కూడా.. ట్రస్ట్ సభ్యులు ఆర్జే రత్నాకర్

**పుట్టపర్తి. మేజర్ న్యూస్:** అంతర్జాతీయ ఆధ్యాత్మిక కేంద్రంగా పేరుగాంచిన పుట్టపర్తి భగవాన్ శ్రీ సత్య సాయిబాబా జన్మభూమి మాత్రమే కాదు కర్మభూమి కూడా అని ట్రస్ట్ సభ్యులు ఆర్జే రత్నాకర్ పేర్కొన్నారు. శ్రీ సత్య సాయి బాబా శత జయంతి వేడుకలలో భాగంగా బుధవారం హిల్ వ్యూ స్టేడియంలో జరిగిన బహిరంగ సభలో ఆయన మాట్లాడుతూ ప్రపంచానికి ప్రేమ శాంతి సేవ అనే మానవతా విలువలను సత్యసాయిబాబా ఇక్కడినుంచే ప్రచారం చేశారన్నారు. సాయి భక్తులు, సేవాదళ్ సభ్యులు, ప్రపంచం నలు మూల నుండి విచ్చేసిన వేలాది మంది భక్తులకు ఆయన ప్రేమపూర్వక అభినందనలు తెలిపారు. బాబా భక్తులతో మాట్లాడుతూ ఇచ్చిన మాటలను ఆయన ప్రత్యేకంగా స్మరించుకున్నారు.

మిగతా 3లో



ప్రధానమంత్రికి బాబా చిత్రపటాన్ని అందజేస్తున్న రత్నాకర్




# అటెండర్ 20 మీడియేటర్



అధికారులు వాడుకుంటున్నారా..? ఇతనే అధికారులకు మామూళ్ల రుచి చూపుతున్నాడా.. అన్నది మిలియన్ డాలర్ల ప్రశ్న ఏమి కాదు. ఎవరెనుక ఎవరున్నారన్నది సేల్స్ టాక్స్ వర్గాలకు బహిరంగ రహస్యమే. అయితే నిగూఢ సత్యాన్ని ఆధారాలతో 'నేటి దినపత్రిక సూర్య' మరో కథనంలో పాఠకుల ముందుకు తీసుకువస్తోంది.

- కమర్షియల్ ట్యాక్స్ శాఖలో వింత పోకడ..
- మామూళ్ల వసూళ్లలో నో కాంప్రమైజ్
- అధికారులు వాడుకుంటున్నారా..? ఇతనే అధికారులకు మామూళ్ల రుచి చూపుతున్నాడా..?

**అనంతపురం మేజర్ న్యూస్**

సేల్స్ టాక్స్ శాఖలో 20 సంవత్సరాల క్రితం దివ్యాంగుడి కోటాలో అటెండర్ గా విధుల్లోకి చేరిన ఆ వ్యక్తి డీలర్లకు.. అధికారులకు మధ్య మీడియేటర్ అవుతారం ఎత్తడం ఇప్పుడు చర్చనీయాంశంగా మారింది. తాడపత్రి సర్కిల్లో కేవలం కార్యాలయ పనులకు మాత్రమే వినియోగించాలి. అయినప్ప టికీ ఈయన బయట పనులను సైతం చక్కబెడుతుండడం గమనార్హం. కార్యాలయ పని వేళల తర్వాత ఇతని కొందరు అధికారులే ఫీల్డ్ కి తీసుకెళ్తుండడం పలు అనుమానాలకే కాదు అనేక ఆరోపణలకూ తావిస్తోంది. పేరుకు చిరు ఉద్యోగి అయినప్పటికీ ఇతనికి వచ్చే మాములు మాత్రం ముక్కున వేలేసుకునేలా చేస్తోంది. డీలర్ల వద్ద నెల, అర్థ సంవత్సరం, సంవత్సర మామూలు వసూలు చేస్తున్నట్లు తెలిసింది.

07



ప్రధానమంత్రి నరేంద్ర మోడీకి స్వాగతం పలుకుతున్న బిజెపి జిల్లా అధ్యక్షుడు జిఎం శేఖర్




# క్లీన్ అండ్ గ్రీన్ పై రెండవ రోజు కొనసాగిన శిక్షణ తరగతులు




అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ : గ్రామ పంచాయతీల.. క్లీన్ అండ్ గ్రీన్ పై రెండవ రోజు శిక్షణ తరగతులు అనంతపురం రూరల్ మండలం పరిషత్ సమావేశం భవనంలో బుధవారం కొనసాగాయి. ఈ శిక్షణ తరగతులలో రూరల్ మండలంలోని అన్ని గ్రామ పంచాయతీల నుంచి వెలుగు సీసీలు, ఎస్ హెచ్ఏలు, వివోలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పంచాయతీలలో క్లీనర్ గ్రీన్ కోసం ప్రజలలో ఎలాంటి అవగాహన కార్యక్రమాలు తీసుకురావాలి అనే అంశాలపై రాష్ట్ర అబ్జర్వర్ జెకె రెడ్డి, పంచాయతీ కార్యదర్శి గోవిందరాజులు శిక్షణ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఏవో శ్రీనివాసులు, తదితరులు పాల్గొన్నారు.

# సహకార సంఘాల చట్టాలపై మహిళలకు అవగాహన..



గుమ్మగట్ట, మేజర్ న్యూస్: మహిళాస అధికారతోనే ప్రపంచ దేశాలు పురోగా అభివృద్ధితో అభివృద్ధి సాధ్యమని సహకార సంఘాల చట్టాలపై అనంత పురం జిల్లా గుమ్మగట్ట మండలం ఎంపీడీవో జయరాములు అభిప్రాయపడ్డారు. సహకార వారోత్సవాల్లో భాగంగా మండలంలోని మహిళా సంఘ సభ్యులు వెలుగు సమైక్య కార్యాలయంలో ఘనంగా వారోత్సవ మహాసభలు ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాల్లో చైతన్యం చెంది గ్రామ దేశ ప్రపంచవ్యాప్తంగా పురోగ సాధించాలని సూచించారు. మహిళా సంఘ సభ్యులకు సహకార చట్టం గురించి అవగాహన కల్పించి , సహకార జెండా లోని రంగుల ప్రాధాన్యత గురించి వివరించారు. అనంతరం మండలంలోని సర్కిల్ వద్ద మహిళా సంఘ సభ్యులతో మానవహారం అభివృద్ధి సంక్షేమం చట్టాలపై విశ్వసనీయంగా అభివృద్ధికి తోడ్పడుతామంటూ ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రలో సిసి లు హనోకు కులాశేఖర్ మరియు వివో ఏలు ఆయా గ్రామాల వివో లీడర్స్, ఎస్ హెచ్ జి ఆక్టివ్ సంఘ సభ్యులు పాల్గొన్నారు.




# ఎన్డీఏ కూటమి ప్రభుత్వం "అన్నదాత సుఖీభవ - పీఎం కిసాన్" పథకాల ద్వారా రైతు ఖాతాలోకి జమ..

### మండల వ్యవసాయ అధికారి, తెదేపా నాయకులు..

**కూడేరు మేజర్ న్యూస్ :** కూడేరుమండల వ్యాప్తంగా రైతు సోదరీ సోదరీమణులకు వారి వారి బ్యాంకు ఖాతాలోకి పీఎం కిసాన్, రైతు భరోసా ఆర్థిక సహాయాన్ని నేరుగా రైతుల ఖాతాల్లో జమ చేయడం సందర్భంగా, మండల వ్యవసాయ అధికారి శుభకర్ ఆధ్వర్యంలో స్థానిక మండల కేంద్రం యందు, ఎన్డీఏ కూటిమి తెదేపా నాయకులు ఈ కార్యక్రమంలో పాల్గొని నిర్వహించబడింది. భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రినారాచంద్రబాబు నాయుడు,ఆధ్వర్యంలో పీఎం కిసాన్ 21వ విడత అన్నదాత సుఖీభవ రెండవ విడత నిధులు రైతుల బ్యాంక్ ఖాతాలకు పంపిణీ చేయడం జరిగింది.కూడేరు మండలానికి సంబంధించిన లబ్ధిదారుల జాబితాను విడుదల చేయడం జరిగినది. పీఎం కిసాన్ 8,537 రైతు కుటుంబాలకు 1.71 కోట్లు, అలాగేఅన్నదాత సుఖీభవ 9,454 రైతు కుటుంబాలకు4.73 కోట్లు. రూపాయలుమొత్తంగా కూడేరు మండలంలోని 9,454 రైతు కుటుంబాలకు 6.44 కోట్ల రూపాయలు జమ చేయడం జరిగిందని. రైతుల సమావేశం నందు ప్రకటించడం జరిగినది. ఈకార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ మండల కన్వీనర్ మురళి, కూడేరు గ్రామపంచాయతీ సర్పంచ్ లలితమ్మ స్థానిక నాయకులు జయప్రకాష్ గౌడ్, బాట వెంకటేశులు, బొమ్మయ్య, తలారి నారాయణస్వామి అలాగే రైతుకే రైతు సేవా కేంద్రం ఇన్‌ఛార్జ్‌లు పాల్గొన్నారు. రైతులకు పథకాలపై అవగాహన కల్పిస్తూ,మరిన్నికార్యక్రమాలను ప్రభుత్వం అమలు చేస్తుందని తెలియజేశారు.

# కూటమి ప్రభుత్వంలో దోపిడికే అగ్రతాంబూలం

### కోటిసంతకాల సేకరణలో మెట్టు విశ్వనాథ్ రెడ్డి

**రాయదుర్గం, మేజర్ న్యూస్:** సూపర్ సిక్స్ పేరుతో 145కు పైగా హామీలిచ్చి తూతూ మంత్రంగా అమలు చేసి, ఆర్భాట ప్రచారాలు చేసుకుంటున్న కూటమి ప్రభుత్వంలో దోపిడికే అగ్రతాంబూలం ఇస్తున్నారు గాని. ప్రజా సంక్షేమం కోసం కాదని వైఎస్సార్సీపీ రాష్ట్ర జాయింట్ సెక్రెటరీ మెట్టు విశ్వనాథ్ రెడ్డి అన్నారు. మండలంలోని టి.వీరాపురం గ్రామంలో మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా బుధవారం చేపట్టిన రచ్చబండ, "కోటి సంతకాల" సేకరణలో పార్టీ ఎస్ఈసీ సభ్యులు గౌని ఉపేంద్ర రెడ్డితో కలిసి ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చంద్రబాబు నేతృత్వం లోని కూటమి ప్రభుత్వ నాయకులు విచ్చలవిడిగా అవినీతి, ఆక్రమాలకు పాల్పడుతున్నారని ఆరోపించారు. దోచుకోవడానికి కాదేది అనర్హం అనే చందంగా సహజ వనరులైన ఇసుక, మట్టి, చివరకు కొండలు . గుట్టలను సైతం దోచుకుంటున్నారని. విమర్శించారు. నియోజకవర్గంలో కూడా విచ్చలవిడిగా అన్నిరకాల దందాలు జరుగు తున్నాయన్నారు. చంద్రబాబును నమ్మి ఓటేసిన పాపానికి ఎంతో మందికి సంక్షమే పథకాలు అందకుండా పోయాయని స్వయాన ప్రజలే వాపోతున్నారన్నారు. కోట్లకు కోట్ల రూపాయలు



వెచ్చించి సామాన్య కుటుంబాల విద్యార్థులు మెడికల్ విద్య అవలంభించలేరని మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి రాష్ట్రానికి 17 మెడికల్ కళాశాలలు తీసుకువచ్చారన్నారు. అయితే చంద్రబాబు గద్దెనెక్కిన తరువాత ఆ కళాశాలలను ప్రైవేటీకరణ చేయడానికి జీఓ తెచ్చారన్నారు. తద్వారా మెడికల్ కళాశాలలను కార్పొరేట్ వ్యక్తుల చేతుల్లో పెట్టి, సామాన్య తరగతి విద్యార్థులకు మెడికల్ విద్యను దూరం చేస్తున్నారని ఆరోపించారు. ప్రజావ్యతిరేక నిర్ణయాలు తీసుకుంటున్న చంద్రబాబు ప్రభుత్వానికి స్థానిక ఎన్నికల్లో తగిన బుద్ధి చెప్పా లని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ రాయంపల్లి రామాంజినేయులు. జడ్పీటీసీ మల్లికార్జున, పార్టీ జిల్లా అధికార ప్రతినిధి మాధవరెడ్డి, కో ఆప్షన్ సభ్యులు దిలావర్ భాష, ఎంపీపీ భర్త రేకుల కుంట శివారెడ్డి, ఎంపీటీసీ కె.ఆంజనేయులు, శివప్ప, కొండాపురం, ఉడేగో ళం, సొసైటీల మాజీ అధ్యక్షులు లక్ష్మీరెడ్డి, భీమన్న, కెంచానపల్లి మురారి, మలకా పురం నాగరాజు, గోపాల్, వీరాపురం గొర్ల రామాంజినేయులు, అశోక్, ప్రకాష్, కూర్మారెడ్డి, హరిజన గంగప్పతోపార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రకృతి వ్యవసాయం రైతుకు లాభదాయకం

### ప్రభుత్వం రైతులకు అన్ని విధాలా తోడ్పాటు

### జిల్లా కలెక్టర్ ఓ ఆనంద్ చేతుల మీదుగా అన్నదాత సుఖీభవ - పీఎం కిసాన్ మెగా చెక్కు విడుదల

### ఉరవకొండ నియోజకవర్గంలో 47,680మంది రైతుల ఖాతాల్లో రూ.32.83కోట్లు జమ

**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** తక్కువ పెట్టుబడితో అధిక దిగుబడి సాధించేందుకు అనుకూలంగా ఉన్న ప్రకృతి వ్యవసాయంపై రైతులు తమ దృష్టిని మరల్చాలని జిల్లా కలెక్టర్ ఓ ఆనంద్, జిల్లా వ్యవసాయ అధికారిని ఉమామహేశ్వరమ్మ తెలిపారు. ఉరవకొండ వ్యవసాయ డివిజన్ ఆధ్వర్యంలో బుధవారం అన్నదాత సుఖీభవ – పీఎం కిసాన్ రెండో విడత నిధుల విడుదల ప్రత్యక్ష ప్రసార కార్యక్రమాన్ని స్థానిక మండల పరిషత్ కార్యాలయం ఆవరణంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ ఓ ఆనంద్, జిల్లా వ్యవసాయ అధికారిని ఉమామహేశ్వరమ్మ, ప్రకృతి వ్యవసాయం జిల్లా జిల్లా అధికారి లక్ష్మ నాయక్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. అన్నదాత సుఖీభవ – పీఎం కిసాన్ కింద మంజూరైన నిధులను ప్రధాని నరేంద్ర మోడీ కోయంబత్తూర్ లో ముఖ్యమంత్రి చంద్రబాబు కమలాపురం నియోజకవర్గంలో విడుదల చేసిన ప్రత్యక్ష ప్రసారాన్ని వ్యవసాయ శాఖ ఏర్పాటు చేయగా రైతులతో కలిసి అధికారులు, తెదేపా నాయకులు వీక్షించారు. జిల్లా వ్యవసాయ అధికారిని ఉమామహేశ్వరమ్మ మాట్లాడుతూ సాగుభూమి కలిగిన భూ యజమాని, రైతు కుటుంబాలకు, అటవీ భూమి సాగుదారు కుటుంబాలకు అన్నదాత సుఖీభవ పథకం కింద రాష్ట్ర ప్రభుత్వం రూ.14 వేలు, పీఎం కిసాన్ పథకం కింద కేంద్ర ప్రభుత్వం రూ 6 వేలు చొప్పున



ఏడాదికి రూ 20 వేలు రైతుల ఖాతాలకు జమ చేసే వారిని ఆర్థికంగా ఆదుకుంటున్నట్లు తెలిపారు. 2025 ఆగస్టు 2 వ తేదీన మొదటి విడతగా 2025 నవంబర్ 19వ తేదీ న 46,85,838 రైతుల ఖాతాల్లో రూ 3135.01 కోట్లు ( కేంద్ర రాష్ట్ర నిధులు ) జమ చేసినట్లు చెప్పారు. అన్నదాత సుఖీభవ పీఎం కిసాన్ కింద ఎలాంటి సమస్యలు ఉన్నా రైతులు రైతు సేవ కేంద్రాలకు వెళ్లే సమస్యను పరిష్కరించుకోవాలని తెలిపారు. ఉరవకొండ నియోజకవర్గం లోని 47,680 మంది రైతులకు రూ 32.83 కోట్లు మంజూరైనట్లు తెలిపారు. ఉరవకొండ మండలంలోని 8818 మంది రైతులకు రూ 6 కోట్లు చొప్పున వారి ఖాతాలకు జమ చేసినట్లు తెలిపారు. జిల్లా కలెక్టర్ ఓ. ఆనంద్ మాట్లాడుతూ జిల్లావ్యాప్తంగా రైతులు ప్రకృతి వ్యవసాయంతో పాటు ఉద్యాన పంటలపై తమ దృష్టిని పెట్టాలని కోరారు. భూసార పరీక్షల ఫలితాలకు సంబంధించి ధృవపత్రాలను జిల్లా కలెక్టర్ లబ్ధిదారులకు అందజేశారు. ప్రజల నుంచి వచ్చిన అర్జీలను స్వీకరించారు. అనంతరం ప్రదర్శనలో ఉంచిన వ్యవసాయ, ఉద్యాన పంటలను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఏడీఏ సత్యనారాయణ, ఎంపీడీవో రవి ప్రసాద్, ఏవో రామకృష్ణుడు, ఉద్యాన హెచ్. వో యామిని, ఏ ఈ ఓ లు వెంకటనారాయణ, ఎం. శిరీష్, రామన్న, భరత్, ప్రియాంక, వ్యవసాయ సిబ్బంది రామ్మూర్తి, షఫీ,ఎన్. గిరీష్ కుమార్ రెడ్డి, ఎం. కేశమ్మ,తెదేపా నాయకులు విజయ భాస్కర్, రేగాటి నాగరాజు, దేవినేని పురుషోత్తం, జంగడి గోవిందు, బోదపాటి గోవిందప్ప, పెద్దకోట్ల రాజేష్,కె. జె కుల్లాయప్ప, నాగేశ్వరరావు, సుంకు రత్నమ్మ, వరప్రసాద్, మాదినేని రామాంజనేయులు, ప్యారం కేశవానంద, శంకర్ నాయక్, ఎం రామాంజనేయులు, సుంకన్న, రామకృష్ణ, సుధాకర్ పెద్ద ఎత్తున రైతులు పాల్గొన్నారు.

# యాడికిలో "మన డబ్బులు మన లెక్కలు" కార్యక్రమంపై అవగాహన ర్యాలీ




యాడికి, మేజర్ న్యూస్ : యాడికి మండలం నందు "మన డబ్బులు మన లెక్కలు" కార్యక్రమం నిర్వహించడం జరిగింది. శ్రీ మంజునాథ చెన్నకేశవ గ్రామ సంఘం అనిమేటర్స్, గ్రామ సంఘం లీడర్లు సంఘ సభ్యురాలకు "మన డబ్బులు మన లెక్కలు" పైన అవగాహన ర్యాలీ నిర్వహించడం జరిగింది. 10 సంఘాలకు ఒక ఈ నారి ల చేత సంఘం ఏర్పాటు అయినప్పటి నుండి సంఘం యొక్క ఆర్థిక లావాదేవీలు వ్యక్తిగత వివరాలు మొత్తం సభ్యులు సమాచారము తెలుసుకోవచ్చునన్నారు. చదువు రాని వారికి వాయిస్ ద్వారా తన లావాదేవిలు తెలుసుకొనుటకు సదుపాయం ప్రభుత్వం సర్ఫ్ సంస్థ కలిగించడం జరిగిందన్నారు. ఏమైనా సమాచారం తెలుసుకొనడానికి తమ ఫోన్ నుండి కంప్లైంట్ గ్రీవెన్స్ చేయవచ్చునన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో నాగరాజు, ఏపీఎం చంద్రశేఖర్, సీసీలు మల్లికార్జున, సుధాకర్, పుల్లయ్య, లక్ష్మయ్య, పద్మావతి, ఎం ఎస్ ఏ ప్రియాంక, ఆనిమేటర్ లక్ష్మి, అరుణ పాల్గొన్నారు.



# గ్రామ పంచాయతీలను క్లీన్ అండ్ గ్రీన్‌గా తీర్చిదిద్దాలి

### ఎంపీడీవో విజయ భాస్కర్

**బొమ్మనహాల్, మేజర్ న్యూస్ :** క్రమం తప్పకుండా ఇంటింటికి చెత్త సేకరణ పారిశుధ్యం పనులు మొక్కల పెంపకం చేపట్టి గ్రామపంచాయతీ లను క్లీన్ అండ్ గ్రీన్ గా తీర్చిదిద్దడానికి గ్రామపంచాయతీ కార్యదర్శులు, సర్పంచులు ప్రత్యేక చోరువ చూపాలని బొమ్మనహల్లి ఎంపీడీవో విజయభాస్కర్ సూచించారు. బుధవారం మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో మహిళా సంఘ లీడర్లకు రెండవ రోజు శిక్షణ తరగతులు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో విజయభాస్కర్ మాట్లాడుతూ పంచాయతీ అభివృద్ధి పరిశుభ్రత కోసం ప్రభుత్వం నిర్దేశించిన నిధులతో పనులు చేపట్టాలన్నారు. మహిళా సంఘాలు పూర్తిగా బాధ్యతలు తీసుకోవాలన్నారు. ఇంటింటికి తిరిగి వ్యక్తిగత పరిశుభ్రత మరియు పరిసరాల శుభ్రత గురించి ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో మహిళా సంఘం వివో ఏ లీడర్లు, మహిళా సంఘం లీడర్లు, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

# పుట్టపర్తిలో అతిరథ మహారథులు

▸▸ మొదటి పేజీ తరువాయి

భద్రతా ఏర్పాట్లను చేశారు. ప్రధానమంత్రి ప్రసంగించే హిల్ వ్యూ స్టేడియంలో 70 వేల మంది భక్తులు తిలకించేలా ట్రస్టు ఏర్పాటు చేసింది. ప్రధానమంత్రి, ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ రావడంతో సాయి భక్తుల్లో ఆనందం వెల్లివిరిసింది. పోలీస్ యంత్రాంగం అడుగడుగునా ప్రత్యేక నిఘాన్ని ఏర్పాటు చేసి ప్రధానమంత్రి, ముఖ్యమంత్రి వచ్చినప్పటి నుంచి తిరిగి వెళ్లేంతవరకు పుట్టపర్తిని పూర్తిగా పోలీసులు తన ఆధీనంలో తీసుకొని ప్రత్యేకంగా వేశారు. దీంతో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా ప్రశాంతంగా ఉత్సవాలు నిర్వహిస్తుండడంతో పోలీస్ యంత్రాంగం ప్రస్తుతం ఊపిరి పీల్చుకుంది. 22, 23 తేదీలలో రాష్ట్రపతి ద్రౌపది ముర్ము, పుట్టపర్తికి వస్తున్న నేపథ్యంలో ఉపరాష్ట్రపతి, గవర్నర్ వస్తుండగా ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి కూడా మరో మారు వచ్చే అవకాశాలు ఉన్నట్లు తెలుస్తోంది.

**సేవ పరమో ధర్మః :** ప్రధానమంత్రి నరేంద్ర మోడీ సేవలకు ప్రతిరూపం సత్యసాయి అని కొనియాడారు. బుధవారం ఉదయం పుట్టపర్తి చేరుకున్న ప్రధానమంత్రి నరేంద్ర మోడీకి ఘన స్వాగతం లభించింది. అక్కడి నుంచి ప్రశాంతి నిలయంలోకి చేరుకొని మహా సమాధిని దర్శించుకున్నారు. అక్కడ వేద పండితులు ప్రధానమంత్రి మోడీని ఆశీర్వదించారు. అక్కడ నుంచి హిల్ వ్యూ స్టేడియానికి చంద్రబాబు నాయుడు, సచిన్ టెండూల్కర్ పవన్ కళ్యాణ్, నారా లోకేష్ తో కలిసి వెళ్లారు. హిల్ వ్యూ స్టేడియంలో సత్యసాయి అంతర్జాతీయ మహిళా దినోత్సవం, సత్యసాయి శత జయంతి సందర్భంగా జ్ఞాపిక నాణ్యం మరియు పోస్టల్ స్టాంప్ స్వయంగా ప్రధానమంత్రి విడుదల చేసిన అనంతరం ట్రస్ట్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన 100 మంది పేద రైతులకు ఆవులను దానం చేశారు. భారతీయ సంప్రదాయంలో ఆవు జీవన సంపద దయకు చిహ్నమని ప్రధానమంత్రి ఉద్బోధించారు. బాబా నమ్మింది



ఒకటే –మానవసేవే మాధవసేవ అదే ఆయన జీవితం అదే ఆయన ప్రధాన సందేశం అని బోధించారు. సాయి దివ్య స్ఫూర్తి ప్రపంచవ్యాప్తంగా ఉన్న మిలియన్ల హృదయాలలో ఇంకా నిలిచే ఉంది ఆయన ప్రేమకు సేవకు దయకు సరిహద్దుల్లేవు అంటూ... ఐశ్వర్యరాయ్ బాబా బోధనలను గుర్తు చేశారు. సత్య సాయి నాకు చిన్నతనం నుంచి ఒక దైవ సంబంధము లాంటి అనుభూతిని ఇచ్చారని తన బాల్యాన్ని గుర్తు చేశారు. శారీరక మానసిక ఆరోగ్యం పై బాబా ఇచ్చిన బోధనలు తన జీవితాన్నే ప్రభావితం చేశాయని సచిన్ టెండూల్కర్ పేర్కొన్నారు. సత్య సాయి బాబా భక్తులకు ప్రపంచవ్యాప్తంగా ఉన్నారు. అత్యంత వెనుకబడిన జిల్లాలో పుట్టిన సత్యసాయి ఆధ్యాత్మిక తేజస్సు విశ్వప్రేమ ఉన్న వ్యక్తి ఈ ప్రాంత ప్రజల దాహార్తిని తీర్చిన మహనీయుడు అంటూ సాయి పట్ల ఉన్న తన భక్తి భావాన్ని చాటుకున్నారు. జీవితాన్నే పాఠంగా నేర్పారు భగవాన్ సత్య సాయి దానిని మనమంతా ఆచరించాలి ఆధ్యాత్మికతకు గ్లోబల్ బీకాన్ గా పుట్టపర్తి ఎదిగింది. విద్య వైద్యం అందించి సేవా మార్గాన్ని విశ్వవ్యాపితం చేశారు. పేదలకు ప్రేమతో సాయం అందించాలని బాబా చెప్పిన సూక్తే నాకు ఆదర్శంగా పిలిచింది.. అంటూ నారా లోకేష్ సత్యసాయి పట్ల తన కున్న విశ్వాసాన్ని వ్యక్తం చేశారు.

# పుట్టపర్తి సత్యసాయి బాబా జన్మభూమి మాత్రమే కాదు - కర్మభూమి కూడా..

▸▸ మొదటి పేజీ తరువాయి

సాయి భక్తులకు బాబా ఇచ్చిన వాగ్దానం 'దీవెనలు అందించడానికి వస్తాను' ఎ నేడు ప్రధాని నరేంద్ర మోడీ పునీత సందర్శనతో నిజమైంది" అని పేర్కొన్నారు. సత్యసాయి విద్యాసంస్థల్లో చదివిన వేలాది మంది విద్యార్థులు నేడు ప్రపంచవ్యాప్తంగా వివిధ రంగాల్లో సేవ చేస్తున్నారని గర్వంగా తెలిపారు. విద్యార్థుల్లో చాలామంది ఈ శతజయంతి కార్యక్రమాలకు ప్రత్యేకంగా విచ్చేసి సేవలో పాల్గొనడం బాబా బోధనల మహాత్యం అని అన్నారు."మా అమ్మ చదవలేదు,నన్ను కూడా చదవించలేదు కానీ ఆమె ఇచ్చిన విలువలు, బాబా ఇచ్చిన దీవెనలు నన్ను నడిపిస్తున్నాయి,దేశంలోని తల్లులు తమ పిల్లలకు జ్ఞానం, విలువలు అందించాలని బాబా ఎల్లప్పుడూ ఉద్బోధించేవారు" అని తెలిపారు. భగవాన్ బోధించిన ప్రేమ, సేవ, ధర్మం మార్గాన్ని భవిష్యత్ తరాలకు మరింత విస్తరించడం సత్యసాయి సెంట్రల్ ట్రస్ట్ యొక్క ప్రధాన ధ్యేయమని, భక్తుల సహకారంతో ప్రపంచమంతటా సత్యసాయి సేవలను మరింత బలంగా ముందుకు తీసుకెళ్తామని రత్నాకర్ వివరించారు.

## నేడు శివలింగారూడయ ఆలయంలో కోటి దీపోత్సవం

### ఆలయ కమిటీ సభ్యులు



డి. హీరేహాళ్ మేజర్ న్యూస్: నేడు గురువారం హీరేహాళ్ మండల కేంద్రంలో ఉన్న శ్రీ శివలిం గరూడయ మఠంలో సాయంత్రం కార్తీక కోటి దీపోత్సవం కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఆలయ కమిటీ సభ్యులు ఒక ప్రకటనలో తెలిపారు.. కావున భక్తాదులు జయప్రదం చేయవలసిందిగా కోరారు..

# సీజ్ చేసిన ఎరువులు, ఆటోల విడుదలకు జిల్లా కలెక్టర్ మధ్యంతర ఉత్తర్వులు

అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ : నగరంలోని కళ్యాణదుర్గం రోడ్డులో ఉన్న ఎన్.ఆర్ ఫర్టిలైజర్స్ దుకాణంలో గత నెల 30 అనధికారికంగా నిల్వ చేసిన..రూ. 2404,310విలువ చేసే ఎరువు లను వ్యవసాయ అధికారులు సీజ్ చేశారు. అనంతరం ఆ దుకాణం పై 6 ఏ కేసు జిల్లా కలెక్టర్ కార్యాలయంలో నమోదయింది. ఈ కేసుపై జిల్లా కలెక్టర్ బుధవారం రూ. 24,04,310లు బ్యాంకు గ్యారంటీ తీసుకుని సీజ్ చేసిన ఎరువులను విడుదల చేయడానికి మండల వ్యవసాయ అధికారికి మధ్యంతర ఉత్తర్వులను జారీ చేశారు. అనధికారిక ఎరువులను తీసుకు వచ్చిన ఒక్కొక ఆటోకు రూ. 2,500బ్యాంకు గ్యారంటీ తీసుకుని ఆటోల ను విడుదల చేయాలని ఆదేశించారని వ్యవసాయ అధికారులు తెలిపారు.



# అనంతలో వరల్డ్ హెరిటేజ్ వాక్..

**డిస్కవర్ అనంతపురం.. ఏఎంసి.. జిల్లా టూరిజం.. ఆర్కియాలజీ శాఖల సంయుక్త ఆధ్వర్యంలో వారోత్సవాలు..**

**జిల్లా కలెక్టర్ ఆనంద్ తో కలిసి నడిచిన డిస్కవర్ అనిల్**

**130 సంవత్సరాల తర్వాత సబ్ జైల్ లోకి అడుగులు**

**వారసత్వ సంపద సంరక్షణకు కట్టుబడి ఉన్నాం.. డిస్కవర్ అనిల్ ఉద్ఘాటన**



అనంతపురం మేజర్ న్యూస్ ప్రతినిధి : ప్రపంచ వారసత్వ వారోత్సవాల సందర్భంగా అనంతపురంలో ప్రత్యేకమైన హెరిటేజ్ వాక్ బుధవారం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని డిస్కవర్ అనంతపురం, మునిసిపల్ కార్పొరేషన్, జిల్లా టూరిజం శాఖ, ఆర్కియాలజీ శాఖ సంయుక్తంగా నిర్వహించాయి. ఈ వాక్ కలెక్టరేట్ నుంచి ప్రారంభమై, విక్టోరియా ఆసుపత్రి, ఆర్ట్స్ కాలేజీ, సబ్ జైలు, పీస్ మెమోరియల్ హాల్, చివరగా మ్యూజియం వరకు కొనసాగింది. నగరంలోని ప్రాముఖ్యమైన వారసత్వ స్థలాలను ప్రజలకు పరిచయం చేయాలన్న ఉద్దేశంతో ఈ మార్గాన్ని ప్రత్యేకంగా రూపొందించారు. ఈ సందర్భంగా డిస్కవర్ అనంతపురం వ్యవస్థాపకులు ఏ. జి. అనిల్ కుమార్ మాట్లాడుతూ.. జిల్లా కలెక్టర్, మేజిస్ట్రేట్ ఆనంద్ సహకారం, అలాగే కమిషనర్ బాలస్వామి ప్రత్యేక సహకారంతో 130 సంవత్సరాల పురాతన సబ్ జైల్ను కేవలం 7 రోజుల్లో పునరుద్ధరించడం సాధ్యమైందని తెలిపారు. హెరిటేజ్ వాక్ కోసం ప్రజలకు ఈ చారిత్రక స్థలం అందుబాటులోకి రావడం ఇది ఒక ప్రత్యేక ఘట్టమని అనిల్ అన్నారు.

**ప్రత్యేక ఆకర్షణగా హెరిటేజ్ గిఫ్ట్లు :** ఫ్రిడ్జ్ మాగ్నెట్స్,కాఫీ మగ్స్, క్యాలెండర్లు, కస్టమైజ్డ్ కాన్వాస్ బ్యాగులు, హెరిటేజ్ బ్యాడ్జీలు ఇవన్నీ అనంతపురం చరిత్ర, వారసత్వాన్ని ప్రతిబింబించేలా ప్రత్యేకంగా రూపొందించబడ్డాయి.

**130 సంవత్సరాల తర్వాత పురాతన సబ్ జైల్లోకి అడుగులు.. :** ఏఎంసి, టూరిజం, ఆర్కియాలజీ శాఖలకు చెందిన అధికారులు, అలాగే ఆర్యన్ స్కూల్ విద్యార్థులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ముఖ్యంగా 130 సంవత్సరాల తర్వాత పిల్లలు మొదటిసారిగా ఆ పురాతన సబ్ జైల్లో అడుగుపెట్టడం ఈ వాక్కు ప్రత్యేకతను తెచ్చింది. చాలా కాలంగా మూసివేసి ఉన్న ఈ చారిత్రక జైలును చూడడం పిల్లలకు మరవురాని అనుభవంగా నిలిచింది. నగర వారసత్వ పరిరక్షణ, ప్రజల భాగస్వామ్యం, యువతకు చరిత్రను చేరవేయడంలో తమ కట్టుబాటు కొనసాగిస్తామని డిస్కవర్ అనంతపురం తెలిపింది. ఈ సంవత్సరం హెరిటేజ్ వాక్ విజయవంతం కావడానికి కృషి చేసిన ప్రతి ఒక్కరికి నిర్వాహకులు ధన్యవాదాలు తెలిపారు.

# శ్రీ విఘ్నేశ్వర దేవాలయంలో దీపోత్సవం



బెలుగుప్ప, మేజర్ న్యూస్ : మండలంలోని స్థానిక శ్రీ విఘ్నే శ్వర దేవాలయంలో కార్తీక మాసం చివరి బుధవారం దీపోత్స వ వేడు కలు నిర్వహించారు. ఉదయం నుంచి స్వామి వారికి పంచామృతా భిషేకం, విశిష్ట పూజా కార్యక్రమం లు నిర్వహించారు. అంతరం స్వామివారిని పూలతో అలంకరించి భక్తులకు దర్శన భాగ్యం కల్పించారు. అన ంతరం మంగళహారతి ప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహి ంచి సాయంత్రం దేవాలయం ఆవరణంలో దేవాలయం నందు మహిళా భక్తుల స్వామి వారికి దీపోత్సవం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని స్వామివారి దర్శించుకుని మొక్కులు తీర్చుకున్నారు.

# కేంద్ర, రాష్ట్ర రైతులకు తీపికబుర్లు

**రాష్ట్ర ప్రభుత్వం రైతులకు రెండవ విడత అన్నదాత సుఖీభవ విడుదల**



కంబదూరు, మేజర్ న్యూస్ : కంబదూరు మండల వ్యాప్తంగా 42 గ్రామాలు 12 పంచాయతీలు ఉండగా మొత్తం రైతులు 10 వేల 561మంది రైతులకు కేంద్ర ప్రభుత్వాం 21వ విడత కింద పిఎం కిషన్ 2.11 కేంద్ర ప్రభుత్వం రైతులకు చెల్లించారు. అలాగే రాష్ట్ర ప్రభుత్వం 9641 మంది రైతులకు 4.82 కోట్ల రూపాయలు, మొత్తం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వం నిధులు 6.93 కోట్లు రెండవ విడత అన్నదాత సుఖీ భవ నిధులు నేరుగా రైతుల ఖాతాలకు జమ అయ్యాయని వ్యవసాయాధికారి ఎం మహేష్ బుధవారం మండల రైతులకు తెలియజేశారు.

## సమిష్టి కృషితో కుష్టు వ్యాధిని సమూలంగా నిర్మూలిద్దాం

**వజ్రకరూర్ మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆకస్మిక తనిఖీ**



వజ్రకరూర్, మేజర్ న్యూస్ : సమిష్టి కృషితో కుష్టు వ్యాధిని సమూలంగా నిర్మూలిద్దామని, కుష్టు వ్యాధి రహిత జిల్లాగా తీర్చిదిద్దడం మనందరి బాధ్యత అని జిల్లా ప్రోగ్రాం మేనేజ్మెంట్ ఆఫీసర్ డాక్టర్ శ్రీనివాసరెడ్డి పేర్కొన్నారు. బుధవారం వజ్రకరూరు మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా ప్రోగ్రాం మేనేజ్మెంట్ ఆఫీసర్ డాక్టర్ శ్రీనివాస్ రెడ్డి, డిప్యూటీ హెల్త్ ఎడ్యుకేషన్ ఆఫీసర్ నిమ్మల వేణుగోపాల్, రాజేష్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. కుష్టు వ్యాధి గ్రస్తులను గుర్తించే కార్యక్రమం పట్ల వైద్య అధికారులు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా ప్రోగ్రాం మేనేజ్మెంట్ ఆఫీసర్ డాక్టర్ శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ ప్రజలకు కుష్టు వ్యాధి లక్షణాలు, అపోహల గురించి అవగాహన కల్పించి, మండలంలో కుష్టు వ్యాధి గ్రస్తులను గుర్తించడానికి ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటోందన్నారు. ఇందులో భాగంగా జిల్లాలో ఈ నెల 17వ తేదీ నుండి నవంబర్ 30వ తేదీ వరకు లెప్రసీ కేస్ డిటెక్షన్ క్యాంపెయిన్ (ఎల్ సి డి సి) ద్వారా 14 రోజులపాటు వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది ప్రతి ఇంటికి వెళ్లి అందరినీ పరీక్షించి సర్వేలో కుష్టు వ్యాధి లక్షణాలు ఉన్న వారిని గుర్తించి వారికి తక్షణమే వైద్య సౌకర్యాలు అందించాలన్నారు. అలాగే సాంఘిక సంక్షేమ శాఖ వసతి గృహాల్లో ఉన్న విద్యార్థులకు, కుష్టువ్యాధి లక్షణాలపై అవగాహన కల్పించి, వైద్య పరీక్షలు నిర్వహించాలని మండల వైద్యాధికారి డాక్టర్ సర్దార్ వలి కి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సిహెచ్ఓ లక్ష్మీదేవి, ఆరోగ్య బోధకులు సత్యనారాయణ, ఆరోగ్య విస్తరణ అధికారి గురుప్రసాద్, సూపర్వైజర్ నాగ శంకర్, సుశీలమ్మ, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## బెలుగుప్పలో ఘనంగా 72వ అఖిల భారత సహకార వారోత్సవాలు



బెలుగుప్ప, మేజర్ న్యూస్ : మండలంలోని స్థానిక సొసైటీ కార్యాలయంలో సీఈఓ పాండురంగ ఆధ్వర్యంలో ముఖ్య అతిథులుగా టిడిపి జిల్లా కార్యదర్శి మల్లికార్జున, మాజీ ఎంపీటీసీ కంచరాముడు, తగ్గపర్తి రాజశేఖర్ (రాజన్న) ముఖ్య అతిథులుగా పాల్గొని బుధవారం 72వ అఖిలభారత సహకార వారోత్సవాలు బుధవారం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా నాయకులు, అధికారులు మాట్లాడుతూ బెలుగుప్ప సొసైటీ అభివృద్ధి బాటలో ముందంజలో ఉందని, సంవత్సరానికి 7కోట్ల లావాదేవీలు నిర్వహిస్తున్నారని, అంతేగాక 1673 మంది పైగా రైతులకు సభ్యత్వం చేసుకున్నారని, 505 మంది సభ్యులు బ్యాంకులో అప్పులు తీసుకున్నారని, భూమి ఉన్న రైతులు సభ్యత్వం తీసుకోవాలని అన్నారు. బెలుగుప్ప సొసైటీలో కమర్షియల్ బ్యాంకు పోటీగా కంప్యూటర్ల ఆన్లైన్ లో లావాదేవీలు జరుగుతాయి అన్నారు. అనంతరం ముఖ్య అతిథులు, అధికారులు రైతులు కలిసి జెండా ఎగురవేసి ప్రతిజ్ఞ చేపట్టారు. ఈ కార్యక్రమంలో మాజీ కమిటీ మెంబర్ రామచంద్ర, రైతులు పాల్గొన్నారు.

## గుడిసెల పేరుతో లక్షలు వసూళ్లు..
# విలాసాలు ?

**అనంతపురము రూరల్ మేజర్ న్యూస్ :** నగర శివారులోని ఉప్పరపల్లి సర్వే నెం. 215లో గత రెండు నెలలుగా.. కొందరు దళిత సంఘాల నాయకులు.. ఇళ్లు నిరుపేదలతో.. నివాసయోగ్యంలేని.. వంకపోరం భూముల్లో కొందరు గుడిసెలు వెయించారు. గుడిసెలు వేసుకున్న పేద ప్రజల నుండి..కొందరు దళిత సంఘాల నాయకులు రూ.3వేలు నుంచి రూ. 10 వేలు వరకు చొప్పున..దాదాపు 200 పేదల నుంచి లక్షలాది రూపాయిల వసూలు చేసుకుని..సొంత విలాసవంతానికి వాడుకుంటూ..జల్సా జీవితాలను గడుపుతున్నారు. ఇటివలె అక్కడ .గుడిసెలు వేసిన నాయకులే.. రెండు వర్గాలుగా విడిపోయి... గుడిసెలు,, పంపకాలు, వసూళ్లతో తేడాలు రావడంతో.. ఒకరిపై ఒకరు.. ఫిర్యాదులు..దాడులు చేసుకునేంత వరకు పరిస్థితులు వెళ్లాయి. వీరి మధ్య గొడవలో అక్కడ గుడిసెలు వేసుకున్న పేద ప్రజలు.. నలిగిపోతున్నారు. ఇదే గుడిసెలు వేసుకున్న స్థలంలో.. గతంలో డి.పట్టా పొందిన ఓ వ్యక్తితో..మాకింత డబ్బు ఇవ్వాలని. డీల్ కుదుర్చునేందుకు కొందరు దళిత నాయకులు ప్రయత్నితస్తున్నట్లు సమాచారం. దళిత సంఘాల నాయకులంటే... అన్యాయానికి, వివక్షకు, దాడులకు గురౌతున్నా.. పేద ఎస్సీ,ఎస్టీ ప్రజల హక్కుల కోసం పోరాడి అండగా నిలవాలి. అలాంటి నాయకులే.. అంబేద్కర్ పేరుతో. పేద ప్రజలను..గుడిసెల పేరుతో వేల రూపాయిలు డబ్బులు వసూలు చేసుకుని.. వారిని మరింత పేదరికంలో నెట్టివేస్తుండటం.ఎంత వరకు సమంజసమనే విమర్శలు వ్యక్తమవుతున్నాయి.

## చలి తీవ్రతకు 'సంజీవని' దుప్పట్లు పంపిణీ

**ఔదార్యం చాటుకున్న యు ఎస్ ఏ బంక వెంకట్ నారాయణరెడ్డి, కృష్ణవర్ధన్ రెడ్డి**





**అనంతపురం మేజర్ న్యూస్ ప్రతినిధి:** నగరంలోని కొన్ని ప్రాంతంలో ఆర్టీసీ బస్టాండ్ రైల్వే స్టేషన్ ప్రధాన కూడలిలో రోడ్డు ప్రక్కన నిద్రిస్తు చలి తీవ్రతకు ఇబ్బంది పడుతున్న వారిని గుర్తించి వారికి చేయూతగా సంజీవిని సంస్థ ఆధ్వర్యంలో దుప్పట్లు పంపిణీ చేశారు. చలి తీవ్రతకు ఇబ్బంది పడుతున్న వారికి చేయూతగా 30 వేల రూపాయల విలువ గల 100 దుప్పట్లను యు ఎస్ ఏ లో ఉన్న బంక వెంకట్ నారాయణ రెడ్డి, కృష్ణ వర్ధన్ రెడ్డి లు అందజేసి తమ ఔదార్యం చాటుకున్నారు. గత మూడు రోజులుగా రాత్రివేళ చలి తీవ్రతకు ఇబ్బంది పడుతున్న వారిని గుర్తించి సంజీవిని బృందం దుప్పట్లు అందజేసినట్లు సంజీవిని సంస్థ సభ్యులు నిర్వాహకులు వి వి రమణారెడ్డి తెలిపారు. కార్యక్రమంలో కానిస్టేబుళ్లు ఆదినారాయణ, సూర్య శేఖర్, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

# సమయపాలన ఏదీ?

- విద్యుత్ శాఖలో ఉద్యోగుల ఇష్టారీతి...
- బయోమెట్రిక్ వేయడం బయటకు వెళ్లడం..
- ఉన్నతాధికారులు దృష్టి పెట్టేరా..?






**అనంతపురం టౌన్ మేజర్ న్యూస్ :** విద్యుత్ శాఖలో ఉద్యోగులకు క్రమశిక్షణే కాదు సమయపాలన కూడా కరవవుతోంది. ఇష్టారీతిన ఉద్యోగులు విధులకు వస్తుండడంతో పౌర సేవలు మందగిస్తున్నాయి. అనంతపురంలోని పవర్ ఆఫీస్, ఎస్ఈ సర్కిల్ కార్యాలయం, డి1, డి2, డి3, డి4, డి5, డి6 కార్యాలయాల్లో ఉద్యోగులు సిబ్బంది ఉదయం దాదాపు 11 గంటలకు విధులకు హాజరవుతున్నారు. మరికొందరైతే ఏకంగా బయోమెట్రిక్ వేయడం బయటకు వెళ్లడం వారి దినచర్యగా మారిపోయింది. ఈ విధంగా ఆలస్యంగా వచ్చేవారు అందరూ కాకపోయినా అత్యధిక ఉద్యోగ సిబ్బంది మాత్రం సమయపాలన పాటించడం లేదన్నది నిష్ఠూర సత్యం. అలా ఆలస్యంగా వచ్చిన వారు కూడా మధ్యాహ్నం ఒంటిగంట కాకముందే భోజన విరామం ఆ తర్వాత తిరిగి నాలుగు గంటలకు డ్యూటీ కి హాజరు కావడం జరుగుతుంది. ఈ విధంగా హాజరు వేసిన తర్వాత కార్యాలయ పని వేళల్లో కాలక్షేపం చేయడం పట్ల అధికారులు ఎందుకు అలాంటి వారిపై చర్యలు తీసుకోకుండా ఉదాసీనంగా వ్యవహరిస్తున్నారో అవగతం కావడం లేదు. ఇప్పటికైనా విద్యుత్ శాఖ ఉన్నతాధికారులు.. విధులకు పంగనామాలు పెట్టే పని దొంగల భరతం పడతారా..?






# ఇదేమి తిరకాసు..

- ఏ జిల్లాకు వెళితే ఆ జిల్లా స్థానికత
- 2022లో కనీసం దరఖాస్తు చేయని వైనం...
- కానీ 2015 లోనే కోర్సు పూర్తి
- ఒక్కో నోటిఫికేషన్ లో ఒక్కో కులం
- ఈసీజీ అభ్యర్థి వ్యవహారం ప్రశ్నార్థకం..









**అనంతపురం బ్యూరో, మేజర్ న్యూస్ :** ప్రభుత్వ మెడికల్ కళాశాల పరిధిలో ఈసీజీ టెక్నీషియన్ పోస్టు భర్తీకి సంబంధించి వి ఆర్ హరిణి అనే అభ్యర్థి దరఖాస్తు వ్యవహారం ప్రస్తుతం తీవ్ర దుమారం రేపుతోంది. అనంతపురం ప్రభుత్వ మెడికల్ కళాశాల పరిధిలో 2023 సంవత్సరానికి సంబంధించి పోస్టుల భర్తీకి నోటిఫికేషన్ ను విడుదల చేశారు. అయితే ఇటీవల ఆ పోస్టుల భర్తీకి సంబంధించి ప్రాథమిక జాబితాను విడుదల చేశారు. వాటిలో అభ్యంతరాలను ఈ నెల 19వ తేదీ వరకు అందించాలని నిబంధన పెట్టారు. దీంతో వి ఆర్ హరిణి అనే అభ్యర్థి స్థానికత అదే విధంగా కులం ధ్రువీకరణ వ్యవహారం తీవ్ర దుమారం రేపుతోంది. ఒక్కో నోటిఫికేషన్ లో ఒక్కో విధమైన కుల ధ్రువీకరణను ఆమె జత చేయడం, అదేవిధంగా అనంతపురం జిల్లాకు సంబంధించి ఇక్కడే లోకల్ గా ఉన్నట్లుగా నివేదికలు అందించడం, గతంలోను కర్నూలు జిల్లాలో విడుదల చేసిన నోటిఫికేషన్ లో కర్నూలు స్థానికతతో ఉద్యోగాన్ని సంపాదించడం తోపాటు కడప జిల్లాలో కూడా ఆమె స్థానికతను చూపుతూ ఉద్యోగాన్ని దక్కించుకుందని తీవ్రమైన విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఈ నేపథ్యంలో సదరు అభ్యర్థి కనీసం ఏ జిల్లాకు సంబంధించినది, ఆమె ఏ కులానికి సంబంధించినది అనే అంశం నిజానిజాలను తేల్చాలని బుధవారం పెద్ద ఎత్తున ఆమెపై ఆరోపణలు చేస్తూ ఆమెకు సంబంధించిన వాటిపై పూర్తి వివరాలను అందించాలని అభ్యంతరాన్ని తెలియజేశారు.

గతంలోనూ కర్నూలు జిల్లాలో ఉద్యోగాన్ని సాధించిన అనంతరం ఆమెపై పెద్ద ఎత్తున ఆరోపణలు వస్తున్న నేపథ్యంలో ఆమె అక్కడి నుంచి చిత్తగించి పలాయించినట్లుగా ఆరోపణలు ఉన్నాయి. అసలు ఆమె ప్రధానంగా ఈసీజీ టెక్నీషియన్ కు సంబంధించి పూర్తిస్థాయిలో విద్యార్హతను కలిగి ఉందా లేదా అనేది తేల్చాల్సి ఉంది.

2015 సంవత్సరంలోనే ఆమె ఈసీజీ టెక్నీషియన్ కోర్సును పూర్తి చేసి ఉంటే ఆమె 2022 లో అనంతపురం జిల్లాకు సంబంధించి నోటిఫికేషన్ విడుదల చేశారు. అందులో బీసీ ఏ కులానికి సంబంధించి మహిళకు అందులో రోస్టర్ నిబంధనను పెట్టారు. సంబంధిత రోస్టర్ పాయింట్ కు సంబంధించి అభ్యర్థులు ఎవరూ లేకపోవడంతో బీసీ ఏ కులానికి చెందిన పురుష అభ్యర్థికి పోస్టును అందించారు. అదే విధంగా ఆమె గతంలో దరఖాస్తు చేసుకున్న సమయంలో ఎస్సీ గా దరఖాస్తు చేసుకోగా, తిరిగి బీసీఏ గా దరఖాస్తు చేసుకోవడంపై పలు అనుమానాలను వ్యక్తం చేస్తున్నారు. సాధారణంగా ఆమె ఏ కులానికి సంబంధించి నది. ఆమె విద్యార్హత ఏమిటి. గత నోటిఫికేషన్ లో పూర్తి అర్హతలు ఉన్న ఎందుకు దరఖాస్తు చేసుకోలేదు అనే కోణంలో పెద్ద ఎత్తున ప్రశ్నలు ఉత్పన్నమవుతున్నాయి.

వీటికి సంబంధించి సంబంధిత అధికారులు కనీస ప్రాథమిక విచారణను కూడా చేయకుండా ఆమెను ప్రకటించిన జాబితాలో తొలి స్థానం అందించడం పలు అనుమానాలను వ్యక్తం చేస్తున్నారు. వారి కను సన్నలలో ఈ వ్యవహారం అత్యంత చాకచక్యంగా జరిగిందా అనే ప్రశ్నలు ఉత్పన్నమవుతున్నాయి. సంబంధిత అధికార యంత్రాంగం ఆయా జిల్లాలలో ఆమెను స్థానికతకు ఎలాంటి ధోకా లేకుండా ఆమెను ఏకంగా ఉద్యోగంలో భర్తీ చేయడమే కాకుండా ఆమె అన్ని అర్హతలను ఆధారంగా చేసుకుని తొలి స్థానం దక్కించడం ఏమిటని పెద్ద ఎత్తున ప్రశ్నలు చేస్తున్నారు. ఈ వ్యవహారంలో ఏకంగా డైరెక్టర్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్ కు కూడా ఫిర్యాదు చేసేందుకు వెనుకాడబోమని ఇతర అభ్యర్థులు సదరు అభ్యర్థి ప తీవ్ర ఆరోపణలను చేస్తున్నారు. ఈ వ్యవహారంలో సంబంధిత అభ్యర్థిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు.





# లోన్‌కావాలంటే..
# పైసలు ఇవ్వాల్సిందే!

- పుస్తకాలు రాయాలంటే.. కాసులు కురిపించాల్సిందే
- ఆదేశాలు దండిగా ఉన్నా.. నిర్లక్ష్యం నిండుగా
- ప్రధానమంత్రి సూర్య ఘర్ యోజన పథకాన్ని అమలు చేయడంలో పూర్తిగా విఫలం
- ప్రతి పనికి కమిషన్ ఇవ్వాల్సిందే
- ఇది గుంతకల్లు మెప్మాలోనే అధికారులు, సిబ్బంది పనితీరు
- అధికారుల పనితీరు మార్చుకోవాలంటూ అనేకమంది మహిళలు మండిపాటు

**గుంతకల్లు అర్బన్, మేజర్ న్యూస్ :** మహిళలు అన్ని రంగాలలో రాణించాలని, వారు సొంతంగా వ్యాపారాలు చేసుకుంటూ ఎవరిమీద ఆధారపడకుండా జీవనం సాగించాలని, వారిని కొన్ని గ్రూపులుగా ఏర్పాటు చేసి వారికి ఆర్థికంగా చేయూతనందించి సహాయపడాలని ప్రభుత్వం డ్వాక్రా సంఘాలను ఏర్పాటు చేసింది. ఈ సంఘాల యొక్క పూర్తి బాధ్యతలను చూసుకోవడం కోసం మెప్మాను ఏర్పాటు చేసి అందులో సిబ్బందిని నియమించింది. అయితే ఆ సిబ్బంది మహిళలకు లోను ఇప్పించాలన్నా, పుస్తకాలు రాయాలన్నా కమిషన్లు తీసుకుంటూ అవినీతికి తెర. లేపుతున్నారు. అంతేకాకుండా ప్రభుత్వం నుంచి ఇచ్చినటువంటి పనులను ఏమాత్రం చేయకుండా నిర్లక్ష్యంగా ఉంటూ నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారు. వివరాల్లోకి వెళ్తే....

ఒక్కో గ్రూపు నుంచి పది వేలు పైగా వసూల్ : గుంతకల్లు పట్టణంలోనే మున్సిపల్ కార్యాలయంలో మెప్మా గది ఉంది. అయితే అందులో ఒక టిపిఆర్ఓ, ఒక టీఎంసీ, ఏడు మంది సీవోలు, 63మంది ఆర్పిలు ఉన్నారు. అదేవిధంగా పట్టణంలో 2143 మహిళ సంఘాలు, 21430 సభ్యులు ఉన్నారు. అదేవిధంగా 20 పురుషుల సంఘాలను కూడా కొత్తగా ఏర్పాటు చేశారు. అయితే ఈమధ్య కాలంలోనే అధికారులు దాదాపు 50 గ్రూపులకు గాను ఒక గ్రూపుకు 10 నుంచి 20 లక్షల వరకు చొప్పున లోను మంజూరు చేయించారు. అయితే డ్వాక్రా సంఘాలకు లోను ఇప్పించిన ప్రతిసారి ఒక్కో డ్వాక్రా మహిళా సభ్యురాలి నుంచి 1000 రూపాయలు చొప్పున ఒక గ్రూపుకు పదివేలు పైనే వసూలు చేసినట్లు సమాచారం. ఇది ఎందుకని కొందరు మహిళలు అడిగితే మేము బ్యాంకుల చుట్టూ తిరగాలని లోని ఇప్పించాలంటే అనేక పనులు ఉంటాయని వాటి కోసం పైసలు ఇవ్వాలని కొందరు ఆర్పీలు అంటున్నారు. వీరు వసూలు చేసిన నగదులో మెప్మా లోని అధికారులు సిబ్బంది అందరూ పంచుకుంటున్నట్లు అనేక ఆరోపణలు ఉన్నాయి. ఇది నిరంతరం ప్రక్రియ గాను లోను ఇప్పించినప్పుడు ప్రతిసారి ఈ విధంగా జరుగుతున్నట్లు కొందరు మహిళలు చెబుతున్నారు. అంతేకాకుండా కొన్ని గ్రూపులలో ప్రతినెల వారు కట్టిన నగదు వాటికి సంబంధించిన పూర్తి వివరాలను మెప్మా పుస్తకాలలో రాస్తారు అది రాసినందుకుగాను ప్రత్యేకంగా 500 పైనే నగదు తీసుకుంటున్నట్లు సమాచారం. వారికి ప్రభుత్వం నుంచి వేళల్లో జీతాలు వస్తున్న ఇదేమి పని అంటూ కొందరు మహిళలు మండిపడుతున్నారు.

### డ్వాక్రా మహిళలకు అవగాహన కల్పిస్తూనే ఉన్నాం : టీపిఆర్ఓ మోహన్

డ్వాక్రా సంఘాల మహిళల నుంచి లోను ఇప్పించినప్పుడు కమిషన్ తీసుకుంటున్నట్లు మా దృష్టికి రాలేదు. ఆ విధంగా చేసినట్లు తెలిస్తే వారిపై చర్యలు తీసుకుంటాం. ప్రధానమంత్రి సూర్య ఘర్ యోజన పథకాన్ని గురించి మహిళలకు అవగాహన కల్పిస్తూ ఉన్నాం. ఈ పథకం తీసుకోవడానికి చాలామంది ముందుకు రావడం లేదు.

# రైతన్నకు వెన్నుదన్నుగా కూటమి ప్రభుత్వం

**18 నెలల కాలంలోనే సూపర్ సిక్స్ హామీలు అమలు**

**మైనార్టీలకు అండగా కూటమి ప్రభుత్వం**

**గుంతల మయమైన రోడ్లను కూటమి ప్రభుత్వం రాగానే బాగు చేసిన**

**మూడు నెలల్లోనే కదిరి రాయచోటి రోడ్డు పూర్తిచేసాం**

**అన్నదాత సుఖీభవ, పీఎం కిసాన్ రెండో విడత పంపిణీ**

**ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్**



**కదిరి, మేజర్ న్యూస్:** రాష్ట్రంలో ఎన్డీఏ కూటమి ప్రభుత్వం రైతన్నలకు వెన్నుదన్నుగా నిలుస్తోందని ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ పేర్కొన్నారు. బుధవారం పట్టణంలోని హిందూపురం రోడ్డులోఉన్న వ్యవసాయ పరిశోధన కేంద్రం నందు అన్నదాత సుఖీభవ, పీఎం కిసాన్ పథకం కింద రెండో విడత సాయాన్ని పంపిణీ చేశారు. ఏర్పాటుచేసిన సమావేశంలో ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక సూపర్ సిక్స్ హామీల్లో భాగంగా ఈ ఏడాది ఆగస్టు నెలలో తొలి విడత సాయం కింద రూ. 3వేల కోట్లు రైతులకు అందించామని, నేడు రెండో విడత కింద రాష్ట్ర ప్రభుత్వం వాటా గా రూ.2 వేలకోట్లు రైతుల ఖాతాల్లో జమ చేశామన్నారు. అదే విధంగా అన్న దాత సుఖీభవ పథకం కింద కదిరి నియోజకవర్గం లోని రైతులకు 30.18 లక్షలు లబ్ధిచేకూరిందన్నారు. వైసీపీ అధినేత జగన్ కూటమి ప్రభుత్వం పై అసత్య ప్రచారాలు చేస్తున్నారని, ప్రభుత్వం ఏర్పడిన 18 నెలల కాలంలో సూపర్ సిక్స్ హామీలు అమలు చేశామో? లేదో ?పిల్లలను నుంచి పెద్దల వరకు వెళ్లి అడగాలని జగన్ కి సూచించారు. అలాగే రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం మైనార్టీలకు అండగా నిలబడిందని, అందులో భాగంగా ఇమామ్లు, మౌజన్ లకు గౌరవ వేతనం కింద రూ.90 కోట్లు విడుదల చేసిన ఈ ఘనత కూటమి ప్రభుత్వంకే దక్కుతుందన్నారు. విద్యార్థులకు తల్లికి వందనం అమలు చేసి పిల్లల గౌరవం పెంచే లా యూనిఫాంతో పాటు షూస్ అందజేశామన్నారు.గతంలో వైసీపీ ప్రభుత్వంలో మైనార్టీలను పూర్తిగా విస్మరించారనీ విమర్శించారు. కదిరినియోజకవర్గంలో గుంతల మయమైన రోడ్లు కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే బాగు చేశాం. గతంలో ఇచ్చిన హామీ మేరకు మూడు నెలల వ్యవధిలో కదిరి- రాయచోటి రోడ్ ను ప్రజలకు అందుబాటులోకి తీసుకొచ్చామని అలాగే కదిరి పట్టణం లో అనుమతులు లేకుండా అక్రమ లేఅవుట్లు వేస్తున్న వారి పట్ల కఠినంగా వ్యవహరిస్తామని హెచ్చరించారు. స్వలాభం కోసం వేసిన లేఔట్ లలో ప్లాట్లు విక్రయించరాదని ప్రజలకు సూచించారు. రియల్ ఎస్టేట్ వ్యాపారులు అక్రమ లేఅవుట్లు ద్వారా ప్రజల సొమ్మును కొల్లగొడుతూ సొమ్ము చేసుకుంటున్నారని, రాబోయే కాలంలో ఆ ప్రాంతంలో మౌలిక వసతులు కల్పించా లంటే రోడ్డుకి 20 అడుగులు లేని పరిస్థితి ఏర్పడుతోందని, గతంలో వైసీపీ ప్రభుత్వంలో చంద్రబాబు నాయుడు పైన గతంలో గులకరాయి విసిరారు. దీనిని అప్పట్లో వైసీపీ అధినేత జగన్ సమర్థించారని ఆగ్రహం వ్యక్తం చేశారు. వైసీపీ హయాంలో అధికారాన్ని అడ్డుపెట్టుకుని గన్నవరంలో టీడీపీ కార్యాలయాన్ని ధ్వంసం చేశారని, ఇలాంటి ఆటవిక పాలనకు ప్రజలు గట్టి బుద్ధి చెప్పి గత ఎన్నికల్లో వైసీపీకి 11 సీట్లు ఇచ్చారు. అయినా వైసీపీ లో పశ్చాతాపం కనిపించకపోగా ప్రస్తుతం మళ్లీ రఫ్ఫా రఫ్ఫా అంటూ రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేస్తున్నారని వైసీపీ ఇలాంటి పద్ధతులు మానుకోకపోతే భవిష్యత్తులో ప్రస్తుతం ఉన్న 11 సీట్లు లేకుండా ప్రజలు గట్టి గుణపాఠం చెబుతారని హెచ్చరించారు. సమావేశంలో మాజీ ఎమ్మెల్యే ఎంఎస్ పార్థసారథి, రాష్ట్ర స్వచ్ఛ కార్పొరేషన్ పర్వీన్ భాను, మున్సిపల్ చైర్ పర్సన్ దిల్షాదున్నిసా, కే.ఎస్ బాగావుద్దీన్, మున్సిపల్ కౌన్సిలర్లు, నాయకులు పాల్గొన్న వారిలో ఉన్నారు.

## ప్రధానమంత్రికి స్వాగతం పలికిన ఎమ్మెల్యే కందికుంట



**కదిరి, మేజర్ న్యూస్ :** భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ భగవాన్ శ్రీ సత్యసాయి బాబా శతజయంతి కార్యక్రమంలో పాల్గొనేం దుకు పుట్టపర్తి విమానాశ్రమానికి చేరుకున్నారు. సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో కదిరి ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ ప్రధానమంత్రికి స్వాగతం పలికి.. నమస్సుమాంజలలు గావించారు. కార్యక్రమంలో ఇతర ఎమ్మెల్యేలు పాల్గొన్నారు.

## బ్రహ్మరథోత్సవ ఆహ్వాన పత్రిక, ప్రచార రథమును ప్రారంభించిన ఎమ్మెల్యే మాజీ ఎమ్మెల్సీ..





**మడకశిర రూరల్ మేజర్ న్యూస్:** సత్యసాయి జిల్లా మడకశిర మండల పరిధి లో గల జిల్లడగుంట భక్తురపల్లి,గ్రామలలో జరుగు లక్ష్మి నరసింహస్వామి, మరియు ఆంజనేయ స్వామి,బ్రహ్మ రథోత్సవ కార్యక్రమం ఈనెల 30-11-2025 నుండి 08-12-2025 వరకు జరుగు కార్యక్రమాలకు సంబంధించిన ఆహ్వాన పత్రికలు, ప్రచార రథమును మడకశిర ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు,మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి,ల చేతుల మీదుగా ప్రారంభించడం జరిగినది. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే మాజీ ఎమ్మెల్సీ, లతోపాటు ఆలయ అర్చకులు, రాష్ట్ర వక్కలిగ కార్పొరేషన్,చైర్మన్, లక్ష్మీనారాయణ,మండల కన్వీనర్లు ప్రధాన కార్యదర్శులు,తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు, స్థానిక గ్రామ ప్రజలు సింగల్ విండో అధ్యక్షులు పాల్గొన్నారు.

## సత్యసాయి జయంతి వేడుకల సందర్భంగా మడకశిరలో ప్రత్యేక పూజలు భజనలు..



**మడకశిర మేజర్ న్యూస్:** ప్రపంచ దేశాల్లో ప్రత్యక్ష దైవంగా నిలిచి మానవసేవే మాధవసేవ అంటూ ఎంతోమంది నాస్తికులను ఆధ్యాత్మికత వైపు నడిపించిన గొప్ప మహనీయుడు పుట్టపర్తి సత్యసాయి బాబా జయంతి వేడుకల సందర్భంగా సత్యసాయి జిల్లా మడకశిర పట్టణంలోని సత్య సాయి బాబా భజన బృందం వారిచే పట్టణంలోని సత్య సాయి భక్తులైన దివ్య శ్రీనివాస్,ల గృహంలో సత్యసాయికి ప్రత్యేక పూజ భజన కార్యక్రమాలు నిర్వహించి బాబా జయంతి వేడుకలను నిర్వహించారు.ఈ కార్యక్రమంలో భజన బృందం తో పాటు సత్యసాయి భక్తులు తదితరులు పాల్గొన్నారు.





# 30వ డివిజన్లో పారిశుద్ధ్యం అస్తవ్యస్తం

**డ్రైనేజీల్లో ఎక్కడికక్కడ పేరుకుపోయిన చెత్తాచెదారం..**

**ప్రధాన రహదారిపై ప్రవహిస్తున్న మురుగునీరు**

**అనంతపురం కార్పొరేషన్ మేజర్ న్యూస్ :** అనంతపురం నగర నడిబొడ్డున ఉన్న 30వ డివిజన్ అపరిశుభ్రతకు ఆనవాలుగా మారింది. జీసస్ నగర్, మిస్సమ్మ కాంపౌండ్, ప్రధాన రహదారి ఉన్న ఈ డివిజన్లో నిత్యం వేలాదిమంది రాకపోకలు సాగిస్తుంటారు. అనేక ఆసుపత్రులకు, బ్యాంకులకు, విద్యాసంస్థలకు, ప్రైవేట్ కార్యాలయాలకు ఈ రహదారి మీదుగా వెళ్లాల్సి ఉంటుంది. అయితే ఈ డివిజన్లో ఎక్కడికక్కడ డ్రైనేజీల్లో చెత్తాచెదారం పేరుకుపోవడంతో ప్రధాన రహదారి అయిన మిస్సమ్మ కాంపౌండ్ మెయిన్ రోడ్డు పై మురుగునీరు ప్రవహిస్తోంది. ద్విచక్ర వాహనాలు వెళ్లే సమయంలో ఆ మురుగునీరు పాదాచారులపై పడుతోంది. దుర్వాసన వెదజల్లుతుండడంతో స్థానికులు నగరపాలక అధికారుల సిబ్బందిపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా డ్రైనేజీలు శుభ్రం చేయాలని, స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.


## జడ్.పి.హెచ్.ఎస్ స్కూల్‌కు రూ. లక్ష 75వేలు స్పోర్ట్ మెటీరియల్ విరాళం



**అమరాపురం మేజర్ న్యూస్:** మండల పరిధిలోని తమ్మడేపల్లి పంచాయతీ పరిధి గౌడనకుంట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశా లకు జి డి కె. మెడికల్ నిర్వాహకులు జిడి వీరేష్, జీడి సుధాకర్, వెంకటేష్ (యు ఎస్ ఏ) వారు జ్ఞాపకార్థం రూ.1,75,000 స్పోర్ట్స్ మెటీరియల్, యుపిఎస్ ఏర్పాటుకు దాతలు ఆర్థిక సహాయం చేసినట్లు ప్రధానో పాధ్యాయులు టి వెంకటేష్ తెలిపారు. వారు ఇచ్చిన మొత్తానికి పాఠ శాలలో విద్యార్థులకు ఆటలు ఆడుకోవడానికి ఎంతగానో ఉపయోగపడుతుం దని పాఠశాల సిబ్బంది అన్నారు. ఈ సందర్భంగా పాఠశాల హెడ్మాస్టర్, ఉపాధ్యా యులు, విద్యార్థుల తరపున ఆర్థిక సహాయం అందించిన దాతలకు ప్రత్యేక ధన్యవాదములు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపా ధ్యాయులు టి. వెంకటేష్, ఉపాధ్యాయులు సి. తిప్పేస్వామి, కేబి.నాగరాజు, బి.లింగప్ప, చంద్రప్ప, ఎస్.మంజు, గంగాధర్, కమలాకర్, విద్యార్థులు పాల్గొన్నారు.

# పీఎం.. సీఎం.. డిప్యూటీ సీఎం లకు ఘన స్వాగతం పలికిన జనసేన ఉమ్మడి జిల్లాల అధ్యక్షులు, అహుడ చైర్మన్ టీసి వరుణ్







**అనంతపురం మేజర్ న్యూస్ ప్రతినిధి :** భగవాన్ శ్రీ సత్య సాయి బాబా శతజయంతి వేడుకలకు ముఖ్య అతిథులుగా భారతదేశ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ, రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, ఇతర అతిరథ మహారథులు విచ్చేశారు. జనసేన పార్టీ ఉమ్మడి జిల్లాల అధ్యక్షులు, అహుడ చైర్మన్ టి సి వరుణ్ వీరికి పుట్టపర్తి విమానాశ్రయంలో సాదర స్వాగతం పలికారు. ఈ సందర్భంగా వారు వరుణ్ ఆప్యాయంగా పలకరించడం పట్ల ఆయన హర్షం వ్యక్తం చేశారు.

# బటన్లు నొక్కి రైతులను మోసం చేసే ప్రభుత్వం కాదు ఇది

**అన్నదాత సుఖీభవ 2వ విడత చెక్కుల పంపిణీలో పరిటాల సునీత**
**రైతులకు ఉలవలు పంపిణీ, రైతులతో ముఖాముఖి**
**గోరుచిక్కుడు, వేరుశనగ, చీనీ పంటలను పరిశీలించిన ఎమ్మెల్యే**
**మనకు జరిగిన మంచిని పదిమందికి చెప్పాలన్న పరిటాల సునీత**



చెన్నెకొత్తపల్లి మేజర్ న్యూస్)గత ప్రభుత్వంలో లాగా ఓవైపు బటన్లు నొక్కి.. ఇంకోవైపు రైతులను మోసం చేసే ప్రభుత్వం ఇది కాదని.. రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత అన్నారు. చెన్నెకొత్తపల్లి మండలం ప్యాదిండి గ్రామంలో అన్నదాత సుఖీభవ, పిఎం కిసాన్ 2వ విడత నిధులు విడుదల కార్యక్రమం అట్టహాసంగా సాగింది. ఎమ్మెల్యే పరిటాల సునీతతో పాటు రైతులు, నాయకులు అంతా ఆకుపచ్చ కండువాలు ధరించి పాల్గొన్నారు. ముందుగా ముఖ్యమంత్రి చంద్రబాబు చిత్రపటానికి నవధాన్యాలతో అభిషేకం చేశారు. అనంతరం రైతులు తమ అభిప్రాయాలను పంచుకున్నారు. రైతు నాగిరెడ్డి మాట్లాడుతూ నాలుగు రోజుల్లో చెరువుకు నీరు ఇచ్చినందుకు కృతజ్ఞతలు తెలిపారు. అయితే చెరువు నిండటం వలన పొలాలకు వెళ్లే దారుల్లో ఇబ్బందులు కలుగుతున్నాయని ఎమ్మెల్యే సునీత దృష్టికి తీసుకెళ్లారు. కల్వర్టులు నిర్మిస్తామని ఎమ్మెల్యే సునీత హామీ ఇచ్చారు. అనంతరం ఉలవల పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టారు. ప్రకృతి వ్యవసాయం చేస్తూ ఇటీవల ప్రధాని చేతుల మీదుగా సత్కారం అందుకున్న బత్తలపల్లి మండలం రాఘవపల్లికి చెందిన గంగమ్మకు అనే మహిళా రైతును ఘనంగా సత్కరించారు. ఆ తర్వాత పొలం పిలుస్తోంది కార్యక్రమంలో భాగంగా రైతులతో ముఖాముఖి నిర్వహించారు. అక్కడే గోరుచిక్కుడు, వేరుశనగ, చీనీ వంటి పంటలను ఎమ్మెల్యే సునీత పరిశీలించారు. . ఈ సందర్భంగా ఎమ్మెల్యే పరిటాల సునీత మాట్లాడుతూ అర్హత ఉన్న ప్రతి ఒక్క రైతుకు అన్నదాత సుఖీభవ అందుతోందన్నారు. రైతు సోదరులకు జరిగిన ఈ సహాయాన్ని ఎవరు మర్చిపోవద్దని.. పదిమందికి చెప్పాలని ఆమె సూచించారు. ప్రస్తుతం రైతులంతా ఒకే రకమైన పంటలు సాగు చేసి నష్టపోతున్నారని.. అలా అంతా ఒకే పంట వేయకుండా చూడాల్సిన బాధ్యత వ్యవసాయ అధికారులపై ఉందన్నారు. ప్రస్తుతం ప్రభుత్వం ఉలవలు సబ్సిడీతో అందిస్తోందని... అవసరమైన రైతులు తీసుకోవాలని సూచించారు. అలాగే నియోజకవర్గంలో డ్రిప్పు, స్ప్రింక్లర్లు, ట్రాక్టర్లు కావాలని వ్యవసాయ శాఖ మంత్రిని అడిగామని.. త్వరలోనే వాటిని అందిస్తామని చెప్పారు. మేడాపురం గ్రామానికి సాగునీరు ఇచ్చేందుకు భూమి కూడా కొనుగోలు చేసినట్లు తెలిపారు. అక్కడ రైతు భూమి ఇచ్చేందుకు స్వచ్ఛందంగా ముందుకు రావడాన్ని అభినందించారు. ప్రస్తుతం కొంతమంది రైతులకు ఈ పథకం అందలేదన్న ఆందోళన ఉందని.. అయితే ఇది గత ప్రభుత్వం చేసిన తప్పిదాల కారణంగానే జరిగిందన్నారు. త్వరలోనే రీ సర్వే చేసి అందరికీ పథకం వర్తించేలా చూస్తామని ఎమ్మెల్యే సునీత హామీ ఇచ్చారు.

## దుర్గాంబ కొండలో కార్తీకదీపం వెలిగించిన ఎమ్మెల్యే



రామగిరి మేజర్ న్యూస్: కార్తిక అమావాస్య సందర్భంగా బుధవారం రామగిరి మండలంలోని గంగంపల్లి సమీపంలో కొలువై ఉన్న దుర్గమ్మ అమ్మవారి ఆలయంలో ఎమ్మెల్యే పరిటాల సునీతమ్మ కార్తీకదీపం వెలిగించారు. అనంతరం దుర్గాంబకు వివిధ రకాల పూలతో అలంకరించి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. దుర్గాంబ ఆశీస్సులు ప్రజలందరి మీద ఉండాలని ఆకాంక్షించారు. అలాగే గంగంపల్లి టిడిపి నాయకులతో కాసేపు ముచ్చటించారు. ఈ కార్యక్రమంలో టిడిపి సీనియర్ నాయకుడు రామ్మూర్తి నాయుడు, వైస్ సర్పంచ్ జేష్ఠ గంగాధర్ టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఆంధ్రప్రదేశ్ క్రీడాకారునికి రజత పతకం




**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని చిగిచెర్ల గ్రామములో ప్రభుత్వ పాఠశాలలో 9వ తరగతి చదువుతున్న ఎం విక్రాంత్ 45 కేజీల విభాగంలో రెండవ స్థానములో నిలుస్తూ తద్వారా రజత పతకం సిల్వర్ మెడల్ సాధించడం జరిగిందని పాఠశాల హెడ్మాస్టర్ పేర్కొన్నారు. అనంతరం వారు మాట్లాడుతూ జాతీయ సబ్ జూనియర్ జూడో పోటీలలో ఆంధ్రప్రదేశ్ క్రీడాకారునికి రజతపతకం సిల్వర్ హైదరాబాదులో 16వ తేదీ నుంచి జరుగుతున్న జాతీయ సబ్ జూనియర్ జూడో ఛాంపియన్షిప్లో చిగిచెర్ల ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న 9వ తరగతి విద్యార్థి 45 కేజీల విభాగంలో రెండవ స్థానంలో నిలవడం హర్షించదగ్గ విషయమని వారు తెలిపారు.మణిపూర్ రాష్ట్రానికి స్వర్ణ పథకం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి రజత పతకం మధ్యప్రదేశ్ గుజరాత్ రాష్ట్రాలకు కాంశ్య పథకం సాధించడం జరిగిందని తెలిపారు. జాతీయ సబ్ జూనియర్ జూడో పోటీలలో ఆంధ్రప్రదేశ్ క్రీడాకారునికి 10 సంవత్సరాల తర్వాత వెండి పతకం సాధించడం విశేషమని వారు అభినందించారు.

# రాజ్యాంగ రక్షణకు ధర్మవరం న్యాయవాదుల ఐక్య సంకల్పం

**- గుంటూరు మహాసభకు ఘన మద్దతు**



ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ : రాజ్యాంగ పరిరక్షణకు ఈ నెల 22వ తేదీన గుంటూరులో కాన్స్టిట్యూషన్ డే జరుగుతున్న సందర్భంగా ధర్మవరం కోర్టు ఆవరణంలో దానికి సంబంధించిన పోస్టర్లు న్యాయవాదులు విడుదల చేశారు. భారత రాజ్యాంగ పరిరక్షణకు, న్యాయ వ్యవస్థ బలోపేతానికి, ప్రజాస్వామ్య విలువల నిలబెట్టడానికి ధర్మవరం న్యాయవాదులు ఐక్యంగా సంకల్పం ప్రకటించారు. ఇండియన్ లీగల్ ప్రొఫెషనల్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నవంబర్ 22న గుంటూరులో జరగబోయే రాజ్యాంగ దినోత్సవ మహాసభకు ధర్మవరం తరపున ఘన మద్దతు తెలిపారు. ఈ మహాసభకు రాష్ట్రవ్యాప్తంగా భారీ స్పందన లభిస్తోందని న్యాయవాదులు తెలిపారు. ఆంధ్రప్రదేశ్ న్యాయశాఖ మంత్రి , ప్రముఖ న్యాయమూర్తులు, న్యాయ నిపుణులు, సీనియర్ అడ్వకేట్లు వివిధ జిల్లాల మేధావులు ఈ సభలో పాల్గొనబోతున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు ప్రసాద్, నరసింహామూర్తి, భాస్కర్, పెద్దన్న, బాబా, అశోక్, రంగా నాయుడు, విశ్వనాధ్, శివ బాబు, ధర్మవరం బహుజన సమాజ్ పార్టీ ఇన్చార్జ్ సాకే వినయ్ కుమార్, పార్టీ కార్యదర్శి సాకే హరికుమార్ తదితర న్యాయవాదులు పాల్గొన్నారు.

## అలరించిన నృత్య ప్రదర్శన



ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ : చిత్తూరు జిల్లాలోని తిరుపతిలో గల తిరుచానూరు శ్రీ పద్మావతి అమ్మవారి కార్తీక బ్రహ్మోత్సవాల కార్యక్రమంలో భాగంగా మాడవీధులలో హంస వాహనం ముందు శ్రీ సత్యసాయి జిల్లా ధర్మవరం పట్టణానికి చెందినటువంటి మానస నృత్య కళాకేంద్రం వారి శిష్య బృందం ప్రదర్శించిన నృత్యం అందరినీ ఆకట్టుకుంది. మొత్తం 25 మంది నృత్య కళాకారులచే ఈ నృత్య ప్రదర్శనలు నిర్వహించారు. అనంతరం గురువు ఆర్ మానస మాట్లాడుతూ ఇటువంటి కార్యక్రమానికి మాకు అవకాశం కల్పించడం అదృష్టదాయకంగా, పూర్వజన్మ సుకృతంగా తాము భావిస్తున్నామని తెలిపారు.

## అన్నదాతను ఆదుకోవడానికి

**అన్నదాత సుఖీభవ.. పీఎం కిసాన్ పథకం**



**చిలమత్తూరు, మేజర్ న్యూస్ :** రైతుల సంక్షేమానికి, అభివృద్ధికి కూటమి ప్రభుత్వం కృషి చేస్తోందని, హిందూపురం ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ ఆదేశాల మేరకు బుధవారం అన్నదాత సుఖీభవ పీఎం కిసాన్ కింద రైతుల ఖాతాల్లో నగదు జమ చేయడం జరిగిందని ఎమ్మెల్యే వ్యక్తిగత సహాయకులు శ్రీనివా సరావు, వీరయ్య, బాలాజీలు తెలిపారు. చిలమత్తూరు మండల కేంద్రంలో ఎమ్మెల్యే వ్యక్తిగత సహాయకులు సమావేశం నిర్వహించారు. కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న సూపర్ సిక్స్ వాగ్దానాలు ఇప్పటికే అమలు చేయడం జరిగిందని, రైతులకు రెండో విడతగా అన్నదాత సుఖీభవ,పిఎం కిసాన్ నిధులు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు జమ చేయడం జరిగిందని, రైతుల తరపున ముఖ్యమంత్రి కి కృతజ్ఞతలు తెలియజేస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు, రైతులు పాల్గొన్నారు .

## రైతు సంక్షేమానికి ప్రభుత్వం పెద్దపీట



**తాడిపత్రి, మేజర్ న్యూస్:** రైతు సంక్షేమానికి ప్రభుత్వం పెద్దపీట వేస్తున్నట్లు ఎమ్మెల్యే జేసీ అస్మిత్ రెడ్డి పేర్కొన్నారు. పట్టణంలోని వ్యవసాయ కార్యాలయం నందు అన్నదాత సుఖీభవ, పిఎం కిసాన్ పథకం ప్రారంభోత్సవ కార్యక్రమం బుధవారం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే జేసీ అస్మిత్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ..రాష్ట్ర ప్రభుత్వం అన్నదాత సుఖీభవ, కేంద్ర ప్రభుత్వం పిఎం కిషన్ పథకాల తో అర్హులైన ప్రతి రైతుకు రూ.7వేలు బుధవారం జమ కానుందని తెలిపారు. అలాగే మొదటి విడత 7వేలు జమ పూర్తి అవడం జరిగింది అన్నారు.రెండో విడత తాడిపత్రి నియోజకవర్గ పరిధిలో ఉన్న పెద్దపప్పూరు, యాడికి, పెద్దవడుగూరు మండలాల్లో ఉన్న 59206 మంది రైతులకు రూ. 20.92 కోట్లు అకౌంట్ లోకి జమ అవుతుందని తెలిపారు. మిగిలిన 6వేలు వచ్చే మార్చిలోపు జమ అవుతుందని అన్నారు. అదేవిధంగా మొక్కజొన్న, పత్తి కొనుగోలు కేంద్రాలను అతి త్వరలో ప్రారంభిస్తామని తెలిపారు. అలాగే చాగల్ నుండి బ్రాహ్మణపల్లి మీదుగా పెన్నా నదిలో వాటర్ కెనాల్ ప్రాజెక్టు ఏర్పాటు చేయడం జరుగుతుందని అన్నారు. దీనివల్ల ఎంతోమంది రైతులకు లబ్ధి చేకూరుతుందని తెలిపారు. అనంతరం రైతులు అధికారులతో కలిసి ఎమ్మెల్యే జేసీ చెక్కును ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఏడీఏ రవి, మండల వ్యవసాయ అధికారులు ఆంజనేయులు, మహితా కిరణ్, మహబూబ్ బాషా మరియు రైతులు పాల్గొన్నారు.

## గొట్లూరులో కూటమినేతలకు ఘనస్వాగతం

**- ఆజాద్, రఫీ ఆధ్వర్యంలో భారీ గజమాలతో సత్కారం**
**ముఖ్య అతిథులుగా హాజరైన మంత్రి సత్య కుమార్, ఎంపీ పార్థ, పరిటాల శ్రీరామ్, చిలకం**



**ధర్మవరం రూరల్ మేజర్ న్యూస్:** మండలంలోని గొట్లూరు గ్రామంలో కూటమినేతలకు గురువారం ఘన స్వాగతం లభించింది. అన్నదాత సుఖీభవ – పీఎం కిసాన్ నిధులు విడుదల రైతులకు పంపిణీ చేయడంలో భాగంగా గొట్లూరు గ్రామంలో సమావేశం నిర్వహించారు. సమావేశానికి రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మాత్యులు సత్య కుమార్ యాదవ్, హిందూపురం పార్లమెంటు సభ్యులు పార్థసారథి, ధర్మవరం టిడిపి నియోజకవర్గ ఇన్చార్జి పరిటాల శ్రీరామ్, జనసేన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిలక మధుసూదన్ రెడ్డి హాజరయ్యారు. గ్రామానికి మార్కెట్ యార్డ్ డైరెక్టర్ ఆజాద్ బాబు, మైనార్టీ నాయకులు రఫీ తదితరులు ఆధ్వర్యంలో భారీ గజమాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో మహాకూటమి నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున హాజరయ్యారు.

## రైతుల సంక్షేమం కోసం పనిచేసే
# ఏకైక ప్రభుత్వం కూటమి ప్రభుత్వం

**- అన్నదాత సుఖీభవ, పీఎం కిసాన్ రెండవ విడత నిధుల విడుదల.**

**- ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి.**



గుడిబండ, రూరల్ న్యూస్: మండల పరిధిలోని దేవరాట్టి గ్రామంలో బుధవారం ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి రైతులతో కలిసి అన్నదాత సుఖీభవ – పిఎం కిసాన్ రెండవ విడత విడుదల కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు మాట్లాడుతూ, రాష్ట్రంలో ఏ ప్రభుత్వము చేయనంత అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు కూటమి ప్రభుత్వం చేస్తుందన్నారు. ఎన్నికల హామీలో భాగంగా ఎన్నికల హామీలన్నింటిని నెరవేర్చి అన్నదాత సుఖీభవ పిఎం కిసాన్ రెండవ విడత డబ్బులను రైతన్నల ఖాతాలో కూటమి ప్రభుత్వం జమ చేయడం జరిగిందన్నారు.. దేశంలో రైతుల పట్ల ఏ ప్రభుత్వము తీసుకోనంత ముందు చూపు వరదలు వచ్చినప్పుడు రైతులను ఆదుకోవడం వంటి కార్యక్రమాలు ఒక్క ఆంధ్ర రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం తీసుకుంధన్నారు. తడిసిన ధాన్యాలను వెంటనే కొనుగోలు చేయడం పత్తి రైతులకు 24 గంటల్లో వాళ్ళ ఖాతాలోకి డబ్బులు జమ చేయడం అదేవిధంగా వరదల వల్ల నష్టపోయిన రైతులను ఆదుకోవడం జరిగిందన్నారు. కరువు ప్రాంతమైన రాయలసీమ ప్రాంతంలో హంద్రీనీవా సృజల స్రవంతి ద్వారా కృష్ణ జలాలను చెరువులకు నింపి వ్యవసాయ రైతులను ఆదుకోవడం జరుగుతుందన్నారు. నియోజకవర్గంలోని వక్క రైతులను ఆదుకోవడం కోసం అమరాపురం లో వక్క మార్కెట్ ఏర్పాటు, ప్రాసెసింగ్ యూనిట్ ఏర్పాటు పై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుతో చర్చించడం జరిగిందన్నారు. మడకశిర నియోజకవర్గంలో ఉన్న రైతులందరూ భూ సమస్యల మీద పెనుగొండ ఆర్డీఓ కార్యాలయానికి వెళ్లకుండా మడకశిరకు ఆర్డిఓ కార్యాలయాన్ని త్వరలో ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. గతంలో ఇక్కడి నుంచి మంత్రులుగా పనిచేసిన మడకశిరకు ఆర్డిఓ కార్యాలయాన్ని తేలేకపోయారన్నారు. హంద్రీ నీవా జలాలు చరిత్రలో ఎన్నడు లేనివిధంగా అమరాపురం చెరువుకు నీళ్లు అందిస్తామన్నారు.. తాగు నీటి సమస్య అత్యధిక ఉన్న మడకశిర నియోజకవర్గంలో హంద్రీనీవా జలాల ద్వారా భూగర్భ జలాలు పెరుగుతాయని తద్వారా రైతులకు మేలు జరుగుతుందన్నారు.. గత వైసిపి ప్రభుత్వం జగన్మోహన్ రెడ్డి రైతుల పట్ల చిత్తశుద్ధి లేదని చిత్తశుద్ధి ఉంటే హంద్రీనీవా కాలువలో పూడికతీత కంపచెట్లు తొలగించడం వంటి కార్యక్రమాలు ఒక్కచోట కూడా చేయకుండా నిరుపయోగంగా వదిలేయడం జరిగిందన్నారు. వారు సక్రమంగా పనిచేసే ఉంటే ఇప్పుడు సమయానికి కాలువ ద్వారా అన్ని చెరువులకు నీరు నింపే కార్యక్రమం చేపట్టే వాళ్ళమన్నారు . కేవలం కలెక్షన్ల పైనే వైకాపా నాయకులు పడ్డారే తప్ప అభివృద్ధి కార్యక్రమాల వైపు చూడలేకపోయారని ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు, మాజీ ఎమ్మెల్సీ గుండుబాల తిప్పేస్వామి తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాస్ మూర్తి, రాష్ట్ర వక్కలిగ కార్పొరేషన్ చైర్మన్ లక్ష్మీనారాయణ, వ్యవసాయ శాఖ అధికారులు, అన్ని మండల కన్వీనర్లు, సింగల్ విండో అధ్యక్షులు, మార్కెట్ యార్డ్ చైర్మన్, అన్ని అనుబంధ సంఘాల నాయకులు, క్లస్టర్ ఇన్చార్జులు, ప్రధాన కార్యదర్శులు, నాయకులు,, రైతులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## పాప ఆచూకీ పై ఫిర్యాదు : సిడిపిఓ రాధిక



నంబులపూలకుంట, మేజర్ న్యూస్ : మండల కేంద్రంలోని కేంద్రంలోని చిన్న పాప ఆచూకీ పై బుధవారం కదిరి సిడిపిఓ రాధిక చిన్నపిల్లల సంరక్షణ విభాగం అధికారి నాగ లక్ష్మి బుధవారం పోలీస్ స్టేషన్లో ఫిర్యా దు చేశారు. ఈ సందర్భంగా వారు విలేకరుల సమావేశం లో మాట్లాడుతూ గత నెల 18వ తేదీన పాపాగ్ని నది పరి వాహక ప్రాంతంలో ముళ్ళకంపలో ఆ పాప తల్లిదండ్రులు వదిలేసి వెళ్లినట్లు తమ దృష్టికి సమాచారం అందడంతో ఆ పాపలు అనంతపురం చైల్డ్ కార్యాలయానికి తరలించామని తెలిపారు తరువాత నాలుగు రోజుల తరువాత ఆ పాప తల్లిదండ్రులు ఐసిడిఎస్ అధికారుల ద్వారా అప్పగిం చామని తెలిపారు. ఆ పాపను ఈనెల ఈనెల 18వ తేదీ నుండి కనబడుటలేదని స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. ఏఎస్ఐ కిషోర్ రెడ్డి కేసు నమోదు చేసు కుని దర్యాప్తు చేస్తు న్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో బాలలసంరక్షణ విభాగం అధికారి నాగలక్ష్మి కదిరి సిడిపీఓ రాధిక, సూపర్వైజర్ నరస మ్మ, పంచాయతీ కార్యదర్శి రమేష్ నాయుడు, మహిళా పోలీస్ షేక్ పర్దాన్, చంద్రకళ,తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి పోటీలకు మండల విద్యార్థిని ఎంపిక



ముదిగుబ్బ, మేజర్ న్యూస్ : రాప్తాడు నందు స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ వారు నిర్వహిం చిన జిల్లా స్థాయి క్రీడా పోటీలలో మండల పరిధిలోని కొడవండ్ల పల్లి ఉన్నత పాఠశాలకు చెందిన 9 వ తరగతి చదివే ప్రవల్లిక అండర్ 17 ఖోఖో నందు అత్యంత ప్రతిభ కనబరిచి రాష్ట్రస్తాయికి ఎంపి కైంది. ఈ సందర్బంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు డాక్టర్ రాశినేని రామానా యుడు, వ్యాయమ ఉపాధ్యాయులు శాంతలింగం, ఉపాధ్యాయ బృందం క్రీడాకారిణిని అభినందించారు. ఈనెల 23వతేదీ నుండి విజయనగరంలో నిర్వహించే రాష్ట్ర స్థాయి పోటీల్లో ప్రతిభ కనబరచి విజయంసాధించాలని కోరారు.



## విద్యార్థినీ, విద్యార్థులకు నాసా కిట్లు పంపిణీ

హిందూపురం టౌన్, మేజర్ న్యూస్ : హిందూపురం పట్టణంలో బెంగళూరు రోడ్డు నందు ఉన్న శ్రీ చైతన్య పాఠశాల నందు 17మంది విద్యార్థులు నాసా కాంటెస్ట్ ప్రోగ్రాంకు ఎంపికైనారు. ఈ సందర్భంగా చైతన్య పాఠశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మునిసిపల్ చైర్ పర్సన్ డిఈ రమేష్ కుమార్ హాజరయ్యారు. ఈ సందర్భంగా మునిసిపల్ చైర్ పర్సన్ మాట్లాడుతూ భవిష్యత్తులో వైజ్ఞానిక మరియు శాస్త్ర విభాగములో నైపుణ్యాన్ని పెంపొందించుకోవాలని ఉన్నత స్థానానికి చేరుకోవాలని కొనియాడారు. చైతన్య పాఠశాల నందు 17మంది విద్యార్థులు నాసా కాంటెస్ట్ ప్రోగ్రాంకు ఎంపికైనందుకు విద్యార్థిని విద్యార్థులకు అభినందనలు తెలియజేశారు. అనంతరం ఎంపికైన విద్యార్థులకు నాసాకిట్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ జీ శ్రీనివాసులు, ఏఓ ప్రభాకర్ రెడ్డి, డీన్ నాగరాజు, నాసా ఇన్చార్జ్ శ్రీనివాసరెడ్డి, జోనల్ కోఆర్డినేటర్ తిరుమలేశ్వర రెడ్డి, పాఠశాల ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు మరియు విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు

## అన్నదాత సుఖీభవ-పిఎం కిసాన్ నిధుల విడుదల

**మండల వ్యవసాయ అధికారి మంజునాథ్**



అమరాపురం మేజర్ న్యూస్ : ప్రభుత్వం సూపర్ సిక్స్ లో భాగంగా అన్నదాత సుఖీభవ పీఎం కిసాన్ రెండవ విడత ను విడుదల చేయడం జరిగిందని మండల వ్యవసాయ అధికారి మంజునాథ్ ఓ ప్రకటనలో తెలిపారు. ఆయన మాట్లాడుతూ అమరాపురం మండలానికి పీఎం కిసాన్ కి సంబంధించి 8373 మంది రైతులకు గాను ఒక కోటి 67 లక్షలు అలాగే అన్నదాత సుఖీభవ కు సంబంధించి 9250 మంది రైతులకు గాను నాలుగు కోట్ల 63 లక్షల రూపాయలు మొత్తం కలిపి 6 కోట్ల 30 లక్షలు మంజూరు చేయడం జరిగిందన్నారు. అలానే అందులో భాగంగా ఈరోజు ప్రతి రైతు కూడా రూ. 7,000 పడడం జరుగుతుంది అన్నదాత సుఖీభవకు సంబంధించి రూ. 5000 పిఎం కిసాన్ కు సంబంధించి రూ2000 మొత్తం రూ. 7000 రూపాయలు రైతుల ఖాతాలకు జమాయితాయని మండల వ్యవసాయ అధికారి మంజునాథ్ తెలియజేశారు.

## రాప్తాడులో ఎస్ జి ఎఫ్ ఖోఖో రాష్ట్ర స్థాయికి పోటీలకు సునీల్ ఎంపిక



ముదిగుబ్బ, మేజర్ న్యూస్: రాప్తాడు మండలంలో నిన్న ఘనంగా నిర్వ హించిన ఎస్ జి ఎఫ్ అండర్–17 బాలుర ఖో ఖో జట్టు ఎంపికల్లో మండలంలోని పి వీఎస్ పాఠశాల ప్రతిభావంతుడైన విద్యార్థి సునీల్ రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక కావడం స్థానికంగా ఆనందాన్ని కలిగిం చింది. తీవ్రమైన పోటీ మధ్య మెరుగైన ఆటతీరు ప్రదర్శిస్తూ సునీల్ రాష్ట్రస్థాయి జాబితాలోస్థానం సంపాదించాడు. ఈ సందర్భంగా పాఠశాల చైర్మన్ నాయుడు మాట్లాడు తూ, "సునీల్ క్రీడల్లో నూ, చదువులోనూ క్రమశిక్షణతో ముందు కు సాగుతూ ఇతరు లకు ఆదర్శంగా నిలుస్తున్నాడు. రాష్ట్ర స్థాయి పోటీల్లోనూ మరింత ప్రతిభ చూపుతాడనే నమ్మకం ఉంది" అని అభినందించారు. అలాగే ప్రిన్సిపాల్ మనీషా , హెడ్మాస్టర్ శోభ, పి ఈటి జ్యోతి యాదవ్, పాఠశాల ఉపాధ్యాయుల బృందం విద్యార్థి సునీల్‌ను అభినందించారు. భవిష్యత్తులో జాతీయ స్థాయికి ఎదగాలని ఆకాంక్ష వ్యక్తం చేశారు. స్థానిక గ్రామస్తులు, తల్లి దండ్రులు హర్షం వ్యక్తం చేశారు.

# అటెండర్ 2 మీడియేటర్

▸▸ మొదటి పేజీ తరువాయి

**కాల్ లిస్ట్ నిండా డీలర్ల నంబర్లే.. :** కార్యాలయ విధులు నిర్వర్తించాల్సిన వచ్చిరు ఉద్యోగి కాల్ లిస్ట్ నిండా డీలర్ల నంబర్లు ఉండడమే ఆయనపై ఉన్న ఆరోపణలకు మరింత బలాన్ని చేకూరుస్తోంది. ఆయన కాల్ లిస్ట్ ట్రేస్ అవుట్ చేస్తే అసలు బండారం బయటపడుతుందని కార్యాలయ వర్గాలే అంటుండడం గమనార్హం.

**తానొచ్చి నాలుగు నెలలు మాత్రమే అవుతోంది.. సోనియా, సిటిఓ**

తాను వచ్చి నాలుగు నెలలు మాత్రమే అవుతోంది. 6 గంటల తర్వాత ఆయన ఎక్కడికి వెళ్తున్నారు అన్న విషయం మాకు సంబంధం లేదు. పర్సనల్ గా నేను అతనితో ఎలాంటి పనులు చేయించలేదు. మిగిలిన విషయాలు గురించి ఆరా తీస్తాం.

## పుట్టపర్తి అభివృద్ధికి ప్రత్యేక నిధులు కేటాయించినందుకు కృతజ్ఞతలు..

**ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కు పుట్టపర్తి ప్రజల తరపున అభినందనలు**

**జనసేన పుట్టపర్తి నియోజకవర్గ సమన్వయకర్త, రాష్ట్ర ఇరిగేషన్ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ పత్తి చంద్రశేఖర్**



అనంతపురం మేజర్ న్యూస్ ప్రతినిధి : ప్రపంచ ఆధ్యాత్మిక కేంద్రమైన పుట్టపర్తి అభివృద్ధికి నిధులు కేటాయించడం పట్ల ఈ నియోజకవర్గ ప్రజలు రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కు అభినందనలు తెలుపుతున్నారని.. ఈ సందర్భంగా ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు జనసేన పుట్టపర్తి నియోజకవర్గ సమన్వయకర్త, ఇరిగేషన్ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ పత్తి చంద్రశేఖర్ అన్నారు. పుట్టపర్తి నియోజకవర్గంలో త్వరలో జరిగే అభివృద్ధి కార్యక్రమాల ప్రారంభోత్సవానికి విచ్చేయాలని.. పత్తి చంద్రశేఖర్, స్థానిక ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి, మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డితో పాటు పవన్ కళ్యాణ్ ను కలిసి విజ్ఞప్తి చేశారు.

## సర్పంచ్ ఆధ్వర్యంలో మెగా ఉచిత వైద్య శిబిరం

గాండ్లపెంట, మేజర్ న్యూస్: మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల దగ్గర ఎస్. ఆర్ బిల్డింగ్ ప్రధాన రహదారి నందు గాండ్లపెంట సర్పంచ్ రహమతుల్లా కురుమామిడి సర్పంచ్ సిఎన్ఎ సుధాకర్ ఆధ్వర్యంలో మెగా ఉచిత వైద్య శిబిరం గురువారం (నేడు) ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తిరుపతి రమాదేవి మల్టీ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ వారిచే వైద్య శిబిరం ఏర్పాటు వైద్య పరీక్షలు నిర్వ హించి అవసరమగు రక్త పరీక్షలు, స్కానింగ్ లు,ఉచితంగా మందులు అందించడం జరుగుతుందని, అదే విధంగా అవసరమైతే అత్యధిక పద్ధతి ద్వారా కోత ,కొట్టులేకుండా లేజర్, లాపరోస్కోపీ పద్ధతిలో ఉచితంగా ఆపరేషన్ చేయబడతాయని, వైద్య శిబిరానికి వచ్చే వారు ఆధార్ కార్డు ఆరోగ్యశ్రీ కార్డు ఫోన్ నెంబర్ తీసుకొని రావాలని ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 3 గంటల వరకు వైద్య శిబిరం నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు.

## ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ను కలిసిన భవాని రవికుమార్



అనంతపురం మేజర్ న్యూస్ ప్రతినిధి : భగవాన్ శ్రీ సత్య సాయి బాబా శతజయంతి వేడుకల్లో పాల్గొనేందుకు పుట్టపర్తికి విచ్చేసిన రాష్ట్ర ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ను జనసేన రాష్ట్ర కార్యనిర్వాహక ప్రధాన కార్యదర్శి, స్వచ్ఛ ఆంధ్ర మిషన్ డైరెక్టర్ భవాని రవికుమార్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఉమ్మడి అనంతపురం జిల్లాలో స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాల గురించి భవాని వివరించారు.

# అరటి వ్యాపారులు, ఎగుమతి దారులతో కలెక్టర్ సమావేశం..

**అనంతపురం కలెక్టరేట్ మేజర్ న్యూస్..** అనంతపురం కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్‌లో బుధవారం జిల్లాలోని అరటి వ్యాపారస్తులు, ఎగుమతి దారులు, ఉద్యాన శాఖ అధికారులు, మార్కెటింగ్ శాఖ జిల్లా గ్రామీణ అభివృద్ధి శాఖ అధికారులతో ధర నియంత్రణపై జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ సమావేశం నిర్వహించారు.జిల్లాలో 38,984 ఎకరాలలో అరటి సాగులో ఉండగా, ఇందులో 19,570 ఎకరాలు మొదటి పంట, 14,789 ఎకరాలు రెండో పంట మరియు 4,625 ఎకరాలు మూడవ పంట ఉన్నదన్నారు. ఇందులో మూడో పంట పూర్తిగాను, రెండవ పంటలో 80 శాతం కోత పూర్తి అయినదని, మొదటి పంట డిసెంబర్ నెల నుండి కోతకు సిద్ధమగుచుండగా, ఎగుమతులు కూడా జరుగును. జిల్లాలో అరటి రెండవ పంట నాణ్యత లేకపోవడం వలన మరియు మహారాష్ట్రలో నాణ్యమైన పంట అధికంగా లభ్యమవ్వడం వలన అరటి రేట్లు కిలోకు 2 నుండి 3 రూపాయలకు పడిపోయినది. రిటైల్ ధరలు మాత్రం కిలోకు 25 రూపాయలపైనే ఉన్నదని జిల్లా కలెక్టర్ తెలియజేశారు. వ్యాపారులకు అరటి కిలోకు 6 రూపాయలకు తగ్గకుండా రైతుల నుండి కొనుగోలు చేయవలసిందిగా జిల్లా కలెక్టర్ సూచించారు. ఎగుమతి దారులు ఇతర దేశాల మార్కెట్ కు కిలో 8 రూపాయలకి తగ్గకుండా కొనుగోలు చేయవలసిందిగా సూచించారు. లేనిపక్షంలో జిల్లాలో వేల సంఖ్యలో ఉన్న మహిళా సంఘాల ద్వారా రైతుల నుండి అరటి పంట కొనుగోలు చేసి ప్రజలకు ఇంటి దగ్గరకే సరఫరా ద్వారా అమ్మకాలు చేపట్టేందుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని, దీని మూలంగా వ్యాపారులకు నష్టం కలుగుతుందని తెలియజేశారు. జిల్లాలో అరటిపంట నాణ్యత పెంచడం ద్వారా ఎగుమతులు మొదలు పెరిగే అవకాశం ఉందని తెలిపారు. నాణ్యత పెంచేందుకు ఫ్రూట్ కేర్ పద్ధతిని ఉద్యాన శాఖ రాయితీని వినియోగించుకోవాలన్నారు. మహారాష్ట్ర అరటి ధర కు సమానంగా మన రైతులకు కూడా రవాణా సౌకర్యం రైలు ద్వారా కల్పించుటకు రాయితీ ఇవ్వాల్సినదిగా ఎగుమతి దారులు కోరారు. అరటి నాణ్యత పెంచుటకు రైతులు క్షేత్రస్థాయి సిబ్బందికి ఎగుమతి దారుల కంపెనీల ద్వారా శిక్షణ ఇవ్వవలసిందిగా జిల్లా ఉద్యాన అధికారికి సూచించారు.



జనం కోసమే
నేటి దినపత్రిక
సూర్య
మీ అభిప్రాయాలే మా కథనాలు,
నేటి దినపత్రిక సూర్యకు పాఠకులే మార్గ దర్శకులు.
ప్రచురితమయ్యే ప్రతి కథనం, రోజువారి వార్తలపై
మీ అభిప్రాయాలను మా దృష్టికి తీసుకువస్తే
మరింత శ్రద్ధగా మీ అందరి ఆదరణ పొందేలా కృషి
చేస్తామని ముకుళిత హస్తాలతో వేడుకుంటున్నాం..
మరింత సమాచారం అందించాల్సిన
వారు ఎప్పుడైనా మీ అభిప్రాయాలను క్లుప్తంగా
తెలియజేయాలని, ఎల్లవేళలా అందుబాటులో
ఉంటామని తెలియజేస్తున్నాం.
ఉమ్మడి అనంతపురం జిల్లాల
బ్యూరో అండ్ బ్రాంచ్ మేనేజర్
ఎన్. లక్ష్మీనారాయణ
ఫోన్ నెంబర్ : 63011 07116

### యువత వ్యవసాయం వైపు

# అడుగులు వేయాలి

**ధర్మవరం నియోజకవర్గంలో 39వేల మంది రైతులకు రూ.26.50 కోట్ల లబ్ధి**
**త్వరలోనే హెచ్చెల్సీ-హంద్రీనీవాను అనుసంధానం చేస్తాం**
**అన్నదాత సుఖీభవ నిధుల విడుదల కార్యక్రమంలో ఎంపీ పార్థసారథి మంత్రి సత్య కుమార్ యాదవ్ వెల్లడి**




**ధర్మవరం రూరల్ మేజర్ న్యూస్** అన్నదాత సుఖీభవ, పీఎం కిసాన్ 2వవిడత చెక్కుల పంపిణీ చేస్తున్నామని రాష్ట్ర కుటుంబ ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్, ఎంపీ పార్థసారథి, తెదేపా ఇంచార్జ్ పరిటాల శ్రీరామ్ పేర్కొన్నారు. బుధవారం మండల పరిధిలోని గొట్లూరు గ్రామంలో అన్నదాత సుఖీభవ, పిఎం కిసాన్ రెండో విడత నిధులు పంపిణీ కార్యక్రమంలో మంత్రి సత్య కుమార్, హిందూపురం ఎంపీ పార్థసారథి, తెలుగుదేశం పార్టీ ఇన్చార్జి పరిటాల శ్రీరామ్,జనసేన ఇన్ ఛార్జి చిలకం మధుసూదన్ రెడ్డి, రైతులు, అధికారులు, కూటమి పార్టీ నాయకులు పాల్గొన్నారు. కూటమి ప్రభుత్వం ప్రజా ప్రతినిధులను, నాయకులను గజమాలతో సత్కరి ంచారు. అన్నదాత సుఖీభవ మెగా చెక్కును రైతులకు అంద జేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... గత ప్రభుత్వంలో అన్ని వర్గాల వారు ఎంతో ఇబ్బంది పడ్డారని.. అలాంటి కష్టాల నుంచి సూపర్ సిక్స్ అనే ఒక బలమైన అస్త్రాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబు తీసు కొచ్చారన్నారు. దీనిపై ప్రజలు కూడా నమ్మి కనీవినీ ఎరుగని రీతిలో మనకు విజయాన్నందించారన్నారు. యువత వ్యవ సాయం వైపు మొగ్గు చూపాలని శ్రీరామ్ పిలుపునిచ్చారు. మంత్రి సత్య కుమార్ సహకారంతో ధర్మవరం నియోజకవర్గంలో చాలా ప్రాం తాలకు సాగునీరు అందుతోందన్నారు. ప్రస్తుతం హెచ్చెల్సీ నీరు తాడిమర్రి, బత్తలపల్లి, ధర్మవరం రూరల్ మండలాలకు అందడం లేదన్నారు. మంత్రి సత్య కుమార్, రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత సహకారంతో హంద్రీనీవా, హెచ్ఎల్సీ కాలువలు అనుసంధానం చేసి చెరువుల నింపాలన్నారు. ఎంపీ నిధులతో రజకులకు దోబీ ఘాట్ నిర్మాణం చేస్తామని ఎంపీ హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి రాము నాయక్,వ్యవసాయ సంచాలకులు లక్ష్మానాయక్, వ్యవసాయ అధికారి ముస్తఫా, మాజీ జెడ్పి చైర్మన్ ఓబిరెడ్డి, ఏపీ సీడ్స్ డైరెక్టర్ కాటమయ్య, మార్కెట్ యార్డ్ చైర్మన్ అరుణ శ్రీ, సింగల్ విండో అధ్యక్షులు మేకల రామాంజనేయులు, నియోజకవర్గ క్లస్టర్ ఇంచార్జ్ మహేష్ చౌదరి, బిజెపి నాయకుడు చంద్ర, మార్కెట్ యార్డ్ డైరెక్టరలు రాఘవ రెడ్డి, ఆజాద్, కూటమి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# సమస్యల పరిష్కారానికి కృషి

**ఎమ్మెల్యే అస్మిత్ రెడ్డి**



**పెద్దవడుగూరు మేజర్ న్యూస్ :** గ్రామీణ ప్రాంతాల్లో నెలకొన్న సమస్యలపై వాటి పరిష్కారం కోసం ప్రత్యేక ప్రణాళికను సిద్ధం చేసి కృషి చేస్తామని ఎమ్మెల్యే జేసీ అస్మిత్ రెడ్డి పేర్కొన్నారు. మండలంలోని దిమ్మగుడి గ్రామంలో బుధవారం గ్రామసభను ఏర్పాటు చేసి గ్రామ సభలో ప్రజలు తెలిపిన పలు సమస్యలను తెలుసుకున్నారు. తాగునీరు డ్రైనేజీ గృహ నిర్మాణం వంటి సమస్యలు ఆయన దృష్టికి రాగా వాటిని తక్షణమే పరిష్కరించేలా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. అనంతరం ఆయన పెద్దవడుగూరు లోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నూతనంగా నిర్మించిన భవనాన్ని పరిశీలించారు. భవనాన్ని త్వరితగతిన ప్రారంభించేలా చర్యలు తీసుకుంటామని ఆయన ఆసుపత్రి సిబ్బందికి సూచించారు. వచ్చే వారంలో ఆసుపత్రి భవనాన్ని ప్రారంభించి ప్రజలకు సౌకర్యం ఉండేలా చూస్తామన్నారు. కార్యక్రమంలో తెదేపా నాయకులు కేశవరెడ్డి బాలిరెడ్డి కొండూరు కేశవరెడ్డి మండల కన్వీనర్ నాగేశ్వర్ రెడ్డి రాజు హరినాథ్ రెడ్డి ఆసుపత్రి డాక్టర్ సునీత సిహెచ్ఓ వెంకటలక్ష్మి దేవి సూపర్వైజర్ శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు

# రూ. 37 కోట్ల 60 లక్షలు రైతులు ఖాతాల్లో జమ

**-ఎమ్మెల్యే శ్రావణిశ్రీ**



**బుక్కరాయసముద్రం మేజర్ న్యూస్** :పీఎం కిసాన్ 21వ విడత,అన్నదాత సుఖీభవ 2వ విడత నిధులు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, నారా చంద్రబాబు నాయుడు కోయంబత్తూరు, కమలాపురం, కడప నిధుల విడుదల ప్రత్యేక్ష ప్రసారాన్ని అనంతపురము జిల్లా రైతులకు కృషి విజ్ఞాన కేంద్రం రెడ్డిపల్లి నుంచి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో శింగనమల శాసన సభ్యురాలు బండారు శ్రావణి శ్రీ రైతుల ఖాతాల్లోకి కేంద్ర ప్రభుత్వం నుంచి రూ. 2000 , రాష్ట్ర ప్రభుత్వం నుంచి రూ. 5000 లు కలిపి మొత్తం రూ. 7000లు జమకానున్నాయనీ, తెలియచేశారు. శింగనమల రైతుల ఖాతాల్లోకి 37 కోట్ల 60 లక్షలు రూపాయలు జమ కానున్నాయని తెలియజేశారు. డా.ఎస్ ఎన్ మల్లీశ్వరి సాధినేని, ప్రధాన శాస్త్రవేత్త కృషి విజ్ఞాన కేంద్రం రెడ్డిపల్లి ఉమ్మడి అనంతపురం జిల్లా వ్యాప్తంగా 54.06 లక్షలమంది రైతులకు అన్నదాత సుఖీభవ నుంచి 270.34 కోట్ల రూపాయలు మరియు పిఎం కిసాన్ నుంచి 97.34 కోట్ల రూపాయలు, మొత్తం 367.68 కోట్ల రూపాయలు మరియు అనంతపురం జిల్లాలో 2.76 లక్షల మంది రైతులకు , అన్నదాత సుఖిభవ నుంచి 137.82 కోట్ల రూపాయలు, పిఎం కిసాన్ నుంచి 51.10 కోట్ల రూపాయలు, మొత్తం 188.92 కోట్ల రూపాయలు, శ్రీసత్యసాయి జిల్లాలో 2.65 లక్షల మంది రైతులకు, అన్నదాత సుఖిభవ నుంచి 132.52 కోట్ల రూపాయలు రైతుల ఖాతాల్లో జమైందన్నారు.ఈ కార్యక్రమంలో ఎంపీపీ సునీత, జిల్లా టిడిపి అధికార ప్రతినిధి పర్వతమైన శ్రీధర్ బాబు, శాస్త్రవేత్తల బృందం, రైతులు పాల్గొన్నారు.

# సిప్యాప్ మాస్కుల అందజేత

**అత్యవసర వైద్య విభాగంలో రోగులకు అందించాలని కోరిన దాత**



అనంతపురం, మేజర్ న్యూస్, నగరంలోని ప్రభుత్వ సర్వజన ఆసుపత్రికి అనుబంధంగా కొనసాగుతున్న సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రికి సి ప్యాప్ మాస్కులను బుధవారం అందించారు. ఈ సందర్భంగా కేఎంఎల్ఎన్ ప్రసాద్ జ్ఞాపకార్థం ఆయన కుమారుడు హరిత్ 50 వేల విలువచేసే 50 సిప్యాప్ మాస్కులను అందించారు. అత్యవసర సమయంలో రోగులకు ఆక్సిజన్ పడిపోయినప్పుడు ఉపయోగించేందుకు వీటిని అందించినట్లు ఆయన వెల్లడించారు. ఈ సందర్భంగా కార్డియాలజీ విభాగానికి 10, నెఫ్రాలజీ కి 10, న్యూరో సర్జరీకి 10, మాస్కులను అందించినట్లు వెల్లడించారు. ఈ సందర్భంగా ఆయనను ప్రత్యేకంగా అభినందించారు. వాటిని సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి డిప్యూటీ సూపరింటెండెంట్ డాక్టర్ బెనిడిక్టా కు అందించారు. ఈ కార్యక్రమంలో ఆలంబన జనార్ధన్, దేవా, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# నారా లోకేష్‌ను కలిసిన రాష్ట్ర అధికార ప్రతినిధి విజయ్ చౌదరి



ధర్మవరం రూరల్ మేజర్ న్యూస్ రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ను రాష్ట్ర అధికార ప్రతినిధి విజయ్ చౌదరి బుధవారం పుట్ట పర్తి లో ధర్మవరం టిడిపి ఇన్చార్జ్ పరిటాల శ్రీరామ్ తో పాటు కలిసారు. ఈ సందర్భంగా నారా లోకేష్ మాట్లాడుతూ త్వరలో జరగనున్న స్థానిక సంస్థలు ఎన్నికలు లో పార్టీ గెలుపు పై కృషి చేయాలని అన్నారు.ప్రభుత్వ పథకాలను ప్రజలకు తెలియజేసేలా ప్రయత్నం చేయాలని అన్నారు.

# గ్రంథాలయ వారోత్సవాలు.. బహుమతి ప్రదానం



**తాడిమర్రి,మేజర్ న్యూస్ :** 58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలను పురస్కరించుకుని, తాడిమర్రి శాఖా గ్రంథాలయం నందు బుధవారం బహుమతి ప్రదాన మహిళా దినోత్సవ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. గ్రంథాలయాధికారి శీనా నాయక్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా తాడిమర్రి మండల విద్య శాఖాధికారి కృష్ణ మోహన్ , జెడ్.పి.హెచ్. పాఠశాల ప్రధానోపాధ్యాయులు అరుణ విచ్చేసారు. ముఖ్య అతిథులు మొదటగా, దివంగత ప్రధాని ఇందిరా గాంధీ జయంతి సందర్భంగా ఆమె చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. వక్తలు తమ ప్రసంగాలలో గ్రంథాలయాల యొక్క ప్రాముఖ్యతను నొక్కి చెప్పారు. వారు మాట్లాడుతూ, ప్రతి ఒక్కరూ గ్రంథాలయాలను సద్వినియోగం చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు.ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు విద్యార్థులను గ్రంథాలయం వైపు మళ్లించి, అక్కడ లభించే వివిధ రకాల పుస్తకాలపై అవగాహన కల్పించాలని కోరారు. పుస్తక పఠనంపై విద్యార్థులు శ్రద్ధ తీసుకునేలా కృషి చేయవలసిందిగా తెలియజేశారు. గ్రంథాలయం ఆధ్వర్యంలో నిర్వహించే ఇలాంటి కార్యక్రమాలను ప్రశంసిస్తూ, విద్యార్థులలో ఆసక్తిని పెంచే మరిన్ని కార్యక్రమాలను నిర్వహించాలని సూచించారు. ప్రతి విద్యార్థి గ్రంథాలయానికి వచ్చి విజ్ఞానాన్ని పెంపొందించుకోవాలని, వారికి నచ్చిన ఎన్నో పుస్తకాలు గ్రంథాలయంలో అందుబాటులో ఉన్నాయని, వాటిని ప్రతి ఒక్కరు ఉపయోగించుకోవాలని విజ్ఞప్తి చేశారు.ఈ వారోత్సవాలలో భాగంగా నిర్వహించిన వివిధ పోటీలలో అత్యున్నత ప్రతిభ కనబరిచి గెలుపొందిన విద్యార్థినీ విద్యార్థులకు ముఖ్యఅతిథుల చేతుల మీదుగా బహుమతులను ప్రదానం చేశారు. గ్రంథాలయాధికారి శీనా నాయక్ మాట్లాడుతూ, 58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలను విజయవంతంగా నిర్వహించేందుకు సహకరించిన ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులకు, వివిధ పోటీలలో పాల్గొన్న విద్యార్థులందరికీ ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో విద్యార్థినీ విద్యార్థులు, పాఠశాల ఉపాధ్యాయులు, గ్రంథాలయ పాఠకులు , మండల ప్రజలు పాల్గొన్నారు.

# కార్మికులకు బకాయి వేతనాలు.. వెంటనే చెల్లించాలి

**- రూరల్ పంచాయతీ కార్యాలయం ఎదుట సిఐటియు ఆధ్వర్యంలో ధర్నా**




**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ :** గ్రామపంచాయతీ పారిశుద్ధ్య కార్మికులకు .. పెండింగ్ బకాయి వేతనాలను వెంటనే చెల్లించాలని అనంతపురం రూరల్ గ్రామపంచాయతీ కార్యాలయం ఎదుట సిఐటియు ఆధ్వర్యంలో దాదాపు 40 మంది కార్మికులు బుధవారం ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ పంచాయతీ యూనియన్ జిల్లా గౌరవ అధ్యక్షుడు గోపాల్, జిల్లా ప్రధాన కార్యదర్శి శివప్రసాద్, సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు రామాంజనేయులు మాట్లాడుతూ అనంతపురం రూరల్ గ్రామపంచాయతీలో, పారిశు ద్ధ్య%శీ%, వీధి దీపాలు, మంచినీరు, అనేక రకాల పనులు చేస్తూ పంచాయతీ అభివృద్ధికి, కృషి చేస్తున్న కార్మికులకు గత రెండు నెలలుగా వేతనాలు లేక, తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.అనేక రోజులుగా అధికారుల చుట్టూ తిరిగి, వినతి పత్రాలు సమర్పించిన.. ఆందోళనలు నిర్వహించిన.. వేతనాలు మాత్రం ఇవ్వడం లేదన్నారు. గత్యంతరం లేని పరిస్థితులలో నేటినుండి విధులు బహిష్కరించి కార్మికులు నిరవధిక సమ్మె దిగారని,రెండు నెలలుగా వేతనాలు లేకపోతే కార్మికులు ఏం తిని గడుపుతారని మండిపడ్డారు. జీతాలు ఇవ్వడానికి పంచాయతీలో ఆదాయం లేదని, ఎల్ ఆర్ ఎస్ కారణంగా పంచాయతీ ఆదాయం రావడంలేదని, అధికారులు చెబుతున్నారని, దీనికి కార్మికులు ఏ రకంగా బాధ్యత వహిస్తారని, పూర్తి బాధ్యత అధికారులదే అన్నారు.. కార్మికులు చేస్తున్న ఆందోళన దగ్గరికి వచ్చిన పంచాయతీ కార్యదర్శి.శ్రీధర్ బాబు, కార్మికుల దగ్గర నుండే ఫోన్ ద్వారా సర్పంచ్తో మాట్లాడి, రేపటి రోజున ఒక జీతం కార్మికుల అకౌంట్లో వేస్తామని, ఈనెల ఆఖరిలోపు పెండింగ్ ఉన్న జీతం ఇవ్వడానికి ప్రయత్నం చేస్తామని, మాట మీద నమ్మకం ఉంచి ఆందోళన విరమించాలని కార్మికులకు, నాయకులకు తెలిపారు. స్పందించిన కార్మికులు నాయకులు కార్యదర్శి పై నమ్మకంతో, ఆందోళన విరమించి, ఈ నెల ఆఖరి వరకు చూస్తామని లేదంటే తిరిగి ఆందోళన కొనసాగిస్తామని తెలియజేశారు.. ఈ కార్యక్రమంలో ఆది, మల్లికార్జున, నాగరాజు, రామంజి, ప్రభుదాసమ్మ,పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి ఎస్ జి ఎఫ్ బేస్బాల్ పోటీలకు ఎంపికైన ఆదర్శ పాఠశాల విద్యార్థి



రాప్తాడు మేజర్ న్యూస్ :రాష్ట్రస్థాయి అండర్ 14 ఎస్ జి ఎఫ్ బేస్బాల్ పోటీలకు మండల పరిధిలోని ఆదర్శ పాఠశాలలో ఎనిమిదవ తరగతి చదువుతున్న హర్షవర్ధన్ ఎంపిక ౕయ్యాడని ప్రిన్సిపల్ అంజలీదేవి, పిడి మల్లికార్జున తెలిపారు . ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బుధవారం స్థానిక ఆర్డర్ స్టేడియంలో జరిగిన జిల్లా స్థాయి బేస్ బాల్ పోటీల్లో హర్షవర్ధన్ అత్యంత ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక అయ్యాడని ఈనెల 29 నుండి 31వ తేదీ వరకు చిత్తూరు జిల్లాలో జరిగే రాష్ట్రస్థాయి పోటీల్లో హర్షవర్ధన్ పాల్గొంటారని రాష్ట్రస్థాయి పోటీల్లో కూడా అత్యంత ప్రతిభ కనబరిచి జాతీయస్థాయి పోటీలకు ఎంపీ కావాలని విద్యార్థిని పాఠశాల సిబ్బంది అభినందించారు
.

## వైసిపి నాయకుడు అబ్దుల్ రెహమాన్‌ను పరామర్శించిన మాజీ ఎంపీ తలారి రంగయ్య

కళ్యాణదుర్గం టౌన్ మేజర్ న్యూస్ :-అనారోగ్యంతో చికిత్స పొంది ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్న గోళ్ళ గ్రామానికి చెందిన వైసిపి మైనార్టీ నాయకుడు అబ్దుల్ రెహమాన్ ను మాజీ ఎంపీ కళ్యాణదుర్గం వైసీపీ సమన్వయకర్త తలారి రంగయ్య పరామర్శించారు ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్న రంగయ్య.. పలు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ గోళ్ళ సూరి, వైసీపీ సీనియర్ నాయకుడు గోళ్ళ మోహన్ రెడ్డి, బ్రహ్మసముద్రం మండల కన్వీనర్ పాలబద్ల చంద్రశేఖర్ రెడ్డి స్థానిక నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## కావాల్సింది గూగుల్ కాదు. గిరిజన విద్యార్థులకు గుక్కెడు నీళ్లు

**జీవీహెచ్పిఎస్ రాష్ట్ర అధ్యక్షులు బుక్క రాంప్రసాద్ నాయక్**



కదిరి టౌన్, మేజర్ న్యూస్: ప్రభుత్వ మెడికల్ కళాశాలలను పిపిపి పేరు తో కార్పొరేట్, ప్రైవేట్ వ్యక్తులకు అప్పగించే విధానాన్ని విరమించు కోవాలని, కార్పొరేట్ విద్యాసంస్థలలో ఫీజుల దోపిడి అరికట్టాలి, ప్రభుత్వ సంక్షేమ హాస్ట ల్స్ లో మౌలిక వసతులు కల్పించాలనిజీవీహెచ్పిఎస్ రాష్ట్ర అధ్యక్షులు బుక్క రాంప్రసాద్ నాయక్ డిమాండ్ చేశారు.ఈ సందర్భంగా రాంప్రసాద్ నాయక్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్రానికి గూగుల్ తీసుకువ చ్చామని గొప్పలు చెబుతున్నారని, మారుమూల ప్రాంత మైన పార్వతీపురంలో విద్యార్థులకు నీళ్లు లేక చనిపోతా ఉన్నప్పటికీ నేటికీ రాష్ట్ర విద్యా శాఖ మంత్రి రాష్ట్ర అధికారులు కానీ అటువైపు కన్నెత్తి చూడలేదని మండి పడ్డారు. రాష్ట్ర వ్యాప్తం గా ప్రభుత్వ మెడికల్ కళాశాలలో పిపిపి పేరుతో ప్రైవేట్ , కార్పొరేట్ వ్యక్తులకు అప్పజెప్పే ఆలోచనను ఉపసంహ రించుకోవాలని డిమాండ్ చేశారు.

## రైతు బాంధవుడు మన చంద్రబాబు నాయుడు .. బిల్లే ముత్యాలప్ప



రామగిరి మేజర్ న్యూస్: టిడిపి ప్రభుత్వం రైతుల ప్రభుత్వం అని , రైతుల శ్రేయోభివృద్ధి కోసం అను నిత్యం కృషి చేస్తూ ఉంటు ందని రామగిరి మండలం సొసైటీ బ్యాంక్ చైర్ పర్సన్ బిల్లే ముత్యాలప్ప పేర్కొ న్నారు. బుధవారం ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం రైతులకు పిఎం కిసాన్ -అన్నదాత సుఖీ భవాపథకం ద్వారా రైతులబ్యాంకుల ఖాతాలలోకి డబ్బులు జమ చేసింది. ఈ సందర్భంగా రామగిరి మండలం ఎంసీ పల్లి పంచాయతీ గరిమేకలపల్లి గ్రామం నందు ఆంధ్ర ప్రదేశ్ ముఖ్యమంత్రివర్యులు చంద్రబాబు నాయుడు చిత్రపటానికి పాలాభిషేకాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు, రైతులు థాంక్యూ సీఎం సార్ అంటూ నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో పంచాయతీలోని తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు..

## క్రీడల వలన మానసికంగా దృఢంగా ఉంటారు...

**ప్రధానోపాధ్యాయులు అరవింద్,-రాష్ట్రస్థాయి బాస్కెట్ బాల్ పోటీలకు పేరూరు జిల్లా పరిషత్ పాఠశాల విద్యార్థులు ఎంపిక...**



రామగిరి మేజర్ న్యూస్: క్రీడల వలన విద్యార్థులు శారీరకంగాను మానసి కంగా దృఢంగా ఉంటారని పేరూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానో పాధ్యాయులు అరవింద్ పేర్కొన్నారు. ఇటీవల నిర్వ హించిన అండర్ 17 అండర్ 19 విభాగాలలో బాస్కెట్బాల్ పోటీలలో పేరూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయికి ఎంపికయ్యారు అని పాఠశాల పిడి జి వారధి పి నరేష్ తెలిపారు. ఈ సందర్భంగా రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైన ప్రజ్వల శ్రావ్య వాణిశ్రీ జోష్ణ యశస్విని కల్పన విద్యార్థులను బుధవారం ఉపాధ్యాయులు రవికుమార్, అభినందించారు.పీడి వారధి, పి నరేష్ మాట్లాడుతూ ఈ నెల 21,22,23 తేదీలలో నూజివీడు, విజయవాడ , మదనపల్లిలో రాష్ట్రస్థాయిలో బాస్కెట్బాల్ పోటీలు నిర్వహించబడతాయని, ఆ పోటీలలో మా విద్యార్థులు మంచి ప్రతిభ కనబరిచి మన పాఠశాలకు, జిల్లాకు మంచి పేరును తీసుకురావాలని వారు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ,విద్యార్థులు పాల్గొన్నారు.

## అన్నదాత సుఖీభవ రైతుల ఖాతాల్లో జమ..

**మండల వ్యవసాయ శాఖ అధికారి కవిత**

రామగిరి మేజర్ న్యూస్: రైతుల ఖాతాల్లో అన్నదాత సుఖీభవ పిఎమ్ కిసాన్ కింద ప్రతి రైతుకు అక్షరాల 7వేల రూపాయలు వారి ఖాతాలో జమ అయ్యింది అని రామగిరి మండల వ్యవసాయ శాఖ అధికారి కవిత పేర్కొన్నారు. బుధవారం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ రామగిరి మండల వ్యాప్తంగా 7831 మంది రైతులకు ఈ పథకాల ద్వారా డబ్బులు జమ అయ్యాయి అని, మొత్తము 5,48,17,000 రూపాయలు మంజూరు అయ్యాయని వ్యవసాయ శాఖ అధికారి కవిత తెలిపారు.

## కెహెచ్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలను ఎన్ సి సి గ్రూపు కమాండర్ సందర్శన



**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** పట్టణంలోని కెహెచ్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు కల్నల్ అలోక్ త్రిపాఠి, గ్రూప్ కమాండర్, ఎన్ సి సి గ్రూప్ కర్నూల్, కల్నల్ మానీష్ సుబ్బా ఆఫీసర్ కమాండింగ్ 6(ఏ) బి ఎన్. ఎన్ సి సి, అనంతపురం, కల్నల్ ఎల్. డి. రోడ్రిజ్ 6(ఏ) గర్ల్స్ బి ఎన్ అనంతపురం, ఇతర ఎన్. సి. సి. సిబ్బంది కళాశాలను సందర్శించారు. కళాశాల ప్రిన్సిపాల్ డా కె ప్రభాకర్ రెడ్డి ఆధ్వర్యంలో విద్యార్థుల తో సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా కల్నల్ అలోక్ త్రిపాఠి విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ ఎన్ సి సి ప్రాధాన్యత ను వివరించి, చేయాల్సిన ఆవశ్యకతను వివరించారు. భవిష్యత్తులో చేరడం వల్ల ఉండే ఉపయోగాలను తెలిపారు. జీవితంలో అత్యున్నత స్థానానికి చేరుటలో ఎన్ సి సి కీలక పాత్ర పోషిస్తుందని ఎన్.సి.సి క్యాడెట్లకు అభివందనలు తెలిపారు. ఈ కార్యక్రమం ఎన్.సి.సి.ఎ.ఎన్.ఓ. లెఫ్టినెంట్ యస్. పావని, పర్యవేక్షణలో జరిగింది. ఈ కార్యక్రమంలో ఎస్ పావని, ఎస్ చిట్టెమ్మ, ఎ కిరణ్ కుమార్, డా ఎస్ షమీఉల్లా, డా బి గోపాల్ నాయక్, యం భువనేశ్వరి, యం పుష్పావతి, బి ఆనంద్, జీ మీనా, జీ ధనుంజయ తదితర అధ్యాపక, అధ్యాపకేతర బృందం పాల్గొన్నారు.

# మన వారసత్వంను కాపాడవలసిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉంది..

**జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్..**



అనంతపురం కలెక్టరేట్ మేజర్ న్యూస్..తరతరాలుగా మన పూర్వీకుల నుండి వస్తున్న సంస్కృతి, సంప్రదాయాలు మరియు మన వారసత్వంను కాపాడవలసిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ పిలుపునిచ్చారు. బుధవారం ప్రపంచ వారసత్వ వారోత్సవాలు -2025లో భాగంగా హెరిటేజ్ వాక్ ను నగరంలోని జిల్లా కలెక్టర్ కార్యాలయం నుంచి జిల్లా కలెక్టర్ పచ్చ జెండా ఊపి ప్రారంభించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ హెరిటేజ్ వాక్ మార్గంలో వారసత్వ నడక మార్గములోని కలెక్టరేట్, విక్టోరియా హాస్పిటల్, ఆర్ట్స్ కాలేజ్, జైల్, టవర్ క్లాక్, పీస్ మెమోరియల్ హాల్ మరియు పద్మశ్రీ కల్లూరు సుబ్బారావు జిల్లా పురావస్తు ప్రదర్శన శాల మార్గాన్ని సందర్శించడం అభినందనీయమన్నారు. వృత్తి, ఉద్యోగ పని ఒత్తిడి నుండి శారీరకంగాను మరియు మానసికంగాను ఉపశమనం పొందేందుకు, ఆరోగ్యవంతమైన జీవితం గడపాలంటే మన నిత్య జీవితము కోసం తగిన సమయం కేటాయించాలని పేర్కొన్నారు. అనంతపురము నగర మధ్య భాగాన ఉన్న పాత జైల్ 1882 సంవత్సరంలో ప్రారంభం కాగా, ఇది బ్రిటీష్ కాలపు కారాగార నిర్మాణ శైలికి ప్రతిబింబంగానూ, భారత స్వతంత్ర్య పోరాట కాలంలో రాయలసీమ స్వతంత్ర్య నిర్బంధ కేంద్రంగా ప్రాచుర్యం పొందిన ఈ జైల్ మన దేశ స్వాతంత్ర్య%శీ% వచ్చిన అనంతరం కొన్ని సంవత్సరాల తరువాత మూసివేయబడింది. అయితే హీనమైన స్థితిలో ఉన్న ఈ కట్టడమును 143 సంవత్సరాల తరువాత జిల్లా కలెక్టర్ వారు ప్రజల సందర్శన కొరకు పునరుద్ధరించారు. నగరపాలక సంస్థ కమిషనర్ బాలస్వామి మరియు డిస్కవరీ స్వచ్ఛంద సంస్థ భాగస్వామ్యంతో ఈ జైల్ ను తీర్చిదిద్దారు. ఈ హెరిటేజ్ వాక్ లో భాగంగా వివిధ చారిత్రక కట్టడాల గురించి ప్రముఖ చరిత్రకారుడు డాక్టర్ రమేష్ నారాయణ విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర పురావస్తు %ఠ% ప్రదర్శనల శాలల శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ యం.స్వామి నాయక్, జిల్లా పర్యాటక శాఖాధికారి జయకుమార్ బాబు, డీఈఓ ప్రసాద్ బాబు, డిప్యూటీ మున్సిపల్ కమీషనర్ డి.పావని, డీఆర్డీఏ పిడి శైలజ, డిస్కవరీ స్వచ్ఛంద సంస్థ అనిల్ కుమార్, ఇంటాక్ కన్వీనర్ రామకుమార్ మరియు సభ్యులు, అధ్యాపకులు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రత్యేక నిధులు కేటాయించినందుకు ధన్యవాదాలు..



**పుట్టపర్తి. మేజర్ న్యూస్: –** పుట్టపర్తి నియోజకవర్గ అభివృద్ధికి సాస్కీ పథకం నుంచి రూ.35 కోట్ల నిధులు మంజూరు చేసామని హామీ ఇచ్చినందుకు రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కు శాసన సభ్యురాలు పల్లె సింధూర, మాజీ మంత్రి పల్లె రఘునాథ రెడ్డి ధన్యవాదాలు తెలిపారు. రహదారి పనుల ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథిగా హాజరు కావాలని ఆహ్వానించారు. శ్రీ సత్యసాయి బాబా శత జయంతి ఉత్సవాల్లో పాల్గొనేందుకు వచ్చిన పవన్ కళ్యాణ్ తో బుధవారం మధ్యాహ్నం ఇరువురు నేతలు మర్యాదపూర్వకంగా భేటీ అయ్యారు. శ్రీ సత్యసాయి జిల్లా పరిధిలోని అమడుగూరు, బుక్కపట్నం, కొత్త చెరువు, నల్లమడ, ఓబుల దేవర చెరువు తదితర ప్రాంతాల నుంచి పుట్టపర్తికి చేరే రహదారుల అభివృద్ధికి నిధులు కేటాయించడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు. శ్రీ సత్యసాయి బాబా శత జయంతి ఉత్సవాల సందర్భంగా నియోజకవర్గం పరిధిలో 19 రోడ్లు, 72 కిలోమీటర్ల మేర నిర్మించేందుకు పవన్ కళ్యాణ్ ప్రత్యేకంగా నిధులు మంజూరు కు హామీ ఇచ్చినందుకు పుట్టపర్తి నియోజకవర్గ ప్రజల తరపున ఎమ్మెల్యే పల్లె సింధూర , మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు.

# మహిళలు, కార్మికుల హక్కుల పోరాటాలలో శకుంతలమ్మది చురుకైన పాత్ర

**ప్రథమ వర్ధంతిలో సిపిఐ జిల్లా కార్యదర్శి పి. నారాయణస్వామి**



అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ : జిల్లాలో మహిళలకు అన్యాయం జరిగింది అంటే స్వర్గీయ శకుంతమ్మ తిరుగుబాటు ఉద్యమ చేపట్టే దని సిపిఐ జిల్లా కార్యదర్శి పి. నారాయణస్వామి పేర్కొన్నారు. బుధవారం ఏఐటియుసి జిల్లా అధ్యక్షులు శ్రీశైలం రాజేష్ గౌడ్ అధ్యక్షతన సిపిఐ ఆఫీసులో శకుంతమ్మ ప్రథమ వర్ధంతి జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై నారాయణస్వామి శకుంతమ్మ చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులర్పించి ఆయన మాట్లాడుతూ శకుంతమ్మ ప్రజా పోరాట యోధులని ..కమ్యూనిస్టు పార్టీ సిద్ధాంతానికి కట్టుబడ్డారని తుదిశ్వాస వరకు మహిళా హక్కుల కోసం,కార్మికుల న్యాయమైన హక్కుల కోసం పోరాడిందన్నారు. శకుంతమ్మ నిక్కచ్చిగా మాట్లాడే వారిలో ఒకరనీ, సిపిఐలోనే కాదు ప్రజా సంఘాల్లో పని చేయడానికి ముందు కొచ్చేవారని చివరి దశలో ఏఐటియుసి జిల్లా గౌరవాధ్యక్షులుగా బాధ్యతలు నిర్వహించారు. శకుంతమ్మ పోరాట పటిమ గలవారిని నారాయణస్వామి కొనియాడారు. సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి జె.రాజారెడ్డి మాట్లాడుతూ శకుంతమ్మ సిపిఐ నాయకుడికి అర్ధాంగిగా రాక మునుపు ఉద్యమం పట్ల, రాజకీయ పార్టీల పట్ల ఎటువంటి అవగాహన లేని వారని భర్త అడుగు జాడలో కమ్యూనిస్టు పార్టీ పోరాట బాట పట్టారని శకుంతమ్మ నీతి, నిజాయితీ, నిబద్ధత గలవారిని ఈ తరానికి ఆదర్శంగా నిలుస్తుందని రాజారెడ్డి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మహిళా సమాఖ్య జిల్లా ప్రధాన కార్యదర్శి ఎ.పద్మావతి, సిపిఐ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బి. కేశవరెడ్డి, జిల్లా కార్యవర్గ సభ్యులు సి.లింగమయ్య, బి.రమణయ్య, చిరంజీవి, పార్వతీ ప్రసాద్, నగర సహాయ కార్యదర్శి వి.కృష్ణుడు,ఏఐవైఎఫ్ నాయకులు ధనుంజయ, మహిళా సమాఖ్య నాయకురాళ్లు చంద్రకళ, లక్ష్మీనరసమ్మ, ఏఐఎస్ఎఫ్ నగర నాయకులు మంజునాథ్, ఉమామహేశ్, సాయి ,అరవింద్, రాకేష్ తదితరులు ఉన్నారు.

## అయ్యప్ప, శివ మాలధారణ స్వాములకు అన్నదానం



బుక్కరాయసముద్రం మేజర్ న్యూస్ : మండల కేంద్రంలోని నూతనంగా వెలసిన హరహర అయ్యప్ప దేవాలయంలో అయ్యప్ప శివ స్వాముల మాల ధారణ స్వాములకు బుధవారం నుండి జనవరి ఒకటో తారీకు 2026 వరకు జనవరి ఒకటో తారీకు 2026 వరకు అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. బుధవారం ప్రారంభమైన అన్నదాన కార్యక్రమం ప్రత్యేక పూజలతో మొదలై, ఆలయ ప్రాంగణం మాలధారణ స్వాములతో కిటకిటలాడింది. మొక్కుబడులు తీర్చుకోవలసిన భక్తులు ఎవరైనా అన్నదాన కార్యక్రమానికి ముందస్తుగానే పేరు నమోదు చేసుకొని అన్నదాన కార్యక్రమానికి దాతలు సహకరించవలసిందిగా ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు.

## ఝాన్సీలక్ష్మీబాయి వేషధారణలో అలరించిన చిన్నారి తనూశ్రీ



పామిడి, రూరల్ మేజర్ న్యూస్: మండలంలోని కాళాపురం గ్రామం అంగన్వాడీ కేంద్రంలో ఝాన్సీ లక్ష్మీబాయి 197వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జోగి నాగరాజు, జోగి వీణ దంపతుల కుమార్తె తనూశ్రీ ఝాన్సీ లక్ష్మీబాయి వేషధారణ ఎంతగానో అలరించింది. . అలాగే పోలీసు స్టేషన్ వద్ద ఝాన్సీ లక్ష్మీబాయి విగ్రహానికి బీజేపీ నాయకులు విద్యార్థులతో కలిసి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షులు అంజినాయక్, పట్టణ ప్రధాన కార్యదర్శి కుమార్, నాయకులు పత్ర శ్రీనివాసులు పాల్గొన్నారు

# ప్రధానమంత్రి మోడీ.. పవన్ కళ్యాణ్‌కు స్వాగతం పలికిన జనసేన నగర అధ్యక్షులు బాబురావు



అనంతపురం మేజర్ న్యూస్ ప్రతినిధి భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ, రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ భగవాన్ శ్రీ సత్యసాయిబాబా శతజయంతి వేడుకలలో పాల్గొనేందుకు పుట్టపర్తికి విచ్చేసిన విషయం విధితమే. ఈ సందర్భంగా పుట్టపర్తి విమానాశ్రయంలో జనసేన అనంతపురం నగర అధ్యక్షులు పొదిలి బాబురావు భారత ప్రధాని నరేంద్ర మోడీ, రాష్ట్ర ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ లను మర్యాదపూర్వకంగా కలిసి స్వాగతం పలికారు.

# 23న గిరిజన ప్రజా సంక్షేమ సంఘం ఆవిర్భావ సభను జయప్రదం చేయండి



అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ : గిరిజన ప్రజా సంక్షేమ సంఘం (జిపిఎస్ఎస్) ఆవిర్భావ దినోత్సవాన్ని ఈనెల 23 నగరంలోని పాత ఊరిలో ఉన్న గిరిజన భవన్ లో నిర్వహిస్తున్నట్లు ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షులు మల్లికార్జున నాయక్ పేర్కొన్నారు. బుధవారం నగరంలోని రోడ్ల భవనాల అతిథి గృహంలో గిరిజన సమస్యలు, డిమాండ్లపై ముద్రించిన కరపత్రాలను నాయకులు విడుదల చేశారు. మల్లికార్జున నాయక్ మాట్లాడుతూ భారత రాజ్యాంగంలో పొందుపరిచిన హక్కులు కాలరాయకుండా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలపై ఒత్తిడి తీసుకొచ్చి గిరిజన వర్గాలను చైతన్యవంతులుగా చేసి గిరిజన హక్కులు కాపాడే విధంగా, ఈ సభ నిర్వహిస్తామని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమానికి గిరిజన సంఘ నాయకులు, గిరిజన కుల పెద్దలు, విద్యార్థులు, ఉద్యోగస్తులు, యువ పారిశ్రామిక వేత్తలు మహిళలు ఇతర సామాజిక వర్గాలకు చెందిన నాయకులు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో గిరిజన ప్రజా సంక్షేమ సంఘం నాయకులు జాతీయ గౌరవాధ్యక్షులు డి. నారాయణస్వామి నాయక్, కేశవ నాయక్, జెన్నే ఓబుళపతి, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా మోక్షిత్ జన్మదిన వేడుకలు



నల్లమాడ, మేజర్ న్యూస్ : మండలంలోని దొన్ని కోట గ్రామానికి చెందిన వైయస్సార్సీపి యూత్ నాయకులు. ఎస్టీ సెల్ గ్రామ కమిటీ అధ్య క్షులు, యువ నాయ కులు సిద్ధార్థ మమ తల కుమారుడు మోక్షిత్ ఏడవ జన్మదిన వేడుకలను దొన్నికోటలో స్వగృ హం నందు తల్లిదండ్రులు కుటుంబ సభ్యుల మధ్య ఘనంగా నిర్వహించారు. కేక్ కట్ చేసి జన్మదిన వేడుకలను నిర్వహిం చారు. చిరంజీవి మోక్షిత్ ను పలువురు అక్షింతలు వేసి దీవించారు. మరిన్ని పుట్టినరోజు వేడుకలు నిర్వహించుకోవాలని ఆకాంక్షించారు. కుటుంబ సభ్యులు సిద్ధార్థ మతాలతో పాటు పెద్దలు మాజీ సర్పంచ్ ఆదినారా యణ, నాగరాజు నాయుడు, కమలాకర్ నాయుడు, అత్త అవ్వలు బుజ్జి, అలివేలమ్మ తదితరులు పాల్గొన్న వారిలో ఉన్నారు.

# రైతు సంఘం మహాసభలు విజయవంతం చేయండి

**కరపత్రాలు రిలీజ్ చేసిన రైతు సంఘం నాయకుడు దస్తగిరి**



పెద్దవడుగూరు మేజర్ న్యూస్ అనంతపురం జిల్లా గార్లదిన్నెల్లో జరుగు మహాస భలు రైతాంగం సమస్యలపై జిల్లా మహాసభలో చర్చించడం జరుగుతుంది పంటలకు గిట్టుబాటు ధర కల్పించాలని స్వామినాథన్ కమిషన్ సిఫారసుల ప్రకారం ఉత్పత్తి ఖర్చులకు అదనంగా 50 శాతం కల్పించి అన్ని పంటలకు మద్దతు ధరలు నిర్ణయించాలని రైతుల పంటలను ప్రభుత్వ సంస్థల ద్వారా కొనుగోలు చేయాలి మద్దతు ధరల గ్యారెంటీల చట్టం తేవాలి.2.. రైతులను అప్పులు ఊబి నుండి రక్షించేందుకు కేరళ తరహాలో రుణ విముక్తి చట్టం రైతుల పంట రుణాలు మాఫీ చేయాలి.3. వ్యవసాయ పంపు చెట్లు మీటర్లను బిగింపు ఆపాలి ఉచిత విద్యుత్ కొనసాగించాలి.4. ఉచిత పంటల బీమా పథకం వర్తింపజేయాలి పంట ప్రాతిపదికన బీమా పరిహారం అందించాలి ఇంటికి ఒక బండి ఊరు ఊరునా బండ్లు కట్టుకొని సమస్యలపై చర్చించి జిల్లా మహాసభలో విజయవంతం చేయాలని రైతు సంఘం మండల కమిటీ విజ్ఞప్తి చేశారు కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు దస్తగిరి శ్రీనివాసులు నారాయణస్వామి నాగభూషణ రాజా నరేష్ గొల్లరెడ్డి బాలరాజు నాగేంద్ర తదితరులు పాల్గొన్నారు



## ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవం

### కొనసాగుతున్న 58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు

వజ్రకరూర్, మేజర్ న్యూస్ : దివంగత మాజీ భారత ప్రధాని ఇందిరాగాంధీ మనదేశ మొదటి మహిళా ప్రధానిగా దేశానికి ఎనలేని సేవలందించారని గ్రంథాలయ అధికారి తలారి వన్నూరు స్వామి తెలిపారు. బుధవారం శాఖ గ్రంథాలయం కొనకొం డ్లలో గ్రంథాలయాధికారి ఆధ్వర్యంలో 58వ జాతీయ గ్రంథాలయ వారోత్స వాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఇందిరాగాంధీ జయంతి, అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా దివంగత ప్రధాని ఇందిరాగాంధీ చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు. అదేవిధంగా వీరవనితులైన ఝాన్సీ లక్ష్మీబాయి ధైర్య సాహసాలను, సరోజినీ నాయుడు దేశానికి అందించిన సేవల పట్ల విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థిని విద్యార్థులు, గ్రంథాలయ పాఠకులు పాల్గొన్నారు.

## పరిసరాలను శుభ్రంగా ఉంచుకోండి ఆరోగ్యం మీ చేతుల్లోనే - డాక్టర్ మహేంద్ర



కనేకల్లు, మేజర్ న్యూస్ : పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని మన ఆరోగ్యం కాపాడడం మన చేతిలోనే ఉందని డాక్టర్ మహేంద్ర రోగులకు సూచించారు. ప్రపంచ ఏఎమ్ఆర్ అవగాహన వారోత్సవాల్లో భాగంగా బుధవారం సామాజిక ఆరోగ్య కేంద్రం నందు వైద్యులు మహేంద్ర నిరీష ప్రజలకు వ్యాధుల ప్రబలకుండా ఉండడానికి తీసుకోవాల్సిన అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వైద్యులు మహేంద్ర మాట్లాడుతూ సూక్ష్మజీవులు ( బ్యాక్టీరియా, వైరస్ మరియు ఫంగస్) వంటి వాటి వలన వ్యాధులు వేగంగా ప్రబలడానికి కారణాలవుతాయి. కావున ప్రతి ఒక్కరు ఆరోగ్యం పట్ల తగిన జాగ్రత్తలు పాటించాలని భోజనం చేసే ముందు భోజనం చేసిన తర్వాత చేతులను శుభ్రంగా కడుకోవాలని, పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని తెలిపారు.

## అండర్ 14 రాష్ట్ర స్థాయి పోటీలకు కుందుర్పి పాఠశాల విద్యార్థి ఎంపిక



కుందుర్పి, మేజర్ న్యూస్ : రాష్ట్రస్థాయి అండర్ 14 వాలీబాల్ టీంకు కొందరికి పాఠశాల విద్యార్థి బాబా ఫక్రుద్దీన్ ఎంపికైనట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు గోపీచంద్, సీనియర్ ఉపాధ్యాయుడు కృష్ణమూర్తి తెలిపారు. జిల్లా కేంద్రంలో ప్రభుత్వ జూనియర్ కళాశాలలోజరిగిన ఆంధ్రప్రదేశ్ స్కూల్ గేమ్స్ 2025 అండర్ -14 వాలీబాల్ పోటీలలో కుందుర్పి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 9వ తరగతి విద్యార్థి బాబా ఫక్రుద్దీన్ జిల్లా స్థాయి నుండి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక అయ్యాడని, త్వరలో జరిగేరాష్ట్ర స్థాయి పోటీలలో బాబా ఫక్రుద్దీన్ ఆడుతాడని ప్రధానోపాధ్యాయులు తెలిపారు. తమ పాఠశాల విద్యార్థి రాష్ట్రస్థాయి టీంకి ఎంపిక కావడం పట్ల సంతోషాన్ని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, వ్యాయామ ఉపాధ్యాయులు వీరేష్, మంజునాథ, పాఠశాల సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.





## అన్నదాతకు అండగా కూటమి ప్రభుత్వం

### రాయదుర్గం నియోజకవర్గంలో 42,533వేల మంది రైతులకు రూ.28.97 కోట్ల లబ్ధి

### అన్నదాత సుఖీభవ, పీఎం కిసాన్ 2వ విడత చెక్కుల పంపిణీ - ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు

కనేకల్లు, మేజర్ న్యూస్ : విత్తు నుండి విక్రయం వరకు ప్రతి అడుగులోనూ చంద్రబాబు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం అన్నదాతకు అండగా నిలుస్తోందని ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు పేర్కొన్నారు. కనేకల్లు మండల కేంద్రంలో బుధవారం నిర్వహించిన అన్నదాత సుఖీభవ, పిఎం కిసాన్ రెండవ విడుదల చెక్కుల పంపిణీ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భం గా ఆయన మాట్లాడుతూ రైతుల పట్ల ఎంతో బాధ్యతగా ఈ ప్రభుత్వం వ్యవహరిస్తోందన్నారు. రైతులకు ఇబ్బందులు తలెత్తకుండా ఎప్పటికప్పుడు చర్యలు తీసుకోవడంలో చంద్రబాబు పాలన అనుభవం, పాలనదక్షత ఎంతో ఉపయోగపడుతుందన్నారు. ఉజ్వల భవిష్యత్తు దిశగా రాష్ట్రాన్ని ఆయన ముందుకు తీసుకెళ్తున్నారన్నారు. ప్రజల కోసం, వారికి ఇచ్చిన హామీలను నెరవేర్చడం కోసం నిరంతరం శ్రమిస్తున్నారు. పాలన పగ్గాలు చేపట్టిన ఒకటిన్నర ఏడాదిలో ఇచ్చిన అన్ని హామీలను నిలబెట్టుకున్న ఏకైక ప్రభుత్వం చంద్రబాబు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వమేనన్నారు. అన్నదాత సుఖీభవ కింద రైతులకు ఆర్థిక చేయూత అందిస్తూ వారిని వ్యవసాయం వైపు ప్రోత్సహిస్తూ వస్తోందన్నారు. అన్నదాత సుఖీభవ, పియం కిసాన్ రెండవ విడత కింద రాయదుర్గం నియోజకవర్గ వ్యాప్తంగా 42,533 మంది రైతులకు రూ. 28.97 కోట్లు వారి ఖాతాల్లో జమ చేయడం జరుగుతోందన్నారు. ఆర్థిక ఇబ్బందులు వెంటాడుతున్న ప్రజా సమస్యల పరిష్కారంలో దేశంలోనే ప్రథమ స్థానంలో నిలుస్తున్న ఏకైక ప్రభుత్వం తమదేనన్నారు. రిస్కు తీసుకున్నప్పుడే ఫలితం గొప్పగా ఉంటుందని పలు సందర్భాల్లో చంద్రబాబు నాయుడు నిరూపిస్తూ వస్తున్నారన్నారు. భారీ వరదలకు తుంగభద్ర ప్రాజెక్టు గేటు వరదల్లో కొట్టుకుపోయిన సందర్భంలో అందరిలో ఆందోళన నెలకొందన్నారు. అనుభవమున్న నిపుణులను పంపించి ఎంతో చాకచక్యంగా ఆయన సమస్యను సరిదిద్దారన్నారు. దేశవ్యాప్తంగా యూరియా సమస్య తలెత్తిన సందర్భంలో తనకున్న పాలన అనుభవంతో తక్కువ సమయంలోనే రాష్ట్రంలో సమస్యను చక్కదిద్దారన్నారు. ఉన్నతాధికారులు, మంత్రుల వెంట పడి రాయదుర్గం నియోజకవర్గానికి అధిక శాతం యూరియా తీసుకురావడంలో తాను కూడా సఫలీకృతమైనట్లు వెల్లడించారు. వ్యవసాయాన్నీ లాభసాటిగా మార్చేందుకు, కష్టాన్ని నమ్ముకున్న రైతులు నష్టపోకూడదన్న ఉద్దేశంతో ఆర్థిక చేయూత అందిస్తూ ప్రోత్సహిస్తూ వస్తోందన్నారు. రాయలసీమను హార్టికల్చర్ హబ్బుగా చేసే ప్రయత్నం మొగ్గ తొడుగుతోందన్నారు. పండ్ల తోటలను భారీ ఎత్తున ప్రోత్సహించి రైతులను ముందుకు నడిపించడంలో ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ పెడుతుందన్నారు. రాయదుర్గం ప్రాంతంలో ఎప్పటి నుంచో వివిధ రకాల పండ్ల తోటలు రైతులు సాగు చేస్తున్నారన్నారు. ప్రభుత్వం నుంచి మరింత సహాయ సహకారాన్ని తీసుకొని ఈ ప్రాంతాన్ని ఉద్యాన పంటలకు ప్రసిద్ధి కేంద్రంగా మార్చడానికి ప్రయత్నం చేస్తానని ఎమ్మెల్యే కాలవ హామీ ఇచ్చారు. ఈసారి డిసెంబర్ లోనే వరి విక్రయ కేంద్రాలు ఏర్పాటు చేయించి ప్రభుత్వం తరపున కనీసం మద్దతు ధరపై ధాన్యాన్ని కొనుగోలు చేయిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ ఏ.వన్నారెడ్డి, మార్కెట్ యార్డ్ చైర్మన్ హనుమంత రెడ్డి, మాజీ కన్వీనర్ లాలేప్ప, ఉప్పర కార్పొరేషన్ డైరెక్టర్ ఆనంద్,రమేష్, రైస్ మిల్ చంద్ర, ఎస్ కె మల్లికార్జున తదితరులు పాల్గొన్నారు.

## అన్నదాత సుఖీభవ 2వ విడుత నిధులు విడుదల కార్యక్రమం

### పాల్గొన్న అధికారులు, నాయకులు

### మండల వ్యాప్తంగా 8051మందికి 4.03 కోట్లు రైతులకు లబ్ధి

### అర్హత ఉన్న ప్రతి ఒక్కరికీ పథకం అందుతుందన్న నాయకులు



బెలుగుప్ప, మేజర్ న్యూస్ : అన్నదాత సుఖీభవ – పిఎం కిసాన్ రెండో విడత నిధులు విడుదల కార్యక్రమం వ్యవసాయ అధికారి పృథ్వీ సాగర్ ఆధ్వర్యంలో ముఖ్య అతిథులుగా తహసిల్దార్ అనిల్ కుమార్, ఎంపీడీవో లక్ష్మీనారాయణ, సర్పంచ్ సాలి భాయి, టిడిపి జిల్లా కార్యదర్శి మల్లికార్జున, మాజీ వైస్ఎంపీపీ తిమ్మప్ప, సర్పంచ్ రామ్మోహన్, మాజీ ఎంపిటిసి లక్ష్మీబాయి, మాజీ సింగల్ విండో అధ్యక్షులు వెంకట నాయుడు పాల్గొని పంచాయతీ కార్యాలయం ఆవరణంలో కార్యక్రమం నిర్వహించారు. అనంతరం అధికారులు నాయకులు మాట్లాడుతూ రాష్ట్ర ఆర్థిక పరిస్థితి ఇబ్బందిగా ఉన్న ముఖ్యమంత్రి చంద్రబాబు, ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ ఆధ్వర్యంలో సూపర్ సిక్స్ హామీల భాగంగా సంవత్సరానికి అన్నదాత సుఖీభవ పథకం కింద ప్రతి రైతుకు రూ. 20,000లు ఇవ్వడంలో భాగంగా రైతులకు మొదటి విడతగా 7000 రూపాయలు ఇవ్వడం జరిగిందని, బుధవారం రెండో విడతగా మండల వ్యాప్తంగా అన్నదాత సుఖీభవ కింద రూ.5000లు 8051యొక్క మంది రైతులకు, అలాగే పిఎం కిషన్ రూ.2000లు కింద 7909మంది రైతులకు 1.58 కోట్ల రూపాయలను రైతుల అకౌంటుకు జమ చేయడం జరుగుతుందన్నారు. అలాగే గత వైసిపిప్రభుత్వంలో డ్రిప్పు మాట పక్కన పెట్టిన, కూటమి ప్రభుత్వం వచ్చినంక రైతులకు డ్రిప్పులను 90 శాతంసబ్సిడీ ద్వారా అందజేశారు. మాది రైతు పక్షపాత ప్రభుత్వం అన్నారు. ప్రతి రైతుకు అన్నదాత సుఖీభవ పథకం అందుతోందన్నారు. పార్టీలు, కులాలు ఎక్కడా చూడటం లేదన్నారు. అన్నదాత సుఖీభవ పథకం ఎవరికైనా అందకపోతే అధికారుల దృష్టికి తీసుకెళ్లాలని సూచించారు. అనంతరం అధికారులు, నాయకులు రైతులకు చెక్కు పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ సిబ్బంది నాగమణి, తిమ్మన్న, టిడిపి నాయకులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.



## ఇన్ సర్వీస్ టీచర్లకు టెట్ రద్దు చేయాలి

### ఎపిటిఎఫ్ జిల్లా నేత బొమ్మయ్య

కుందుర్పి, మేజర్ న్యూస్ : రాష్ట్ర వ్యాప్తంగా ఉపాధ్యాయులకు టీచర్ ఎలిజిబిలిటీ టెస్ట్, ( ఇన్ సర్వీస్ టీచర్లకు) నిర్వహించాలని ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేయడం ప్రభుత్వంలోని ఏ ఉద్యోగులకు లేని టెస్ట్ ఉపాధ్యాయులకు నిర్వహించడం విడ్డురంగా ఉందని ఆంధ్ర ప్రదేశ్ టీచర్స్ ఫెడరేషన్ జిల్లా ఉపాధ్యక్షులు బొమ్మయ్య అన్నారు. ప్రభుత్వం వెంటనే నిర్ణయాన్ని మార్చుకొని ఇన్ సర్వీస్ టీచర్లకు టెట్ నిర్వహించే ఆలోచన విరమించుకోవాలన్నారు. ప్రభుత్వం ఉద్యోగులకు ఇచ్చిన హామీలు అమలు చేయాలని, డీఏస్సీ ఉద్యోగులకు వెంటనే జీతాలు చెల్లించాలని, పీఆర్సీ అమలుచేసి మధ్యంతర భృతి ప్రకటించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆంధ్రప్రదేశ్ టీచర్స్ ఫెడరేషన్ ఉపాధ్యాయ సంఘం నిర్మాణంలో భాగంగా మండలంలోని వివిధ పాఠశాలల సందర్శించి ఉపాధ్యాయుల సమస్యలు అడిగి తెలుసుకొన్న నాయకులు 182 మంది ఉపాధ్యాయులకు ఏపీటీఎఫ్ లో సభ్యత్వం. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు బిసి తిమ్మప్ప, రామప్ప, ఈరప్ప, రవికుమార్ మండలశాఖ అధ్యక్షులు మంజునాథ్, ప్రధాన కార్యదర్శి మైలారప్ప నాయకులు శ్రీనివాసులు, లక్ష్మన్న, సురేష్ ఉపేంద్ర, నాగరాజు, శ్రీనివాసులు, రాజా, మారుతీష్, సతీష్ తిప్పేస్వామి, దేవేంద్ర, హరిష్ తదితరులు పాల్గొన్నారు.



## ప్రైవేట్ మెడికల్ కాలేజ్‌లకు వ్యతిరేకంగా కోటి సంతకాల సేకరణ కార్యక్రమం

**కళ్యాణదుర్గం టౌన్, మేజర్ న్యూస్ :** వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ మాజీ ఎంపీ పిఎసి కమిటీ సభ్యులు కళ్యాణదుర్గం సమన్వయకర్త తలారి రంగయ్య ఆదేశాల మేరకు కళ్యాణదుర్గం మున్సిపాలిటీలో ఉదయం గంటల నుండి గాంధీ సర్కిల్ వద్ద మెడికల్ కాలేజ్ ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా కోటి సంతకాల సేకరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పట్టణ కన్వి నర్ సుదీర్, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు షేక్షవలి, బిక్కి హరి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## దేశాభివృద్ధిలో మహిళల పాత్ర కీలకం

శాఖ గ్రంథాలయం ఉరవకొండలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం



**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** మహిళలు అన్ని రంగాల్లో అభివృద్ధి చెందితేనే దేశాభివృద్ధి కి తోడ్పాటు అవుతుందని, దేశాభివృద్ధిలో మహిళల పాత్ర కీలకమని గ్రంథాలయ అధికారి వై ప్రతాప్ రెడ్డి అన్నారు. గ్రంథాలయ అధికారి వై ప్రతాప్ రెడ్డి ఆధ్వర్యంలో బుధవారం శాఖ గ్రంథాలయం ఉరవకొండలో 58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు నిర్వహించారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని ఇందిరాగాంధీ చిత్రపటానికి పుష్పాంజలి ఘటించారు. మహిళల అభ్యున్నతి గురించి విద్యార్థులకు వివరించారు. స్వాతంత్ర ఉద్యమంలో పాల్గొన్న వీరవనితలు ఝాన్సీ లక్ష్మీబాయి, సరోజినీ నాయుడు ధైర్యసహసాలు, దేశానికి అందించిన సేవలను వివరించారు. మహిళలు అన్ని రంగాలలో ముందుకు రావాలని, మహిళల అభివృద్ధి చెందితేనే దేశం ప్రగతి పథంలో ముందుకు పోతుందని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో పీ. డీ రాఘవేంద్ర, విద్యార్థిని విద్యార్థులు, గ్రంథాలయ పాఠకులు పాల్గొన్నారు.

## శ్రీ వివేకానంద పబ్లిక్ స్కూల్లో సత్యసాయి బాబా శతజయంతి వేడుకలు



**కళ్యాణదుర్గం టౌన్, మేజర్ న్యూస్ :** పట్టణంలో భట్రాజు హెల్పింగ్ హ్యాండ్స్ ఆధ్వర్యంలో సత్యసాయి బాబా శతజయంతి ఉత్సవాలను పురస్కరించుకుని శ్రీ వివేకానంద పబ్లిక్ స్కూల్, కళ్యాణదుర్గంలో చిత్రలేఖనం, వ్యాసరచన పోటీలను నిర్వహించారు. విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని తమ కళాత్మక ప్రతిభను సృజనాత్మకతను ప్రదర్శించారు. కార్యక్రమానికి భట్రాజు హెల్పింగ్ హ్యాండ్స్ అధ్యక్షులు ముంగర శ్రీనివాసరాజు, మాజీ అధ్యక్షులు భట్టు నారాయణ రాజు, సభ్యులు శ్యాంసుందర్, హరిహరనాథ్, సునీతలు విశేష సహకారం అందించారు. పోటీల్లో విజేతలకు బహుమతులు సత్యసాయి బాబా జయంతి రోజున అందజేశారు. ఈ కార్యక్రమం నిర్వహణలో పాఠశాల ఆంగ్ల ఉపాధ్యాయురాలు, టి తాసీన్ చురుకైన పాత్ర పోషించి విద్యార్థులను ఉత్తేజపరిచారు. ప్రధానోపాధ్యాయులు సి. విశ్వనాథ్, అకాడెమిక్ డైరెక్టర్ కె. నరసింహాచారి, కరస్పాండెంట్ సునీత సంగప్ప విద్యార్థులను అభినందిస్తూ, ఇటువంటి కార్యక్రమాలు పిల్లల్లో ఆత్మవిశ్వాసం మరియు సృజనాత్మకతను అభివృద్ధి చేస్తాయని పేర్కొన్నారు.





## గత వైసీపీ ప్రభుత్వం రైతులను నిర్లక్ష్యం చేసింది - చౌలం మల్లికార్జున

### రైతుల సంక్షేమమే ముఖ్య మంత్రి ధ్యేయం - మార్కెట్ యార్డ్ చైర్ పర్సన్ లక్ష్మీదేవి

### నియోజకవర్గంలో 46680మంది రైతులకు 35.05కోట్ల రూపాయలు రైతులు ఖాతాలోకి జమ

**కళ్యాణదుర్గం, మేజర్ న్యూస్ :** గత వైసిపి ప్రభుత్వం రైతులను నిర్లక్ష్యం చేసిందని టిడిపి సీనియర్ నాయకులు చౌలం మల్లికార్జున పేర్కొన్నారు. పట్టణ పరిధిలోని కృషి విజ్ఞాన వేదికలో ఎమ్మెల్యే సురేందర్ బాబు ఆదేశాల మేరకు అన్నదాత సుఖీభవ, పీఎం కిషన్ చెక్కును టిడిపి నాయకుడు విడుదల చేశారు. ఈ సందర్భంగా చౌలం మల్లికార్జున, మార్కెట్ యార్డ్ చైర్ పర్సన్ లక్ష్మీదేవి మాట్లాడుతూ రైతుల సంక్షేమమే ముఖ్య ఉద్దేశంగా రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు పని వారు అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా దాదాపుగా రైతులకు 46,85,838 మంది రైతులకు 6310కోట్ల రూపాయలను, నియోజకవర్గంలో 46680 మంది రైతులకు, 35.05 కోట్ల రూపాయలు, రాష్ట్ర ముఖ్యమంత్రి అన్నదాత సుఖీభవ పథకం కింద రైతులకు జమ చేశారన్నారు. గత వైసిపి ప్రభుత్వం రైతులకు ఎలాంటి లాభసాటి పనులు చేయకుండా, కనీసం సబ్సిడీ ఇవ్వకుండా రైతులను ఇబ్బందులకు గురి చేసి, గత ప్రభుత్వంలో రైతులు అప్పుల కుప్పలలో పేరుకుపోయారని వారు మండిపడ్డారు. గత పాలకులు వల్ల రాష్ట్రం అప్పుల పాలలో అయిందని, రైతులకు ఇచ్చిన మాట ప్రకారం ప్రతి సంవత్సరం అన్నదాత సుఖీభవ, పీఎం కిషన్ నిధులను రైతులకు అందించడంతో, నియోజకవర్గ రైతులు రాష్ట్ర ముఖ్యమంత్రి సీఎం చంద్రబాబు నాయుడుకు, ఎమ్మెల్యే సురేంద్ర బాబుకు రైతులు కృతజ్ఞతలు తెలిపే హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ అధికారులు, టిడిపి నాయకులు రైతులు తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా ఇందిరా గాంధీ జయంతి వేడుకలు



**గుంతకల్లు అర్బన్, మేజర్ న్యూస్ :** గుంతకల్లు శాఖ గ్రంథాలయం నందు జాతీయ గ్రంథాలయ వారోత్సవాలలో భాగంగా బుధవారం మహిళా దినోత్సవం మన తొలి భారత ప్రధానమంత్రి శ్రీమతి ఇందిరా గాంధీ జయంతి సందర్భంగా ఎమ్మార్వో రమాదేవి విచ్చేసి ఇందిరా గాంధీ చిత్రపటానికి పూలమాలవేసి జ్యోతిప్రజ్వలన చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో రమాదేవి మాట్లాడుతూ శ్రీమతి ఇందిరాగాంధీ భారత తొలి మహిళా ప్రధానమంత్రిగా ఎదిగి ప్రపంచంలోని మహెూన్నతమైన స్రీమూర్తి అయినారు. జయాపజయాలలో పొంగక, క్రుంగక ఆదర్శ మహిళగా నిలిచారు. స్రీ అబల కాదు సబల అని ప్రపంచ మహిళా లోకానికి చాటి చెప్పిందని తెలిపారు. స్వాతంత్రోద్యమంలో పాల్గొన్న మహిళల గురించి మరియు వారు దేశానికి చేసిన సేవలను గురించి చాలా చక్కగా వివరించారు. మహిళా సంఘ సంస్కర్తలను గుర్తుచేసుకుంటూ ప్రధానంగా శ్రీమతి ఇందిరాగాంధీ, దుర్గాభాయ్ దేశ్ ముఖ్, వీరనారి ఝాన్సీ లక్ష్మీబాయి, సావిత్రిబాయి, అనిబిసెంట్, సరోజినీ నాయుడు, విజయలక్ష్మి పండిట్ వారు చేసిన సేవలను కొనియాడారు. మహిళలు ఉన్నత చదువులు చదివి అన్ని రంగాల్లో చైతన్యవంతులు కావాలని తెలిపారు. గ్రంథాలయాన్ని సద్వినియోగపరచుకొని మీ విజ్ఞానాన్ని పెంచుకోవాలని సందేశమిచ్చారు. పుస్తకం మంచి నేస్తం అన్నారు. జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు ఈ నెల 14వ తేదీ నుండి 19వ తేదీ వరకు వివిధ పోటీలలో పాల్గొని విజయం సాధించిన విద్యార్థిని, విద్యార్థులకు 20వ తేదీన శాఖ గ్రంథాలయం గుంతకల్లు నందు ప్రముఖ అధికారులచే ప్రశంసా పత్రాలు, బహుమతులు ప్రధానం చేయబడుని గ్రంథాలయ అధికారులు సుజాత తెలిపారు. ఈ కార్యక్రమంలో రికార్డ్ అసిస్టెంట్ ఆదిలక్ష్మి, హేమలత మరియు మహిళలు మరియు ఎస్కెపి డిగ్రీ కాలేజ్ విద్యార్థిని, విద్యార్థులు గ్రంథాలయ పాఠకులు పాల్గొన్నారు. ఈ ముగింపు వారోత్సవాల్లో అందరూ పాల్గొని జయప్రదం చేయవలసిందిగా గ్రంథాలయ అధికారిని సుజాత తెలిపారు.

## సుస్థిర అభివృద్ధి లక్ష్యాలు సాధించడంపై స్వయం సహాయక సంఘాల సభ్యులకు శిక్షణ కార్యక్రమం



**బెలుగుప్ప, మేజర్ న్యూస్ :** మండలంలోని స్థానిక ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో లక్ష్మి నారాయణ ఆధ్వర్యంలో టిడిపి జిల్లా కార్యదర్శి మల్లికార్జున, ఏపిఎం సురేఖ పాల్గొని, ట్రైనర్ జయ సింహా బుధవారం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్వచ్ఛ ఆంధ్ర పైన పరిశుభ్రత పచ్చదనం పైన 19 పంచాయతీల మహిళా సంఘ సభ్యులకు 40 గ్రామాల యానిమేటర్లకు అవగాహన సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశంలో టిడిపి కన్వీనర్ మాట్లాడుతూ అన్ని గ్రామాలలో ప్రజలు పరిశు భ్రత పాటించాలని అలాగే చెట్ల పంపకాన్ని చేపట్టాలని, ప్రతి ఇంటి చుట్టు పక్కల పరిసరాలలోనూ రోడ్లలోనూ చెత్త చెదారం ఉండకూడదని ప్లాస్టిక్ వాడకాన్ని కచ్చితంగా నిషేధించాలని గ్రీన్ అంబాసిడర్లు ప్రతి గ్రామంలోనూ పని చేయాలని వారు చెత్త ను పొడి చెత్త, తడి చెత్తగా వేరు చేయాలన్నారు. అలాగే బ్లీచింగ్ పౌడర్ చెల్లె విధంగా మహిళా సంఘ సభ్యులు చర్యలు తీసుకోవాలన్నారు. గ్రామాలకు ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ నీలం రంగు పచ్చ రంగు చెత్త వేసే చెత్త బుట్టలను పంపిణీ చేయబోతున్నారని తెలిపారు. అదేవిధంగా ప్రతి సంఘ సభ్యురాలు పంచాయతీలకు సంబంధించి పరిశుభ్రత పచ్చదనం కార్యక్రమాన్ని కచ్చితంగా అమలు చేసేందుకు మహిళ సీఆర్పీలుగా వారిని ఆన్లైన్లో నమోదు చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో సీసీలు రాంప్రభూ, మంజునాథ, శివప్రసాద్, నారాయణప్ప, వివో లీడర్ లు భాగ్యమ్మ శ్రీవాణి, గ్రామ సంఘం లీడర్లు యానిమేటర్లు తదితరులు పాల్గొన్నారు.

## జనసేనపార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీ రాంతాల్లూరిని మర్యాదపూర్వకంగా కలిసిన సునీల్ కుమార్

**యాడికి, మేజర్ న్యూస్ :** జనసేన పార్టీ రాష్ట్ర కార్యాలయం పిలుపు మేరకు యాడికి మండల కన్వీనర్ సునీల్ కుమార్ బుధవారం మంగళగిరి వెళ్లడం జరిగింది. రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రామ్ తాళ్లూరి మరియు ఇతర పార్టీ పెద్దలతో నిర్వహించిన సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా తాడిపత్రి నియోజకవర్గం స్థితిగతులు మరియు సమస్యల పైన చర్చించారు పార్టీ సంస్థాగత నిర్మాణం అలాగే కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ఉన్న పరిస్థుతుల గురించి ఆరా తీయడం జరిగింది. త్వరలో జరగబోయే స్థానిక ఎన్నికల్లో ఎలా వ్యవహరించాలి అలాగే నిర్మాణాత్మకంగా ఏ విధంగా



ముందుకెళ్లాలో సూచించారు. కూటమి ప్రభుత్వంలో ఎదురవుతున్న సమస్యలను తెలుసుకొని త్వరలోనే పార్టీ అధ్యక్షులు ప్రత్యేక దృష్టి సారించి పరిష్కరిస్తారని భరోసా ఇచ్చారు. సునీల్ కుమార్ యాడికి మండల దీర్ఘకాలిక సమస్యలపై అర్జీ అందించి తగిన చర్యలు చేపట్టాలని కోరారు.

# మండలంలో 10,568 మంది రైతులకు రూ 7.23 కోట్లు మంజూరు

## సీఎం చంద్రబాబు, ఆర్థిక మంత్రి కేశవ్ చిత్రపటాలకు క్షీరాభిషేకం .

విడపనకల్ . మండలంలోని 10,568 మంది రైతు కుటుంబాలకు రూ 7.23 కోట్లు చొప్పున అన్నదాత సుఖీభవ – పీఎం కిసాన్ పథకం కింద కూటమి ప్రభుత్వం మంజూరు చేసినట్లు ఏవో హెచ్. పెన్నయ్య తెలిపారు. బుధవారం మండల కేంద్రం వ్యవసాయ గోడౌన్ ఆవరణంలో అన్నదాత సుఖీభవ – పిఎం కిసాన్ 21వ విడత నిధుల విడుదల ప్రత్యక్ష ప్రసారాన్ని ఏవో హెచ్. పెన్నయ్య ఏర్పాటు చేశారు. ప్రధాని నరేంద్ర మోడీ కోయంబత్తూర్ లో ముఖ్యమంత్రి చంద్రబాబు కమలాపురం నియోజకవర్గంలో అన్నదాత సుఖీభవ పిఎం కిసాన్ నిధుల విడుదల కార్యక్రమాన్ని రైతులతో కలిసి అధికారులు వీక్షించారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కలిపి రూ 7 000 చొప్పున రైతుల ఖాతాకు జమ చేసినట్లు మండల వ్యవసాయ అధికారి తెలిపారు. తెదేపా నాయకులు జెడ్పిటిసి హను మంతు, జనార్దన్ పల్లి సర్పంచ్ జనార్ధన , వేల్పుమడుగు సర్పంచ్ తిప్పారెడ్డి, సీనియర్ నాయకులు రామాంజనేయులు మాట్లాడుతూ నియోజకవర్గంలో



సాగునీటి సమస్య పరిష్కారానికి ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ ఎంతో కృషి చేశారని కొనియాడారు. కూటమి ప్రభుత్వం రైతులను ఆదుకోవడమే లక్ష్యంగా పనిచేస్తుందని గుర్తు చేశారు. అన్నదాత సుఖీభవ – పీఎం కిసాన్ నిధులు తమ ఖాతాలకు జమ కావడంతో రైతులు సంబరాలు చేసుకున్నారు. ఈ సందర్భం గా ముఖ్యమంత్రి చంద్రబాబు, ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ చిత్రపటాలకు క్షీరాభిషేకం నిర్వహించారు. పీఎం కిసాన్ పథకం కింద నిధులు మంజూరు చేసిన ప్రధాని నరేంద్ర మోడీకి రైతులు ధన్యవాదములు తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు చెన్నా రాయుడు, గ్రామ రైతులు, వ్యవసాయ సిబ్బంది పాల్గొన్నారు.

# బిటిపి కాలువ పనులను పరిశీలించిన అవినాష్

## కాలువ పనులు వేగవంతంగా జరుగుతున్నాయి - ఎస్ఈ స్వరూప్



కళ్యాణదుర్గం టౌన్, మేజర్ న్యూస్ : బీటీపీ కాలువ పనులు ఎమ్మెల్యే సురేంద్ర బాబు ఆదేశాల మేరకు అవినాష్ పరిశీలించారు. ఈ సందర్భంగా అవినాష్ మాట్లాడుతూ నియోజకవర్గంలో ఎన్నో సంవత్సరాల నుండి రైతుల కలను ఎమ్మెల్యే సురేంద్రబాబు చొరవతో కాలువ పనులు వేగవంతం జరుగుతున్నాయని, ఎన్నో సంవత్సరాల నుండి రైతుల కళ్ళల్లో ఆనందం చూడడానికి ఎమ్మెల్యే సురేంద్రబాబు శ్రమిస్తున్నారన్నారు. మున్సిపాలిటీ పరిధిలోని ఒంటి మిద్ది కాలువ పనులను హెచ్ఎన్ ఎస్ఎస్ఎస్ఈ స్వరూప్, అవినాష్ లు పరిశీలించారు.

# వివాహానికి మాజీ ఎంపీని ఆహ్వానించిన మాజీ ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి



కళ్యాణదుర్గం టౌన్, మేనేజర్ న్యూస్ : మాజీ ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి అన్న కూతురు వివాహానికి కళ్యాణదుర్గం వైసీపీ ఇన్చార్జ్ తలారి రంగయ్యను మాజీ ఎమ్మెల్యే ప్రకాష్ రెడ్డి ఆహ్వానించారు. పట్టణంలోని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మాజీ ఎంపీ తలారి రంగయ్య, ఉమామహేశ్వర్ నాయుడు, గోళ్ళ సూరి, వైసీపీ నాయకులను మాజీ ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి వివాహ వేడుకలకు ఆహ్వానించారు. అనంతరం వైసీపీ పార్టీ నాయకులు కార్యకర్తలు, మాజీ ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి, మాజీ ఎంపీ తలారి రంగయ్య, ఉమామహేశ్వర నాయుడును సన్మానించారు.

# దళిత, గిరిజనుల మైనార్టీలపై దాడులు ఆపాలి సిపిఐ డిమాండ్




హిందూపురం టౌన్, మేజర్ న్యూస్ : హిందూపురం పట్టణంలోని తహసిల్దార్ కార్యాలయం ముందు భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) ఆధ్వర్యంలో ధర్నా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఐ హిందూపురం కార్యదర్శి కనిశెట్టిపల్లి వినోద్ కుమార్ మాట్లాడుతూ దేశవ్యాప్తంగా దళితులు, గిరిజనులు మరియు ముస్లిం మరియు క్రిస్టియన్ మైనార్టీలపై జరుగుతున్న దాడులను ఆపాలని భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ రాష్ట్ర సమితి పిలుపులో భాగంగా హిందూపురం తహసిల్దార్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించడం జరిగిందన్నారు. అనంతరం కార్యాలయంలో వినతి పత్రం అందజేశారు. కేంద్ర ప్రభుత్వం దేశంలో లౌకిక విధానాన్ని కాపాడాలని, మత విద్వేషాలు ఆపి ప్రజలందరికీ స్వేచ్ఛ కల్పించి, రాజ్యాంగ హక్కులను కాపాడాలని సిపిఐ డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ హిందూపురం సహాయ కార్యదర్శి మారుతి రెడ్డి, కార్యవర్గ సభ్యులు చౌలురు రవికుమార్, నరసింహమూర్తి, చాంద్ బాషా, శ్రీనివాసులు ముత్యాలప్ప, సురేష్, మాబ్జాన్, సమివుల్లా తదితరులు పాల్గొన్నారు.

# పేద బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి మాజీ ప్రధానమంత్రి స్వర్గీయ ఇందిరా గాంధీ

## ఇందిరాగాంధీ జయంతి వేడుకలలో

## డిసిసి అధ్యక్షుడు ఎంఎచ్ ఇనాయతుల్లా



హిందూపురం టౌన్, మేజర్ న్యూస్ : మాజీ ప్రధాని స్వర్గీయ ఇందిరా గాంధీ జయంతిని పురస్కరిం చుకొని హిందూపురంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఇందిరాగాంధీ చిత్రపటానికి డిసిసి అధ్యక్షులు ఎంఎచ్ ఇనాయతుల్లా ఆధ్వర్యంలో ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారతదేశ కోసం ప్రాణ త్యాగం చేసిన వీర వనిత మాజీ ప్రధాని దేశ తొలి మహిళా ప్రధాని ఇందిరాగాంధీ అన్నారు. దేశం కోసం ప్రజల సౌకర్యార్థం 1969లో బ్యాంకులను జాతీయకరణ చేసి జాతికి అంకితం చేశారన్నారు. అదే విధంగా జాతీయ ఆహార భద్రతను తీసుకు వచ్చిన ఘనత ఇందిరాగాంధీకి దక్కుతుం దన్నారు. గరీబ్ హఠావో అను నినాదంతో ముందుకు వెళ్లారన్నారు. దేశ రక్షణ కోసం అణు భద్రతను తీసుకువచ్చిన ఆమె ధీర వనిత అన్నారు. దేశం కోసం ఇందిరాగాంధీ చేసిన సేవలు చిరస్మరణీయమైనవని కొనియాడారు. ఈ కార్యక్రమంలో హిందూపురం కాంగ్రెస్ పార్టీ కో- ఆర్డినేటర్ ఎంఇ కిఫాయ తుల్లా, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

# ఇందిరాగాంధీ మహిళలకు ఒక ఆదర్శం : అధికారి మల్లికార్జున



కనేకల్, మేజర్ న్యూస్ : మాజీ ప్రధాని ఇందిరా గాంధీనీ మహిళ లు ఆదర్శంగా తీసుకొని జీవితంలో ముందుకు సాగాలని గ్రంథాలయ అధికారి మల్లికార్జున విద్యార్థులకు సూచించారు. గ్రంథాలయం కణేకల్ నందు బుధవారం 58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల సందర్భంగా మహిళదినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా స్థానిక జెడ్.పి.హెచ్ బాలికల పాఠశాల ప్రధానోపాధ్యాయులు మల్లికార్జున రావు ఎలిమెంట్రీ పాఠశాల ప్రధానోపాధ్యాయులు రంగనాథ్, ఉపాధ్యాయయులు సూర్యకాంతం రెడ్డి, ఇనాయతుళ్ళ, రమేష్, వాని వసుందర పాల్గొన్నారు. ముందుగా మనదేశ మహిళా ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళు లు అర్పించారు. అనంతరం మల్లికార్జున రావు మాట్లాడుతూ మన దేశ మొట్టమొదటి మహిళా ప్రధాని ఇందిరాగాంధీ అని, ఆమెకు మదర్ ఇందిరా అలాగే ఐరన్ లేడీ అనే బిరుదుల ద్వారా ఖ్యాతి గాడించిందని అన్నారు. ఆమె దేశానికీ చేసిన సేవలు గుర్తుంచుకోవాల్సినవని తెలియజేసారు. అలాగే రంగనాథ శర్మ మాట్లాడుతూ ఇందిరాగాంధీ అత్యధిక కాలము మహిళా ప్రధానమంత్రి గా పనిచేసారని, ఆమె ఎందరో మహిళలకు ఆదర్శం అని తెలియజేసారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయధికారి డి మల్లికార్జున, ఓబులేశు, పాఠశాల విద్యార్థిని, విద్యార్థులు, గ్రంథాలయ పాఠకులు పాల్గొన్నారు.

# కొత్తపల్లి అంగనవాడి సెంటర్ తనిఖీ చేసిన సిడిపిఓ పద్మావతి



కంబదూరు, మేజర్ న్యూస్ : కంబదూరు మండలంలోని కొత్త పల్లి గ్రామంలో అంగన్వాడి సెంటర్ ను సిడిపిఓ పద్మావతి తనిఖీ చేసి పుట్టినప్పుడు నుండి ఆరు సంవత్సరాలలోపు పిల్లలకు బరువులు ఎత్తు చూడడమైనది. బరువు తక్కువ ఉన్న పిల్లలు హైట్ తక్కువ ఉన్న పిల్లలను గుర్తించి తల్లిదండ్రులకు కుటుంబ సభ్యులకు సిడిపిఓ పద్మావతి తెలియజేశారు. పిల్లలను డాక్టర్ వద్దకు తీసుకెళ్లి డాక్టర్ చెప్పిన సలహాలు పాటించాలని, సిడిపిఓ పద్మావతి తల్లిదండ్రులకు తెలిపారు. ఆహారం పట్ల పలు జాగ్రత్తలు తీసుకోవాలని అలాగే పరిశుభ్రత గురించి తెలియజేశారు. ప్రీస్కూల్ కార్యక్రమాలు జరుపుకోవాలని అంగన్వాడి కార్యకర్తకు సిడిపిఓ పద్మావతి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ పద్మజ, అంగన్వాడి కార్యకర్త, పిల్లల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# నూతన వధూవరులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే బాలకృష్ణ



హిందూపురం టౌన్, మేజర్ న్యూస్ : ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ హిందూపురం పర్యటనలో భాగంగా బిజెపి యువ మోర్చా జిల్లా అధ్యక్షుడి నూతన దంపతులు రవితేజ రెడ్డి మరియు వనిత రెడ్డి, వారి కుటుంబ సభ్యులు ఎమ్మెల్యే బాలకృష్ణను మర్యాదపూర్వ కలిశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బాలకృష్ణ నూతన వధూవరులను ఆశీర్వదించారు. బిజెపి రాష్ట్ర నాయకులు సెంట్రల్ సీడ్స్ డైరెక్టర్ రమేష్ రెడ్డి బిజెపి పట్టణ అధ్యక్షులు 11వ వార్డు కౌన్సిలర్ అంజలి రమేష్ రెడ్డి మాట్లాడుతూ ఎమ్మెల్యే బాలకృష్ణ కొన్ని అనివార్య కారణాలవల్ల వివాహానికి హాజరు కాలేకపోయారని ప్రత్యేకంగా నూతన దంపతులను ఆహ్వానించి ఆశీర్వదించిన సందర్భంగా మా కుటుంబం తరపున ఎమ్మెల్యేకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలుపుతున్నామన్నారు.

# మావోయిస్టు పార్టీ నాయకులను ఎదురుకాల్పుల పేరట బూటపు ఎన్కౌంటర్లను చెయ్యడాన్ని ఖండించండి



గుంతకల్లు అర్బన్, మేజర్ న్యూస్ : అల్లూరి సీతారామరాజు జిల్లా మారేడుమిల్లి ప్రాంతంలో సిపిఐ మావోయిస్టు పార్టీ సెంట్రల్ కమిటీ సభ్యుడు హిడ్మా, ఆయన భార్యను మరికొంతమంది మావోయిస్టులను వేరే ప్రాంతాలలో పోలీసులు పట్టుకొని వచ్చి చిత్రహింసలకు గురి చేసి ఎదురుకాల్పుల పేరిట బూటకపు ఎన్కౌంటర్ ను చేయడం అమానుషం, ఈ హత్యాకాండను సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ పార్టీ తీవ్రంగా ఖండిస్తుందని గుంతకల్లు డివిజన్ సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ కమిటీ కార్యదర్శి బి సురేష్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మావోయిస్టు పార్టీ సెంట్రల్ కమిటీ సెక్రటరీ దేవ్ జీ, మరి కొంతమంది మావోయిస్టులు పోలీసుల అదుపులోనే ఉన్నారని విస్తృతంగా ప్రచారం జరుగుతున్నది, వారికి ఎటువంటి ప్రణాహాన్ని తలపెట్టకుండా వెంటనే ప్రభుత్వం బహిరంగ ప్రకటన చేస్తూ వారిని ప్రజల ముందు ఉంచాలని డిమాండ్ చేస్తున్నాన్నారు. ఆపరేషన్ కగార్ లో భాగంగానే 2026 మార్చి చివరకు మావోయిస్టులు అనే వారిని లేకుండా చేస్తామని కేంద్ర హెూం శాఖ మంత్రి అమిత్ షా ప్రకటించిన ప్రకారమే మావోయిస్టులను లక్ష్యంగా చేసుకుని హత్యలు చేయడం జరుగుతున్నది. మోడీ ప్రభుత్వం రాజ్యాంగానికి విరుద్ధంగా మావోయిస్టులను వివిధ ప్రాంతాలలో పట్టుకొని హత్యలు చేయడం జరుగుతున్నది. కార్పొరేట్ కంపెనీలకు సహజ సంపదలను దోచిపెట్టడానికి చేస్తున్న హత్యలు మారేడుమిల్లిలో జరిగిన బూటకపు ఎన్కౌంటర్ మీద సుప్రీంకోర్టు సిట్టింగ్ జడ్జి ద్వారా న్యాయ విచారణ జరిపించాలని మోడీ ప్రభుత్వం వెంటనే మావోయిస్టు పార్టీ నాయకులతో శాంతి చర్చలు జరపాలని కోరుచున్నామన్నారు.



## జేఎన్టీయూఏ ఫార్మా.డి. పరీక్ష ఫలితాలు విడుదల

**అనంతపురం విద్య మేజర్ న్యూస్ :** జవహర్ లాల్ నెహ్రూ సాంకేతిక విశ్వవిద్యాలయం అనంతపురం పరిధిలో సెప్టెంబర్ – అక్టోబర్ నెలలలో నిర్వహించిన పరీక్షలు ఫార్మా.డి. ఒకటవ సంవత్సరం (ఆర్ 17) రెగ్యులర్, సప్లిమెంటరీ ఫలితాలు, ఫార్మా.డి. ఐదవ సంవత్సరం (ఆర్ 17) సప్లిమెంటరీ పరీక్షా ఫలితాలను ఉపకులపతి ఆచార్య హెచ్. సుదర్శన రావు, రిజిస్ట్రార్ ఆచార్య ఎస్. కృష్ణయ్య ఆదేశాలతో విడుదల చేసినట్లు డైరెక్టర్ అఫ్ ఎవాల్యుయేషన్ ఆచార్య వి. నాగ ప్రసాద్ నాయుడు, కంట్రోలర్ అఫ్ ఎక్సామినేషన్ ఆచార్య ఎ.పి. శివ కుమార్, అడిషినల్ కంట్రోలర్స్ ఆచార్య జి.శంకర్ శేఖర్ రాజు, డాక్టర్ శ్రీధర్, డాక్టర్ ఎం. అంకారావు ఒక ప్రకటనలో తెలిపారు. పరీక్షా ఫలితాల కోసం జేఎన్టీయూఏ వెబ్ సైట్ ను సంప్రదించాలని తెలిపారు.

## వంక స్థలాలను అన్యాక్రాంతం కాకుండా చూడండి -వైస్ఆర్ సిపి



**బుక్కరాయ సముద్రం మేజర్ న్యూస్ :** మండల కేంద్రంలోని దళితులకు స్మశాన వాటిక సంబంధించిన స్థల వివాదానికి సంబంధించి వైసీపీ పార్టీ మండల కేంద్రంలోని త హసిల్దార్ కార్యాలయం ముందు ఆ పార్టీ నాయకులు నిరసన వ్యక్తం చేశారు. అనంతరం డిటి నాగరాజుకు వినతిపత్రం సమర్పించారు. ప్రభుత్వ వంక పోరంబోకు స్థలాలను సంరక్షించవలసిన బాధ్యత రెవిన్యూ వాళ్ళదే అని, దళితులకు స్మశాన వాటిక కూడా పోవడానికి దారి లేకుండా చేసిన వారి పైన చర్యలు తీసుకోవాలని, అధికారులు స్థలాన్ని పరిశీలించి దళితులకు న్యాయం చేసే విధంగా చూడాలని వైస్సార్సీపీ నాయకులు కోరారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి సభ్యుడు భాస్కర్, అన్నేరి ఆది, నియోజకవర్గ ఎస్సి సెల్ అధ్యక్షుడు ఆంజనేయులు, ఉట్టి కాటమయ్య, అనంత వెంకట్ రెడ్డి,సురేష్, అంజి,నాగార్జున రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## పీఎం కిసాన్ అన్నదాత సుఖీభవ నిధుల విడుదల పట్ల హర్షం..

**-నియోజకవర్గ చిరు పవన్ కళ్యాణ్ అభిమానుల సంఘం అధ్యక్షులు వెంకటేష్ గుప్తా.**



**మడకశిర, మేజర్ న్యూస్:** రైతులకు పిఎం కిసాన్, అన్నదాత సుఖీభవ రెండవ విడత నిధుల విడుదల పట్ల నియోజకవర్గ చిరు పవన్ కళ్యాణ్ అభిమానుల సంఘం అధ్యక్షులు వెంకటేష్ గుప్తా హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఆంధ్రప్రదేశ్ లో ఎన్నికలలో ప్రజలకు ఇచ్చిన హామీలలో భాగంగా బుధవారం రైతులకు పిఎం కిసాన్ పథకం ద్వారా 2వేల రూపాయలు అదేవిధంగా అన్నదాత సుఖీభవ ద్వారా ఐదు వేల రూపాయలు మొత్తం 7000 రూపాయలను ప్రభుత్వం రైతుల ఖాతాలో జమ చేయడం శుభ పరిణామం అన్నారు. కూటమి ప్రభుత్వంలో రాష్ట్ర ప్రజలకు ఇచ్చిన హామీలన్నింటిని నెరవేర్చిన ఘనత ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కు దక్కుతుందన్నారు. ఈ సందర్భంగా పీఎం కిసాన్, అన్నదాత సుఖీభవ పథకాల ద్వారా రైతులను ఆర్థికంగా ఆదుకుంటున్న ప్రధానమంత్రి నరేంద్ర మోడీకి, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కు అదే విధంగా ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కు వెంకటేష్ గుప్తా ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.





## అన్నదాతకు అండగా కూటమి ప్రభుత్వం

**ముఖ్యమంత్రి చంద్రబాబు నాయకత్వంలో ఏపీలో రైతు రాజ్యం**

**ఇచ్చిన మాట నిలబెట్టుకున్న కూటమి ప్రభుత్వం.**

**వైసీపీ పాలనలో రైతాంగం పూర్తిగా సంక్షోభంలో కూరుకుపోయింది.**

**కూటమి ప్రభుత్వంలో ముఖ్యమంత్రి చంద్రబాబు రైతు సంక్షేమం కోసం కృషి చేస్తున్నారు**

**నియోజకవర్గంలో అన్నదాత సుఖీభవ పథకం ద్వారా 44,348 మంది రైతులకు 29 కోట్ల 95 లక్షలు ఆర్థిక చెక్ మంజూరు చేసిన ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి.**

**కొత్తచెరువు మండలం పోతులకుంట గ్రామంలో అన్నదాత సుఖీభవ రెండో విడత చెక్కుల పంపిణీ కార్యక్రమంలో పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి వెల్లడి.**

**కొత్త చెరువు, మేజర్ న్యూస్:** కూటమి ప్రభుత్వంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నాయకత్వంలో రాష్ట్రంలో అన్నదాతకు అండగా నిలుస్తున్నారని పుట్టపర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి పేర్కొన్నారు. పుట్టపర్తి నియోజకవర్గం లోని కొత్తచెరువు మండలం పోతులకుంట గ్రామంలో బుధవారం అన్నదాత సుఖీభవ రెండో విడత చెక్కుల పంపిణీ కార్యక్రమంలో భాగంగా ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి మాట్లాడారు. చంద్రబాబు పాలనలో ఏపీలో రైతు రాజ్యం నడుస్తోందని అన్నారు. గత ఎన్నికల ముందు టీడీపీ ఇచ్చిన సూపర్ సిక్స్ పథకాలను కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే అమలు చేసి మాట నిలుపుకున్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్నారు. గత వైసీపీ పాలనలో రైతాంగాన్ని పూర్తిగా సంక్షోభంలోకి నెట్టరాని ఆవేదన వ్యక్తం చేశారు. కూటమి ప్రభుత్వంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు వ్యవసాయాన్ని లాభదాయకంలో తీసుకెళ్లాలన్న ఆలోచనతో ముందుకు పోతున్నారని పేర్కొన్నారు. వైసీపీ హయంలో వ్యవసాయాన్ని ,రైతాంగాన్ని పూర్తిగా సర్వనాశనం చేశారని గుర్తు చేశారు. రైతుల సంక్షేమం కోసం చంద్రబాబు నాయుడు అహర్నిశలు కృషి చేస్తున్నారని పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నాయకత్వంలో తొలివిడతగా పీఎం కిసాన్ పథకం ద్వారా కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వాల సహకారంతో రైతులకు రూ.7వేలు అందించామని అన్నారు. ప్రస్తుతం రెండవ విడత కింద పీఎం కిసాన్ పథకం కింద పుట్టపర్తి నియోజవర్గంలో 44,348 మంది రైతులకు అన్నదాత సుఖీభవ పథకం ద్వారా రూ.29 కోట్ల 95 లక్షల కోట్ల ఆర్థిక చెక్కులను అందిస్తున్నట్లు ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి తెలిపారు. ప్రభుత్వం ఇచ్చిన పీఎం కిసాన్ నిధులను రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే కోరారు. మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి మాట్లాడుతూ, ముఖ్యమంత్రి చంద్రబాబు రైతుల పక్షపాతి అని కొనియాడారు. గత వైసీపీ పాలనలో వ్యవసాయాన్ని భ్రష్టు పట్టించారని ఆవేదన వ్యక్తం చేశారు. కూటమి అధికారంలోకి రాగానే రైతుల సంక్షేమం కోసం అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తోందని తెలిపారు. రైతుల అభివృద్ధే ధ్యేయంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పనిచేస్తున్నారని పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వం లో అన్నదాత కళ్ళలో ఆనందం చూడాలన్న ఉద్దేశ్యంతో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అహర్నిశలు కృషి చేస్తున్నారని తెలిపారు. అనంతరం ప్రభుత్వం ద్వారా రాయితీ తో మంజూరు అయిన డ్రిప్ ,స్ప్రింకర్లు, వ్యవసాయ పరికరాలను ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి చేతుల మీదుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో కొత్తచెరువు మార్కెట్ యార్డ్ చైర్మన్ పూల శివ ప్రసాద్ టిడిపి కన్వీనర్లు రామకృష్ణ, వలిపి శ్రీనివాసులు ,సాలెక్కగారి శ్రీనివాసులు, లక్ష్మీనారాయణ ,మాజీ సర్పంచ్ రమేష్ రెడ్డి, సూరి, నియోజవర్గ వ్యవసాయ శాఖ అధికారులు, టీడీపీ, బిజెపి, జనసేన నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.



## అన్నదాత సుఖీభవ 2వ విడత చెక్కును అందజేసిన ఎమ్మెల్యే దగ్గుపాటి

**371మంది రైతులకు రూ.24.73 లక్షల సాయం**

**అర్హత ఉన్న ప్రతి ఒక్కరికీ పథకం అందుతుందన్న ఎమ్మెల్యే**

**రైతన్నల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం కట్టుబడింది**

**నారాయణపురం గ్రామపంచాయతీలో రైతులకు చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే దగ్గుబాటి**

**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ :** అర్హులైన ప్రతి రైతన్న ఖాతాల్లోకి.. కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న పీఎం కిసాన్, అన్నదాత సుఖీభవ సొమ్ము జమ చేయడం జరుగుతుందని, రైతులు ఎవరు ఆందోళన చెందవద్దని... అనంతపురము అర్బన్ ఎమ్మెల్యే దగ్గుబాటి వెంకట ప్రసాద్ పేర్కొన్నారు. బుధవారం అనంతపురం అర్బన్ నియోజకవర్గంలోని ఏ.

నారాయణపురం పంచాయతీలో రైతులకు అన్నదాత సుఖీభవ-పిఎం కిసాన్ రెండో విడత చెక్కుల పంపిణీ కార్యక్రమం వ్యవసాయ శాఖ ఏవో వెంకట్ కుమార్ అధ్యక్షతన నిర్వహించారు. ముఖ్య అతిథిగా అర్బన్ ఎమ్మెల్యే దగ్గుబాటి ప్రసాద్, వ్యవసాయ శాఖ ఏడిఏ రోజా పుష్పలత హాజరయ్యారు. అనంతపురం అర్బన్ నియోజకవర్గానికి సంబంధించిన 371 మంది రైతులకుగాను 24 లక్షల 73 వేల రూపాయల మెగా చెక్కును రైతులకు ఎమ్మెల్యే అందజేశారు. లబ్ధిదారులకు ట్రాక్టర్, డ్రిప్పులను సబ్సిడీ ద్వారా అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దగ్గుపాటి మాట్లాడుతూ మాది రైతు పక్షపాత ప్రభుత్వం అన్నారు. ఎన్నికల ముందు చెప్పినట్టుగా సూపర్ సిక్స్ లో భాగంగా ప్రతి రైతుకు 20 వేల రూపాయలు ఆర్థిక సాయం చేస్తున్నామన్నారు. మొదటి విడతలో రూ. 7 వేలు అందించామన్నారు. ఇందులో రాష్ట్ర వాటా కింద రూ. 5వేల, పీఎం కిసాన్ కింద రూ. 2వేలు అందించినట్లు చెప్పారు. ఇప్పుడు రెండవ విడుతలో కూడా 7వేల రూపాయలు సహాయం అందిస్తున్నట్లు చెప్పారు. నేరుగా రైతుల అకౌంట్లో ఈ డబ్బు జమ అవుతుందన్నారు. రైతు అనే ప్రతి వ్యక్తికి అన్నదాత సుఖీభవ పథకం అందుతోందన్నారు. పార్టీలు, కులాలు ఎక్కడా చూడటం లేదన్నారు. వచ్చే డిసెంబర్, జనవరిలోగా మూడో విడత కింద 6వేల సాయం కూడా అందిస్తామని చెప్పారు. తాము అధికారంలోకి రాగానే లక్ష ఎకరాలకు డ్రిప్ ఇచ్చామన్నారు. హార్టికల్చర్ లో జిల్లాను దేశంలోనే నెంబర్ వన్ మార్చామన్నారు. ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లు కూడా ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. హంద్రీనీవా కాలువను వందరోజుల్లోనే వెడల్పు చేసి చూపించమన్నారు. కేంద్ర ప్రభుత్వ సహకారంతో రతులకు మేలు చేసే విధంగా ట్రాక్టర్లు, డ్రిప్పు పై 18శాతం ఉన్న జీఎస్టీని 5శాతానికి తగ్గించారన్నారు. సోలార్ కూడా సబ్సిడీపై అందిస్తోందన్నారు. ఇందులో ఎస్సీ, ఎస్టీ, బీసీలకు మరింత సాయం అందిస్తున్నట్లు తెలిపారు. ఎన్ఆర్ఈజీఎస్ ద్వారా హార్టికల్చర్ తోటల పెంపకానికి ఆర్థిక సాయం చేస్తున్నట్లు చెప్పారు. అన్నదాత సుఖీభవ పథకం ఎవరికైనా అందకపోతే అధికారుల దృష్టికి తీసుకెళ్లాలని సూచించారు. అర్హత ఉన్న ప్రతి ఒక్కరికి పథకం అందుతుందని ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర కార్యదర్శి తలారి నారాయణ, అనంతపురం ఆసుపత్రి అభివృద్ధి కమిటీ అధ్యక్షుడు కోనంకి గంగారాం , డిప్యూటీ ఎంపీడీవో వెంకట నాయుడు ,జిల్లా వనరుల కేంద్రం వ్యవసాయ అధికారి రుమాన బేగం , పశుసంవర్ధక శాఖ ఏడి డాక్టర్ సురేష్, కాటిగానికాలువ పశు వైద్యాధికారి మహేష్ ,హార్టికల్చర్ ఆఫీసర్ రత్నకుమార్ , ఏఈఓలు బ్యాళ్ల మురళీకృష్ణ, మల్లికార్జున, భాగ్యశ్రీ, రైతు సేవా కేంద్ర సిబ్బంది పాల్గొన్నారు.



## సుగాలి ప్రీతి బాయి కేసులో.. పవన్ కళ్యాణ్ ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలి

### - బాధితురాలు తల్లి , జై భీమ్ రావు భారత్ పార్టీ నాయకులు డిమాండ్

**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ :** సుగాలి ప్రీతి బాయీ హత్య కేసులో.. మేము అధికారంలోకి వస్తానే.. నిందితులు అరెస్టు చేసి.. బాధితులకు న్యాయం చేస్తామని ఇచ్చిన హామీను డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, కూటమి ప్రభుత్వం నిలబెట్టుకోవాలని బాధితురాలు తల్లి, జై భీమ్ రావు భారత్ పార్టీ జిల్లా అధ్యక్షుడు రామప్ప నాయక్ డిమాండ్ చేశారు. బుధవారం నగరంలోని ఆ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ సుగాలి ప్రీతి కేసులో నిందితులు విదేశాలకు వెళ్లాలని కోర్టును ఆశ్రయించడం చూస్తుంటే.. రాష్ట్రంలో మహిళా భద్రత, న్యాయంపై కూటమి ప్రభుత్వ వైఖరి ఆవేదన కలిగిస్తుందన్నారు. న్యాయం కోసం ఎదురుచూస్తున్న తమ కుటుంబానికి తీవ్ర మనోవేదన కలిగించిందని తల్లి కన్నీరు పెట్టుకున్నారు. డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ప్రతిపక్షంలో ఉన్నప్పుడు, అధికారంలోకి వచ్చిన తర్వాత మొదటి సంతకం సుగాలి ప్రీతి బాయ్ కుటుంబానికి న్యాయం చేయడానికే చేస్తానని" బహిరంగంగా హామీ ఇచ్చారనీ, అధికారంలోకి వచ్చిన తర్వాత పవన్ కళ్యాణ్ ఆ హామీని పూర్తిగా విస్మరించారని,తమకు న్యాయం చేయకపోగా, కూటమి ప్రభుత్వం శ్రీ సత్యసాయి జిల్లాలో సంబరాలు చేసుకోవడం ఏమాత్రం సమంజసం కాదని ఆమె ప్రశ్నించారు. సుగాలి ప్రీతి బాయ్ కి న్యాయం జరిగే వరకు తమ ప్రతి పోరాటంలో జై భీమ్ రావు భారత్ పార్టీ అధ్యక్షుడు జడ శ్రవణ్ కుమార్ మద్దతుగా నిలిచారని తల్లి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అనంతపురం అర్బన్ ఇంచార్జ్ నరేష్ ,తాడిపత్రి నియోజకవర్గ ఇన్చార్జ్ చుట్టా ప్రసాద్, రాప్తాడు మండల అధ్యక్షులు కురుబ బీసీ నారాయణ తదితరులు పాల్గొన్నారు.

## టీడీపీ శక్తివంతం వైపు మరో అడుగు

### టిడిపి అనుబంధ కమిటీలకు కొత్త నాయకులు

### తెలుగుయువత మండల అధ్యక్షులుగా మురళి, బీసీ సెల్ అధ్యక్షులుగా అంజిఎంపిక



**చిలమత్తూరు, మేజర్ న్యూస్ :** చిలమత్తూరు మండలంలో తెలుగుదేశం పార్టీ అనుబంధ కమిటీలకు బుధవారం కొత్త అధ్యక్షుల నియామక ప్రక్రియ పూర్తి చేశారు. శాసనసభ్యులు నందమూరి బాలకృష్ణ ఆదేశాల మేరకు నూతన తెలుగుయువత మండల అధ్యక్షులుగా మురళిని, బీసీ సెల్ అధ్యక్షులుగా అంజి నియమించారు. అదే విధంగా చిలమత్తూరు గ్రామానికి చెందిన రామాంజినేయులు ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు నియమించారు. తెలుగుమహిళా అధ్యక్షురాలుగా విజయలక్ష్మి ,ఎస్టి సెల్ వెంకట్రాముడు, మైనార్టీ సెల్ గౌస్ బాషా, కోడూరు చెందిన హరీష్ కి టీ.ఎన్.ఎస్.ఎఫ్ నియమించారు.నూతన అధ్యక్షుల నియామకాలతో పార్టీ శ్రేణుల్లో నూతనోత్సాహం నెలకొంది. గ్రామ స్థాయి కార్యక లాపాలు మరింత చురుగ్గా సాగుతాయ ని పార్టీ నాయకులు అభిప్రాయపడ్డారు.తెలుగుయువత మండల అధ్యక్షులు మురళి, బీసీ సెల్ అధ్యక్షులు అంజి, టీడీపీ మండల మహిళల అధ్యక్షురాలు విజయలక్ష్మి, ఎన్నికైన వారు మాట్లాడుతూటీడీపీ అనుబంధ కమిటీల అధ్యక్షులుగా మాకు అందరికి అవకాశం కల్పించిన పద్మభూషణ్ అవార్డు గ్రహీత,ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తున్నట్లు పేర్కొన్నారు. మండలంలో మాకు మండల అధ్యక్షులు రావడానికి సహకరిం చిన నియోజకవర్గ మండల గ్రామం పంచాయతీ నాయకులకు, కార్యకర్తలకు కృతజ్ఞతలు తెలిపారు. రాబోయే రోజుల్లో పార్టీ బలోపేతం కోసం అహర్నిశలు కృషి చేస్తానని ఆయన తెలిపారు. బాధ్యతలు స్వీకరించిన నాయకులకు పార్టీ శ్రేణులు శుభాకాంక్షలు తెలియజేశారు.





## రైతన్న సంక్షేమమే ఎన్డీయే లక్ష్యం

### గుంతకల్లు ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం

**పామిడి, రూరల్ మేజర్ :** కరువు కోరల్లో కూరుకుపోయి అప్పుల ఊబిలో కొట్టుమిట్టా డుతున్న రైతన్నల సంక్షేమమే ఎన్డీయే లక్ష్యమని గుంతకల్లు ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం పేర్కొన్నారు. స్థానిక ఎద్దులపల్లి రోడ్డు రెహమాన్ ఫంక్షన్ హాలులో మంగళవారం అన్నదాత సుఖీభవ–పీఎం కిసాన్ రెండవ విడత నగదు జమ సభలో ఎమ్మెల్యేతో పాటు రాష్ట్ర కార్మిక సంక్షేమ బోర్డు చైర్మన్, టీడీపీ జిల్లా అధ్యక్షులు వెంకటశివుడుయాదవ్ హాజరై మాట్లాడారు. రాష్ట్రంను వైసీపీ ప్రభుత్వం విధ్వంసం చేసిందన్నారు. ఎన్డీయే ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఒకవైపు సంక్షే మాన్ని, మరోవైపు రాష్ట్రాభివృద్ధిని పరుగులు పెట్టిస్తోందన్నారు. తక్కువ పెట్టుబ డిలో రైతులు పంటల దిగుబడి సాధించేలా సాంకేతికను జతపరుస్తోందన్నారు. డ్రోన్ల ద్వారా మందు పిచికారి, బిందు సేద్యంతో రైతులకు సమయం వృధా కాదన్నారు. నియోజకవర్గంలో 12 చెరువులను నీళ్లతో నింపామన్నారు. ఎన్నడూ లేని విధంగా ఎంపీఆర్ డ్యాంలో ఇప్పటికే నాల్గు టీఎంసీలు నీరు చేరిందన్నారు. రైతులు సాగుచేసిన పత్తి, కందులు, జొన్నలను గిట్టుబాటు ధరకే మార్కుఫెడ్ ద్వారా మార్కెట్ యార్డులో కొనుగోలు చేస్తామన్నారు. సూపర్ సిక్స్ హామీలను 90శాతం నెరవేర్చామన్నారు. నియోజకవర్గంలో గత ప్రభుత్వ ప్రజాప్రతినిధులు చేయలేని అభివృద్ధి పనులను ఏడాదిన్నరలో చేసి చూపించామన్నారు. ఇంకా ఎన్నో పనులు చేయాల్సి ఉందన్నారు. అనంతరం నియోజకవర్గం రైతులకు మంజూరైన అన్నదాత సుఖీభవ–పీఎం కిసాన్ చెక్కును విడుదల చేశారు.

**వైసీపీకి ఓటు అడిగే అర్హత లేదు :**

గత ఐదేళ్ల వైసీపీ హయాంలో ఇక్కడ ఎలాంటి అభివృద్ధి జరగలేదు. వైసీపీకి ఓటు అడిగే అర్హత లేదని గుంతకల్లు శాసనసభ్యులు గుమ్మనూరు జయరాం మండిప డ్డారు. నోట్లు, ఓట్లు కోసమే ఐదేళ్లు వైసీపీ ప్రజాప్రతినిధులు ఇక్కడ పాలన సాగిం చారని దుయ్యబట్టారు. ప్రజల అవసరాలు, వారి మౌలిక సదుపాయాలుపై దృష్టి సారించలేకపోయారని ఆరోపించారు. ఎన్నడూ లేని విధంగా దాదాపు రూ.9 కోట్లుతో నెట్టికంటి ఆంజనేయస్వామి ఆలయ అభివృద్ధి పనులు చేపట్టామన్నారు.అలాగే గుత్తి పట్టణంలో గుంతకల్లు రోడ్డు విస్తరణ పనులు చేస్తున్నామన్నారు. త్వరలోనే పామిడి బీసీసీ రోడ్డు విస్తరణను చేపడతామన్నారు. అలాగే రెండు రైల్వే అండర్ బ్రిడ్జిలను నిర్మించి ప్రయాణికులకు, వాహనదారులకు ఇబ్బందులు కలుగ కుండా తగిన చర్యలు తీసుకుంటామన్నారు. స్థానిక ఎన్నికల్లో ఎన్డీయే కూటమి నాయకులు, కార్యకర్త లు ఒకే వర్గంగా కృషి చేయాలన్నారు. సర్పంచు, ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్డీయే అభ్యర్థులనే గెలిపించుకోవాలన్నారు. అప్పుడే అభివృద్ధిలో భాగ స్వాములవుతా రన్నారు. స్థానిక ప్రజల సమస్యల పరిష్కారంలో వైసీపీ ప్రభుత్వం విఫలం కావడం వల్ల స్థానిక ఎన్నికల్లో వైసీపీ పోటీ చేసే అర్హతను కోల్పోయింద న్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ మండల ఇన్చార్జి గుమ్మనూరు ఈశ్వర్, గుత్తి మార్కెట్ యార్డు చైర్మన్ జక్కలచెరువు ప్రతాప్, వైస్ చైర్మన్ కొట్టం మాలిక్ బాషా, పీ కొత్తపల్లి సహకార బ్యాంకు ఛైర్మన్ బొల్లు శ్రీనివాసరెడ్డి, రాష్ట్ర గిరిజన సహకార సంస్థ డైరెక్టర్ రమేష్ నాయక్, గుత్తి ఏడీ వెంకటరాముడు, పామిడి, గుంతకల్లు ఏఓలు విజయ్కుమార్, లీనావసుంధర, ఎంపీడీఓ తేజోత్స్న, డిప్యూటీ ఎంపీడీఓ అశ్వర్థమనాయుడు, మున్సిపల్ మాజీ చైర్మన్ గౌస్పీరా, నాయకులు ప్రభాకర్ చౌదరి, జింకల సంజీవకుమార్, సురేష్ రెడ్డి, రామాంజనేయులు నాయక్, బొమ్మా మోహన్ కృష్ణ, రైతులు పాల్గొన్నారు.

## కోటి సంతకాల సేకరణ కార్యక్రమం

**తనకల్లు, మేజర్ న్యూస్ :** మండలంలోని గందోడివారిపల్లిలోబుధవారం వైఎస్ఆర్సీపీ మండల కన్వీనర్ మబ్బుఅశోక్ వర్ధన్ రెడ్డిఆధ్వర్యంలో మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా కోటి సంతకాల సేకరణ కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా అశోక్ వర్ధన్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ప్రైవేటీకరణ చర్యలు ప్రజలు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారని తెలిపారు. విద్యను వ్యాపారంగా మార్చే ప్రయత్నాలు తక్షణమే విరమించాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. పేదలకు అందుబాటు ధరల్లో వైద్యం అందిం చాలనే సంకల్పంతో జగన్మోహన్ రెడ్డి ప్రారంభించిన మహా ఉద్యమానికి ప్రజాభిమానం పెరుగుతుందన్నారు. ప్రైవేటీకరణపై ప్రభుత్వం పునరాలో చించకపోతే ప్రజాఉద్యమం తప్పదన్నారు. కార్యక్రమంలో నాయకులు విష్ణు వర్ధన్ రెడ్డి, దొరస్వామి, సర్పంచ్ శ్రీనివాసులు, ఎంపీటీసీ రమణ, ఓం.శ్రీని వాసులు, రెడ్డప్పరెడ్డి, యర్రపరెడ్డి, రఘునాథ్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ ఆది, వెంకటరమణ, రాజశేఖర్ రెడ్డి, భాస్కర్ రెడ్డి, ఉదయ భాస్కర్ రెడ్డి, సుబ్రహ్మ ణ్యం, విజయ్ శేఖర్ రెడ్డి, శంకర్ రెడ్డి, రామిరెడ్డి, మధు,రవి, శ్రీనివాసులు, ఈశ్వరయ్య, కొండయ్య, ముబారక్,శ్రీనివాసులు, వలిసాబ్, హనుమంతు, రామాంజులు, విశ్వనాథ్, హరి, ప్రభాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## మాజీ సిఎం వైఎస్ జగన్ని మర్యాదపూ ర్వకంగా కలిసిన పారిశ్రామికవేత్త ఎంజీ రెడ్డి

**తనకల్లు, మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని కనసానివారిపల్లి కి చెందిన, ప్రస్తుతం బెంగళూరు పారిశ్రామిక రంగంలో సేవలందిస్తున్న ప్రముఖ వ్యాపారవేత్త ఎంజీ రెడ్డి బుధవారం తాడేపల్లిలో మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయనకు పుష్పగుచ్ఛం, నెమలి ఆకారంలో ప్రత్యేక జ్ఞాపికను అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.తరువాత రాష్ట్ర అభివృద్ధి, పారిశ్రామిక రంగ విస్తరణ, స్థానిక ప్రాంతం అవసరాలు వంటి పలు అంశాలపై ఎంజీ రెడ్డి, జగన్మో హన్ రెడ్డి మధ్య చర్చ లు జరిగినట్లు తెలి సింది. తన వ్యాపార విస్తరణ తో పాటు ప్రాంత యువతకు ఉపాధి అవకాశాలపై త్వరలో ప్రణాళికలు రూపొందిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో కదిరి నియోజకవర్గ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త బిఎస్ మక్బూల్తో పాటు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## పెద్దవడుగూరు టీడిపి మండల అధ్యక్షుడుగా నాగేశ్వరెడ్డి ఎన్నిక



**పెద్దవడుగూరు, మేజర్ న్యూస్ :** టీడిపి మండల అధ్యక్షుడుగా పామిరెడ్డి నాగేశ్వరెడ్డి ఎన్నికయ్యారు. బుధవారం తాడిపత్రి నియోజకవర్గ ఎమ్మెల్యే జే సి అస్మితరెడ్డి తాడిపత్రి మున్సిపల్ చైర్మన్ జె సి ప్రభాకర్ రేడ్డి ఆధ్వర్యంలో మండల అధ్యక్షుడు,గా పామిరెడ్డి నాగేశ్వరెడ్డి నియమించారు. . ఈ సందర్భంగా పామిరెడ్డి నాగేశ్వరెడ్డి మాట్లాడుతూ అధ్యక్షుడుగా నియమించిన జె సి కుటుంబానికి పార్టీ కుటుంబ సభ్యులు అందరికి కృత్షతలు తెలిపారు . రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో పార్టీ కోసం కార్యకర్తలంతా సైనికుల పనిచేసి పార్టీ బలోపేతానికి కృషి చేయాలని అన్నారు. పార్టీ కి ప్రాణం పెట్టె కార్యకర్తలు ఎందరో ఉన్నారని వారందరికీ ఈ సందర్భంగా ధన్యవాదాలు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.